ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శనివారం, సెప్టెంబర్ 06, 2014,

ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము–3, నంబరు–15,

జయనామ సంవత్సరం, భాద్రపదం–15.

**SATURDAY, THE 6TH DAY OF SEPTEMBER, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - 3, NO.15,**

**15TH BHADRAPADAM, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**శనివారం, సెప్టెంబర్ 06, 2014.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---


(1) సభా కార్యక్రమం

(2) ప్రభుత్వ బిల్లులపై ఛైర్మన్ ప్రకటన

(3) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

(4) ప్రభుత్వ బిల్లులు – చర్చ (2014 సం.పు.ఎల్.ఎ.బిల్లు నెం.7)

(5) సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

(6) అర్జీల సమర్పణ

(7) ప్రభుత్వ బిల్లులపై చర్చ కొనసాగింపు

(8) వైద్యము, ఆరోగ్యముపై లఘుచర్చ

(9) ప్రశ్నలగురించి ఛైర్మన్ ప్రకటన

10) వైద్యము, ఆరోగ్యముపై లఘుచర్చ కొనసాగింపు

11) ప్రభుత్వ బిల్లులు – అప్రాప్రియేషన్ బిల్లు

12) సభా కార్యక్రమం – చీఫ్ విప్, విప్‌ల నియామకం

13) వైద్యము, ఆరోగ్యముపై లఘుచర్చ కొనసాగింపు

14) స్టాటిస్టిక్స్, పార్టీల సంఖ్యాబలం.


---

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# SATURDAY, THE 6TH DAY OF SEPTEMBER, 2014

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

## సభా కార్యక్రమం

శ్రీ ఎం.వి.యస్. శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం,విజయనగరం మరియు విశాఖపట్టణం): అధ్యక్షా, ఈ సభ పట్ల ముఖ్యమంత్రి గారు చాలా చిన్న చూపుతో వున్నారు. ఇంతవరకు బడ్జెట్ సమావేశంలో వారు రాలేదు. ప్రారంభంలో ఒకసారి కనపడి వెళ్లారు. ఈ సభ అంటే చాలా గౌరవం అని చెప్పారు. ఈ సెషన్ మొత్తం మీద వారు రాలేదు. ఈ రోజైన వారు వస్తారో రారో మీ ద్వారా తెలుసుకోవాలనుకుంటున్నాను.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణ : అధ్యక్షా, ఖచ్చితంగా వస్తున్నారు. ఈ సభ గౌరవం ఖచ్చితంగా కాపాడుతారు. We have respect and there is no doubt about it. ఈ సభ గౌరవం ఖచ్చితంగా కాపాడుతారు.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు) : కాపాడడం కాదు, ఇనుమడింప చేయాలని కోరుకుంటున్నాము.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : మంత్రులందరూ రెగ్యులర్‌గానే వస్తున్నారు. ముఖ్యమంత్రిగారే రావడం లేదు.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణ: ముఖ్యమంత్రి గారు ఖచ్చితంగా వస్తారు.

MR. CHAIRMAN: Now, I have an announcement.

## ప్రభుత్వ బిల్లులపై ఛైర్మన్ ప్రకటన

**A N N O U N C E M E N T**

I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly;

"In accordance with Rule 123 of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 5th September, 2014.

1) "The Andhra Pradesh Police (Reforms) Bill, 2014. (L.A. Bill NO.4 of 2014) (As passed by A.P. Legislative Assembly).

2) The Andhra Pradesh (Agricultural Produce and Livestock) markets (Amendment) Bill, 2014 (L.A. Bill No.5 of 2014 (As passed by A.P. Legislative assembly).

3) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014 (L.A. Bill no.6 of 2014 (As passed by A.P. Legislative Assembly).

4) The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2014 (L.A. Bill No.7 of 2014) (As passed by A.P. Legislative Assembly)."

The above Bills will be taken up today and the Amendments to the above Bills will be received up to 11.30 a.m. today.

Now, I will take up Question Hour.

Question Nos. 7469 (33), 7451 (39) are deemed to have been answered.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

## గోదావరి జిల్లాలలో మురుగునీటి పారుదల వ్యవస్థ

ప్రశ్న నెం.7459(35)
శ్రీ అంగర రామమోహన్ రావు,ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గోదావరి జిల్లాలో మురుగుపారుదల వ్యవస్థ క్షీణించిన విషయం వాస్తవమేనా?
ఆ) ఇసుక మేట, ఆక్రమణలు కాలువలను ఇరుకుగా చేస్తున్నాయన్న విషయం, గత ఐదు సంవత్సరాలుగా ఆధునీకరణ పనులను పూర్తి చేయలేదన్న విషయం వాస్తవమేనా?
ఇ) గత ఐదు సంవత్సరాలులగా ఆధునీకరించిన కాలువల విస్తీర్ణం కిలోమీటర్లలో ఎంత? అందు నిమిత్తం ఖర్చు చేసిన మొత్తం ఎంత?

గౌరవనీయులైన సాగునీటి శాఖమంత్రి (శ్రీదేవినేని ఉమామహేశ్వరరావు):

అ) అవునండీ.
ఆ) అవునండీ, కాలువలలో ఇసుక పేరుకొన్న విషయం వాస్తవమే. ఈ కాలువల ఆధునీకరణ క్రింద, కాలువల్లో మేట తొలగింపు కోసం మట్టి పని త్రవ్వకం చేపట్టి తూర్పుగోదావరి జిల్లాలో 75 శాతం మేటను, పశ్చిమ గోదావరి జిల్లాలో 39 శాతం మేటను తొలగించడమయింది. తగినన్ని పనిదినాలు లేకపోవడంతోపాటు వివిధ కారణాల మూలంగా పనులు పూర్తికాలేదు.
ఇ) (i) గత 5 సంవత్సరాలుగా తూర్పు గోదావరి జిల్లాలో బాగుచేసిన కాలువల మొత్తం పొడవు 1945 కి.మీ. కాలువలలో మేట తొలగింపుపై ఖర్చు చేసిన మొత్తం రూ. 215 కోట్లు.
(ii)గత 5 సంవత్సరాలుగా పశ్చిమ గోదావరి జిల్లాలో బాగుచేసిన కాలువల మొత్తం పొడవు 830కి.మీ. కాలువలలో మేట తొలగింపుపై ఖర్చు చేసిన మొత్తం రూ.347కోట్లు.

శ్రీ అంగర రామమోహన్ (స్థానిక సంస్థలు, పశ్చిమ గోదావరి) ః అధ్యక్షా, ఈ మోడ్రనైజేషన్ పనులు పెద్ద ఎత్తున గత ప్రభుత్వం చెప్పింది. టెండర్లు పిలిచి 3,4 సంవత్సరాలు అయినా కూడా కేవలం 30 శాతము, 40 శాతము కూడా మా పశ్చిమగోదావరి జిల్లాలో ఖర్చుపెట్టలేదు. అందువల్ల ఇప్పటికైనా ఆ పనులు పూర్తి చేయాలని తరువాత ముంపు కాలువలన్నీ ఆక్రమణకు గురవుతున్నాయి. ఈ ఆక్రమణలను నిలిపివేసి రైతులకు నీరు వచ్చే విధంగా మరియు వెళ్లే విధంగా చేయాలి. లేకపోతే సశ్యశ్యామలంగా వున్న మా జిల్లాలో ఏదైనా వర్షం వస్తే మునిగియే

పరిస్థితికి వచ్చేస్తుంది. దీనివల్ల రైతులకు పంట చేతికి రాకుండానే మురిగిపోయే ప్రమాదం వుంది. కనుక, ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని మా టెండర్లైన పనులన్నీ కూడా పూర్తి చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే గతంలో దశాబ్దాల కాలం పనిచేయక, అవన్నీ పూడికలు వేయడం జరిగింది. రెండోదేంటంటే వేసవి కాలం చేయరు. వర్షాలొచ్చేకాలం ముందు హడావుడి చేస్తే మొలకలు ఎండిపోతున్నాయి. ఆందువల్ల ఎంతమంది రైతులు ధర్నాలు చేస్తున్న ఇంతవరకు జరుగలేదు. వచ్చే 80 రోజుల్లో మంత్రిగారు పరిశీలన చేస్తున్నారు, యాక్టివ్‌గా వుంటున్నారు, అన్ని కూడా చూస్తున్నారు కానీ, గతంలో లాగా కాకుండా ముందుగానే పూడికలు తీయడం, చుట్టు ప్రక్కల కాలనీల మీద ఇళ్లు ఉంటాయి. రాజకీయ నాయకులు వాటిని తొలగించలేరు. ఆ చెత్త చెదారం దానిలో పడేస్తారు. మురుగు కాలువలు, పిల్లకాలువల్లో పూడికలు తీయకపోవడం దశాబ్దాలుగా జరుగుతుంది. అందువల్ల మంత్రిగారు ఈ విషయం పోరాటాలు,ధర్నాలు చేసిన వ్యక్తిగా,అధికారంలోకొచ్చి కొద్దిరోజులైనా కూడా శ్రద్ధతో అన్ని చూస్తున్నారు. సాధ్యమైనంతవరకు త్వరిత గతిన ఈ పూడికలు తీయించండి. లేదా వచ్చే వేసవి కాలంలో ఎప్పుడైతే కాలువలు ఎండగడతారో అప్పుడు మొత్తం పనులన్నీ పూర్తి చేయాల్సి వుంటుంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, సాధారణంగా వేసవిలో జరిగే ఈ పంటకాలువల త్రవ్వకాలు చాలాకాలం నుంచి సరిగా జరగడం లేదు. అదేవిధంగా మురిగి కాలువలు కూడా సరిగా తీయడం లేదు. దీనికి కారణం ఆ కాలువలు కట్టే వ్యవధి ఒకటి, రెండు నెలలకు మించి వుండదు. దానికి సంబంధించిన అధికారులు చివరి క్షణంలో ప్లానింగ్ చేయడం వల్ల, అప్పటికే నీరు వచ్చేసి ఏదో పైపైన చేసేసి బిల్లులు తీసుకోవడం వల్ల అవకతవకలు ఎదురవడం వాస్తవంగా గత ప్రభుత్వాల్లో కూడా చూశాము. ఒక కాలువని గాని, మురికి కాలువని గాని త్రవ్వడానికి నిర్ణయించుకున్న తరువాత కనీసం జనవరిలోనే దానికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని, గుత్తేదారులను నిర్ణయించుకోకపోతే ఈ రకమైన అవకతవకలు ఎదురవుతాయి. నష్టమే కానీ, లాభం ఏ మాత్రం వుండదు. ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ఫలితం లేకుండా పోతుంది. దయచేసి ఆ ప్రణాళికలు ముందే సిద్ధం చేసుకుని, పూడికలు, త్రవ్వకాలు తీయడంలో సరైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీదేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన సలహాలు తప్పక పాటిస్తూ, ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేశాము. గోదావరి, కృష్ణా, పెన్నా డెల్టాలు అదేవిధంగా ఏలేరు ఆధునీకరణ , ఏవైతే రాష్ట్రంలోకొనసాగుతున్న మోడ్రనైజేషన్ మరియు ఆధునీకరణ పనులన్నీ కూడా వేగవంతం చేయడం జరుగుతుంది. గతంలో జరిగిన తప్పులు జరుగవు. గోదావరి జిల్లాలో ..... కోసం తీసుకున్నారు. పాపం రైతులు త్యాగం చేసి పంట విరాళం ఇచ్చి, రెండు సార్లు మూడుసార్లు కూడా కాలువల కోసం ఇచ్చారు. కానీ వాళ్లు అనుకున్న పనులు కానీ, వాళ్ల ధ్యేయం కానీ సాధ్యపడలేదు. మట్టి పనులు జరిగాయి, స్ట్రక్చర్స్ వదిలేశారు. అందుకని ఇంజనీరింగ్ ఫీల్డ్‌లో విశేష అనుభవం వున్న చెరుకూరి వీరయ్య గారు, సుబ్బరావుగారు, రోశయ్య గారు అనే ముగ్గుర్ని ఎక్స్‌పర్ట్ కమిటీగా వేసి, అసెంబ్లీ ప్రాంగణంలో శాసనసభ్యులు, ఎం.ఎల్.సి, ఎం.పి లతో నిన్న సాయంత్రం 6-9 గం. ల మధ్య మాట్లాడి వారి విలువైన సూచనలు, సలహాలు

తీసుకొన్నాము. గౌరవ సభ్యులు వారి వారి పరిధిలో వున్న సమాచారాన్ని ఎక్స్‌పర్ట్ కమిటీకి తెలియచేయమని కోరుతున్నాను. ఎక్స్‌పర్ట్ కమిటీ వారు రాబోయే రెండువారాలలో గోదావరి డెల్టాలో పర్యటిస్తారు. తరువాత రెండు వారాలలో ధవళేశ్వరంలో ఒక సమావేశం పెడుతున్నాము, దాని తరువాత కృష్ణా డెల్టాలో 14 వ తారీఖున ప్రజాప్రతినిధులతో, ఎక్స్‌పర్ట్ కమిటీతో గుంటూరు జిల్లాలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాము. అలాగే నెల్లూరులో పెన్నానది పనులు మొదలైనవన్నీ వేగవంతం చేయాలి. బడ్జెటులో చేయగలిగిన పనులు ఆ ప్రాంతాలలో మనం క్లోజర్ తీసుకోవాలి. క్లోజర్ తీసుకున్న తరువాత రైతుల్ని ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో గతంలో జరిగిన అవకతవకలు, గుత్తేదారులు పనులు తీసుకుని సబ్ కాంట్రాక్టులకు ఇచ్చి వాటిని పక్కన పెట్టడం వంటివి జరగకుండా, టైమ్‌లోన్ ప్రోగ్రామ్ కూడా పెట్టి, కాలువల ఆధునీకరణను ఎక్స్‌పర్ట్ కమిటీ సహాయంతో త్వరితగతిన పూర్తిచేస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, రాజోలు నుంచి నర్సాపురం రేవు వరకు వున్న Flood Bank widening విషయంలో అనాదిగా సుమారు 6 నుంచి 7 సంవత్సరాలుగా widen చేయాల్సిన గుత్తేదారులు సబ్‌కాంట్రాక్టులు ఇచ్చి ఎవరికో ఇచ్చేయడం వల్ల పూర్తి కావడం లేదు. అదేవిధంగా నర్సాపురం రేవు నుంచి అంతర్వేది వరకు widening చేయాల్సిన banks పని కూడా జరుగలేదు. అది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. దయచేసి మంత్రిగారు శ్రద్ధ వహించి, అక్కడి గుత్తేదారుని బ్లాక్ లిస్ట్ లో పెట్టండి లేదా కొత్త వారిని పిలవండి. ఎంతో కాలం పనులు నిలిపివేయడం వలన ఉపయోగం ఏమి వుండదని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీదేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, ఎక్స్‌పర్ట్ కమిటీ ముందు గౌరవ శాసనసభ్యులు ఈ నిర్ణయాన్ని తీసుకువచ్చారు. ఎక్స్‌పర్ట్ కమిటీ ముందు పెట్టాము. నేను కూడా అంతర్వేది వెళ్లి చూసొస్తాను.

## భూగర్భ నీటిమట్టం

ప్రశ్న నెం.7472(40)
శ్రీ అంగర రామ మోహన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాగునీరు, నీటి వనరుల నిర్వహణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని భూగర్భ జల మట్టాల జిల్లా వారీ వివరాలేమిటి?
ఆ) రాష్ట్రంలో భూగర్భ జల మట్టాలను పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి, జల సంరక్షణ పద్ధతుల వివరాలేమిటి?

గౌరవనీయులైన సాగునీరు, నీటి వనరుల నిర్వహణశాఖ మంత్రిగారు (శ్రీదేవినేని ఉమామహేశ్వరరావు):

అ) వర్షాకాల పూర్వ భూగర్భ జల స్థాయిల జిల్లావారీ వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.
ఆ) క్షీణిస్తున్న భూగర్భ జల స్థాయి సమస్యను పరిష్కరించడానికి నీటిని నిల్వ చేసే కట్టడాల నిర్మాణం, భూసార తేమ సంరక్షణ పనులు, చెట్ల పెంపకం వంటివి పెద్ద ఎత్తున చేపట్టడం

ద్వారా వర్షం పడే ప్రదేశంలో సాధ్యమైనంత వరకు ఎక్కువ వర్షపు నీటిని నిల్వ చెయడానికి గాను ప్రభుత్వం 02-08-2014 తేదీన ఒక మిషన్ విధానంలో నీరు - చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించింది. అట్టడు గు స్థాయిలో గ్రామ పంచాయితీల భాగస్వామ్యంతో, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) మరియు ఇతర ప్రణాళికా కార్యక్రమాల నిధులతో ఈ పనులను చేపట్టడమయింది. ఈ క్రింది కట్టడాలను నిర్మించడం ద్వారా భూగర్భ జల రీచార్జీని చేపట్టవచ్చు :

(1) కొండవాలులపై నిరంతర కాంటూరు కందకాలు / నిరంతర ఉపరితల కాంటూరు కందకాలు / దశలవారీ కందకాలు, (2) గల్లీ నియంత్రణ పనులు, (3) చెక్ డ్యాంలు, ఊటినీట చెరువులు, (4) రైతు పొలాలలో గట్టు ఏర్పాటు, (5) క్షేత్ర గుంటలు, ఇంకుడు గుంతలు, (6) త్వ్విన గుంటలు, (7) రాక్‌ఫిల్ ఆనకట్టలు, (8) ఫీడర్ కాలువలు, (9) సరఫరా కాలువలు, (10) చెరువులలో పూడిక తీయడం, (11) చెరువుల పునరుద్ధరణ, (12) గండి పూడ్చడం మున్నగునవి.

నీటిని గరిష్టంగా వినియోగించుకోవడం అంటే తుంపర, బిందు సేద్య పద్ధతులు, అధిక నీటి ఆవశ్యక పంట నుండి మెట్ట పంటల సాగుకు మారడం వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతులను ప్రవేశ పెట్టడం ద్వారా కూడా నీటిని సంరక్షించడమయింది.

## కొవ్వాడవద్ద న్యూక్లియర్ పవర్ పార్క్

ప్రశ్న నెం.7443(36)
శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర,సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) శ్రీకాకుళం జిల్లా, రణ స్థలం మండలంలోని కొవ్వాడ గ్రామంలో న్యూక్లియర్ పవర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) కేంద్ర గనుల త్రవ్వకం పర్యావరణ, అటవీ శాఖ నుండి పర్యావరణ అనుమతిని పొందడమయిందా?
ఇ) నియమాలను ఉల్లంఘిస్తూ భూసేకరణ ప్రక్రియను ప్రారంభించిన విషయం వాస్తవమేనా?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర,సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ బొజ్జల గోపాలకృష్ణ):

అ) అవునండీ. శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలోని కొవ్వాడ గ్రామంలో 6x1000 ఎండబ్ల్యు న్యూక్లియర్ పవర్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ ఆటమిక్ ఎనర్జీ శాఖ సూత్రప్రాయ ఆమోదం ఇచ్చింది.
ఆ) లేదండీ.
ఇ) లేదండీ.

శ్రీమతి పి. శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో గతంలో రణస్థల మండలంలో కొవ్వాడ గ్రామంలో న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి పూనుకున్నారు. దాదాపు ప్రాజెక్టు estimation cost is one lakh crores అన్నారు.

దీనినుంచి 10,000 మెగా వాట్ల ఉత్పత్తి అవుతుంది. దీనిలో 50% కేంద్ర ప్రభుత్వం, 50% రాష్ట్ర ప్రభుత్వ వాటా వుంది. ఈ ప్రాజెక్టుకు 2,000 ల ఎకరాల భూమి సేకరణ జరిగింది. దానిలో 1,000 ఎకరాలకు సంబంధించి గ్రామస్థులు భయపడడం, ఆందోళన చెందడం వాస్తవం. రాష్ట్ర విభజన జరిగిన తరువాత విద్యుత్ సేకరణ చాలా కష్టంగా వుంది. బొగ్గు సాంద్రత తగ్గిన విషయం గానీ, విద్యుత్ ఉత్పత్తి తగ్గిన విషయం గానీ ఏదైనా గానీ మనకు భూమి చాలా అవసరం. అయితే ఈ ప్రాజెక్టు ఎఫెక్టెడ్ జోన్స్ కింద రామచంద్రాపురం, గూడెం, కొత్తపాలెం, టెక్కలి, జీరుకోవాడ గ్రామము వున్నాయి. వీటిలో దాదాపు 7,960 జనాభా కలిగి 1,900 కుటుంబాలు ఇక్కడ వున్నాయి. అక్కడ ఉన్న వాళ్లందరు పేదవాళ్లు, వ్యవసాయం మీద, చేపల వేట మీద, రోజువారీ కూలీ మీద ఆధారపడినవారు కాబట్టి కేంద్రంలో మనం శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ద్వారా ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కానీ, ప్రాబ్లమ్ సాల్వేషన్‌కి సంబంధించిగానీ,పేద ప్రజానికానికి సంబంధించి రీసెటిల్‌మెంట్ కానీ, రీహాబిలిటేషన్‌కి సంబంధించి మీరు ఏవిధమైన చర్య తీసుకుంటారో తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, పువ్వాడకి సంబంధించి నాగావళి పరివాహక ప్రాంతం భూకంపం జోన్‌గా వున్న విషయాన్ని అటామిక్ ఎనర్జీ కమిషన్ గమనించి, పువ్వాడకి 300 కి.మీ లో వున్న సీస్మిక్ సర్వే చేయాలని ఆదేశించిన మాట వాస్తవమా? కాదా? సర్వే ఇంకా జరుగలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి దానితో సంబంధం లేదు. ఆ సర్వే జరుగకుండా, పర్యావరణ అనుమతులు లేకుండా సంవత్సరం క్రితమే అక్కడ లాండ్ అక్విజిషన్ ఆఫీస్ తెరచి స్పెషల్ డిప్యూటీ తహసీల్దారును, సిబ్బందిని కూడా వేశారు. కనుక ఈ భూకంపం జోన్‌లో వుందని పాత సీస్మిక్ రికార్డులన్నీ వున్నాయి. భూకంపం జోన్ వుందంటే మాత్రం ఫుకుషిమా, చెర్నోబెల్ వంటి ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. శ్రీమతి శమంతకమణి గారు చెప్పిన ఐదారు గ్రామాలు మాత్రమే కాకుండా దాదాపు దాని ప్రభావం విజయవాడ దాకా, అవతలి వైపు బరంపురం వరకు ఉంటుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రమాదాన్ని Re-visit చేసి దానిని ప్రత్యేకంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం దానిపట్ల అభిప్రాయం తెలియజేస్తారా అనేది మొదటిది. రెండవది 6000 మెగా వాట్లని చెప్పి వుంది. పర్యావరణ అనుమతులు తీసుకునేప్పుడు ఆరువేల మెగావాట్లని చెప్పి, వాస్తవంగా ఇది శ్రీమతి శమంతకమణి గారు చెప్పినట్లు పదివేల మెగావాట్ల ప్లాన్. కాబట్టి మొత్తం టోటల్ కెపాసిటి, ఫ్యూచర్ ఎక్స్‌పాన్షన్ కూడా లెక్కలోకి తీసుకుని పరిశీలిస్తారో లేదో చెప్పాలి.

ఉ.10.20

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, కొవ్వాడ విద్యుత్ ప్లాంటుకు సంబంధించి స్థానిక గ్రామసభల్లో మరియు ఆ చుట్టుప్రక్కల ఉన్న పర్యావరణ పరిరక్షణ సంఘాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని వారిని సంతృప్తిపరచే పద్ధతిలో ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతున్నదా?

రెండవది, కొవ్వాడ అణువిద్యుత్ ప్లాంటుకు అమెరికాకు సంబంధించిన రియాక్టర్లను దిగుమతి చేసుకోవడం కోసం కేంద్రప్రభుత్వంతో అమెరికా దేశం సంప్రదింపులు జరుపుతున్న క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా outdated అయిన తక్కువస్థాయి సాంకేతిక రక్షణ ఉన్నటువంటి రియాక్టర్లను దిగుమతి చేసుకునే క్రమంలో దీనికి సంబంధించి ప్రత్యేక శ్రద్ధను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదైనా తీసుకుంటున్నదా?

ఈ ప్రాజెక్టు పూర్తిగా కేంద్రప్రభుత్వానికి సంబంధించినది అయినప్పటికీ మన వద్ద లీడ్ అవుతున్నది. ప్రధానంగా మనం దీనిలో స్టేక్‌హోల్డర్లుగా ఉంటున్నాము కాబట్టి మనదేశంలో ఇతర ప్రాంతాలలో ఉన్నటువంటి అణు సంస్థలకు సంబంధించిన వాటిపై ఆ రియాక్షన్, రేడియేషన్, ఎఫెక్ట్స్ మొదలైన వాటికి సంబంధించిన వాటిమీద Revised Modern International Standards of Safety in respect of Atomic Plants అనేది వచ్చింది. దానిని ప్రభుత్వం పరిశీలన చేసి దీనికి తగినటువంటి జాగ్రత్తలు తీసుకోవడానికి రాష్ట్రస్థాయిలో ఏదైనా ఏర్పాట్లు చేస్తున్నారా అనే విషయాలను తెలియజేయవలసిందిగా తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

SRI B. GOPALA KRISHNA REDDY: Chairman Sir, this is the concern of the not only Members here, ప్రజలు కూడా అటువంటి భయాందోళనలో ఉన్నారు. ఈమధ్యనే టోక్యోలో భూకంపం జరిగాక అక్కడ కూడా ఇదే విధంగా వచ్చింది. కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా జరిగిన పరిమాణాలను, సేఫ్టీ మెజర్స్‌ను తీసుకుని, ఎందుకంటే దీనిలో పర్యావరణం వరకే మాకు సంబంధం, కానీ, విద్యుత్ చౌకగా రావడానికి అవి రావలసి ఉంది, మంచిదే, కానీ, శ్రీ మోదీగారి ప్రభుత్వంలో ఏ రాష్ట్రంలో అయితే దీనిని పెడుతున్నారో ఆ రాష్ట్రానికి, వేరే రాష్ట్రాలకు కేటాయింపులు లేకుండా నూరుశాతం కరెంటును ఇవ్వాలని కూడా ఒక ప్రతిపాదన ఉంది. కాబట్టి సేఫ్టీ మెజర్స్‌ను తీసుకోవలసిన అవసరం ఉంది. భూకంపాలు వచ్చినా, ఏది వచ్చినా, దానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చి జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంతకుముందు గౌరవసభ్యులు శ్రీ ఎం.వి.యస్. శర్మగారు అడిగిన ప్రశ్నకు, దానికోసం ఒక కమిటీని నియమించి, రాష్ట్రప్రభుత్వం దీనిపై తుది నిర్ణయం తీసుకోలేదు, ఎందుకంటే, పవర్ రియాక్టర్లు పెట్టడం అనేది కేంద్రప్రభుత్వం పరిధిలో ఉంది. పర్యావరణం అనుమతి కూడా కేంద్రప్రభుత్వం ఇవ్వవచ్చు. దానిపై మన రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసుకోవలసిన అవసరం ఉంది. The Government will give top priority for the safety of the people. దానిలో ఎటువంటి సందేహం లేదు. ప్రపంచవ్యాప్తంగా జరిగే పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఆ రియాక్టర్లు అమెరికా నుంచో లేక సెకండ్ హ్యాండ్‌వి దిగుమతి చేసుకోకుండా మంచి నాణ్యత కలిగిన, లేటెస్ట్ టెక్నాలజీ ఉన్న రియాక్టర్లను తీసుకోవడం జరుగుతుంది. 6 వేలు లేక 10 వేల మెగావాట్ల విద్యుత్‌కోసం అక్కడ పెడతారా అనేది ఇంకా క్లారిటీ లేదు. శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల్లో దాదాపు 160 గ్రామాలు ఉన్నట్లున్నాయి. వారికి హాని అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని తమరిద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: వారు అడిగింది, సర్వే పూర్తిచేశారా, ఫారెస్ట్ క్లియరెన్సు పూర్తయిందా?

శ్రీ బి.గోపాలక్రిష్ణారెడ్డి: అధ్యక్షా, క్లియరెన్స్ అయితే ఇంతవరకూ ఇవ్వలేదు. భూసేకరణ సుమారు 400 ఎకరాల వరకూ చేశారు. కొత్త చట్టం ప్రకారం కొంత భూమిని సేకరించవలసి ఉంది. వారితో సంప్రదించి ఎక్కువ పరిహారం చెల్లించి తీసుకోవలసి ఉంది. దాదాపు ప్రభుత్వ భూమి 1475 ఎకరాలు, ప్రయివేటు భూమి 600 ఎకరాల వరకూ సేకరించవలసి ఉంది. దానిలో సుమారు 400 ఎకరాల వరకూ ఇప్పటికే భూమిని సేకరించడమైంది. మరొక 200 ఎకరాలు ఇంకా తీసుకోవలసి ఉంది. ఆ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టడం జరుగుతుంది. ఏదైనా తప్పు జరిగితే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, 2006 వ సంవత్సరంలో కర్నాటక Vs. పిటిషనర్ కేసులో సుప్రీంకోర్టులో వచ్చిన తీర్పు ఏమిటంటే, పర్యావరణ అనుమతులు లేకుండా భూసేకరణ చేయడానికి వీలులేదు. గత ప్రభుత్వం ఆ పనిచేసింది. అందువల్లనే సుమారు 400 ఎకరాలు వారు భూసేకరణ చేయడం జరిగింది. అలాగే, ప్రభుత్వభూమిని కూడా అలాట్‌చేయాలని కూడా నిర్ణయించడం జరిగింది. దానిని రద్దుచేయాలి. రెండవది, న్యూక్లియర్ ఎనర్జీ అంతా మన రాష్ట్రానికే ఇస్తామని అంటే మన రాష్ట్రం భరించలేదు. ఎందుకంటే, యూనిట్ ఒక్కంటికి, రూ. 20 లు cost of distribution అవుతుంది. అది చాలా ఖరీదైనది. Highly prohibitive. మరొక అంశం, భూకంపం జోన్‌లో దానిని నిర్మించడం అంటే మన రాష్ట్రంలో పెద్ద అణుబాంబుల కుప్ప పెట్టుకున్నట్టే అవుతుంది. మొత్తం ఆ ప్లాంటు మనకు అవసరమా అనే విషయాన్ని కూడా ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలి. పర్యావరణశాఖ మంత్రిగారు అయితే చేస్తారు. పరిశ్రమలశాఖ మంత్రిగారు అయితే పరిశ్రమలను నెలకొల్పాలనే లక్ష్యంతో ఉంటారు. ఈ మంత్రిగారు పర్యావరణాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఉంటారు కాబట్టి వారికి మేము దీని గురించి విన్నవించుకుంటున్నాము. ప్రజల ప్రాణాలు కాపాడే కోణంలో నుంచి దీనిని చూడాలి. ఇది అభివృద్ధికి ఏమాత్రం తోడ్పడదు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచవ్యాపిత నిరసనలు, ప్రతిఘటనలు ఎదుర్కోవలసి వస్తుంది. Nuclear energy is now the most controversial issue and least profitable. అదేవిధంగా, అమెరికా దేశం వద్ద సెకండ్ హ్యాండ్ పరికరాలు కాదు, 1970వ సంవత్సరం నాటి లైట్ వాటర్ రియాక్టర్లు అవి. They are outdated and they are prohibited in every part of the world. Latest pressurized heavy water reactors అనేవి ఫ్రాన్స్ దేశం మరియు భారతదేశంలో మాత్రమే ఉన్నాయి. మనవద్ద లేటెస్ట్ టెక్నాలజీ పెట్టుకుని ఉన్నా, ఆ outdated టెక్నాలజీని దిగుమతి చేసుకోవాలని యు.పి.ఏ.ప్రభుత్వం నిర్ణయించింది. దానిని కేంద్రంలో ఉన్న ఈప్రభుత్వం కొనసాగించవలసిన obligation ఏమీ లేదు. కాబట్టి దానిని పునఃపరిశీలన చేయాలని తమరిద్వారా ప్రభుత్వానికి నేను తెలియజేస్తున్నాను.

శ్రీ బి.గోపాలక్రిష్ణారెడ్డి: అధ్యక్షా, తప్పకుండా సభ్యులు శ్రీ ఎం.వి.యస్. శర్మగారు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుంటాము. యూనిట్ ధర ఒక్కంటికి రూ. 20 లు పెట్టి కొనే పరిస్థితి లేదు, అసలు ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదు. కాంపిటీటివ్ రేటు జీరోపైసాకు ఇస్తే తీసుకునే పరిస్థితి ఉంటుంది. అదేవిధంగా, భూమి విషయంలో 2006 వ సంవత్సరంలో కర్నాటక Vs. పిటిషనర్ కేసులో సుప్రీంకోర్టులో వచ్చిన తీర్పు ఉంది. పర్మిషన్ లేకుండా భూసేకరణ చేసి ఉంటే వాటిని తప్పకుండా పరిశీలిస్తాము. ఫ్రాన్స్ దేశంలో మంచి రియాక్టర్లున్నాయని గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని నియమించి, ఆ కమిటీ ద్వారా కేంద్రప్రభుత్వానికి కూడా తెలియజేయడం జరుగుతుంది. దానికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకుంటామని తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు (స్థానిక సంస్థలు, శ్రీకాకుళం): అధ్యక్షా, పువ్వాడకు మరియు రణస్థలానికి సంబంధించి అంతా కోస్టల్ బెల్ట్. అక్కడ ఉన్న వారంతా చేపల వృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నారు. అక్కడ పెట్టడం వల్ల వారికి వేరే ప్రత్యామ్నాయం లేదు. వారంతా చేపలవృత్తి ద్వారా బతుకును కొనసాగిస్తున్న చాలా పేద కుటుంబాలకు చెందినవారు. విజయనగరం, శ్రీకాకుళం రెండు జిల్లాలకు సంబంధించిన అంశం ఇది. దీనివల్ల వారికి చాలా నష్టం జరుగుతోంది. వారు చాలా ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయంలో వేరే ఆలోచన చేసి దానిని వేరే చోట ఎక్కడైనా పెడితే బాగుంటుందని తమరిద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ బి.గోపాలక్రిష్ణారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు ఫిషర్‌మెన్ గురించి చెప్పారు. We have to protect the interests of the Fishermen in that area. తప్పకుండా ఈ విషయంలో సంబంధిత కలెక్టర్లతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాము.

MR.CHAIRMAN: What about other safety measures?

శ్రీ బి.గోపాలక్రిష్ణారెడ్డి: అధ్యక్షా, ప్రజలకు హానికలిగించేది ఏదైనా మంచిది కాదు. తీసుకోవలసిన అన్ని ముందు జాగ్రత్త చర్యలను తప్పకుండా ప్రభుత్వం తీసుకుంటుంది.

## రాష్ట్రంలో క్లబ్బుల, పబ్బుల అక్రమ కార్యకలాపాలు

ప్రశ్న నెం.7364(16)
సర్వశ్రీ రుద్రరాజు పద్మరాజు, బి.చంగల్‌రాయుడు, మహ్మద్ జానీ, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పబ్‌లు, సోషల్ క్లబ్‌లలో జరుగుతున్న సంఘ వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించటానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదనలు ఉన్నాయా?
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవ ఉప ముఖ్యమంత్రి హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ ఎన్.చినరాజప్ప ):

అ) 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో లైసెన్స్ పొందిన పబ్‌లు ఏవీ నిర్వహణలో లేవు. 1968, అబ్కారీ చట్టంలోని నిబంధనలు క్రింద బహిరంగ ప్రదేశాలలో చట్టవిరుద్ధంగా మద్యాన్ని సేవిస్తున్నప్పుడు ఆబ్కారీ శాఖ మరియు పోలీసు శాఖ దాడులను నిర్వహిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 185 రిజిస్టరు అయిన సామాజిక సాంస్కృతిక క్లబ్‌లు ఉన్నాయి. ఈ క్లబ్‌లలో ఎటువంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను అనుమతించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్టర్ కాని క్లబ్‌లు / సామాజిక సాంస్కృతిక క్లబ్‌లు ఏవీ లేవు. సామాజిక సాంస్కృతిక క్లబ్‌లలో ఏదేని చట్ట విరుద్ధమైన కార్యకలాపం జరిగినట్లయితే, 1974, ఆంధ్రప్రదేశ్ జూదం నిరోధక చట్టంలోని నిబంధనల క్రింద చర్యను తీసుకోవడమవుతున్నది.
ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.30

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, మనం కొత్త రాష్ట్రంలో ఉన్నాం. మంత్రిగారు చెప్పినట్లు పబ్స్ లేకపోవచ్చు కానీ మనకు 185 సామాజిక సాంస్కృతిక క్లబ్‌లున్నాయని చెప్పారు. సాధారణంగా ఈ క్లబ్‌లల్లో గ్యాంబ్లింగ్ అనేది చాలా ఎక్కువగా ఉంటోంది. ఈ మధ్య కాలంలో ఇలాంటి క్లబ్‌లపై దాడి చేసి ఎంతమందిపై చర్యలు తీసుకోవడం జరిగిందనే వివరాలు తెలియజేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు, తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల్లో గ్యాంబ్లింగ్ చాలా కట్టుదిట్టం చేశారు. వారు అక్కడనుంచి వచ్చి రంగారెడ్డి జిల్లాల్లోని రిసార్ట్స్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నారని, మీకు, నాకు అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ మధ్యకాలంలో ఇక్కడ రైడింగ్ జరిగింది కాబట్టి, వీళ్లు మరలా అక్కడికి వెళ్లే అవకాశం ఉంది, కాబట్టి ఈ విషయమై మంత్రిగారు

కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. పబ్‌ల ద్వారా యువత ప్రక్కదోవ పట్టే అవకాశాలు ఎక్కువ కాబట్టి, ప్రస్తుతం మనకు పబ్‌లు లేకపోవడం వాస్తవమే అయినా, రాబోయే రోజుల్లో పబ్‌లకు అనుమతులు ఇవ్వకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించి కఠినమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ ఉపముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ(శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గుంటూరులోని గుంటూరు సిటీ క్లబ్, ఎల్‌వీఆర్ క్లబ్‌లలో జూదం, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక చర్యలు జరుగుతన్నాయి. వాటిని అరికట్టే చర్యలు చేపడతారా?

శ్రీ బి. చంగల్‌రాయుడు (శాసనసభ నియోజకవర్గం): ఏ.పి గ్యాంబ్లింగ్ చట్టం 1974 ద్వారా ఏ చర్యలు నిషేధించబడ్డాయి? రెండవదిగా, క్లబ్‌ల ద్వారా ప్రభుత్వానికేమైనా ఆదాయం వస్తున్నదా, వస్తే ఎంత వస్తున్నది? సదరు ఆదాయంకోసమే మనం క్లబ్‌లను నిర్వహిస్తున్నామా, లేకపోతే ఇతర కార్యక్రమాలకు మనం లైసెన్స్ ఇస్తున్నామా? ముంబాయి తరహాలో అభివృద్ధి చేస్తామని స్టేట్‌మెంట్ చెపుతున్నారు. ముంబాయి తరహాలోనే వీటిన్నిని ఇక్కడ తీసుకొచ్చి పెడతారా? వైజాగ్‌ను ముంబాయి తరహాలో అభివృద్ధి చేస్తామనంటున్నారు, దాన్ని ఎలా చేస్తారు? అధ్యక్షా, శ్రీరామ నవమికి కూడా క్యాబరే డ్యాన్సర్లతో డ్యాన్స్ చేయిస్తున్నారు. పరస్త్రీని చూడనటువంటి శ్రీరామ చంద్రుని వద్ద కూడా ఇటువంటివి జరుగుతున్నాయి. కాటట్టి వీటన్నిటినీ చూసీచూడనట్లు వెళదామంటారా? చర్యలేమైనా తీసుకుంటారా?

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : అధ్యక్షా, క్లబ్‌లపైన పోలీసులు నిరంతరం నిఘా పెట్టుచున్నారు. ఈ క్లబ్‌లలో ఎలాంటి అసాంఘిక చర్యలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసుకు ఆదేశాలివ్వడం జరిగింది. క్లబ్‌లలో గ్యాంబ్లింగ్ జరగకుండా చర్యలు తీసుకోవడం జరుతుంది. అలాగే సభ్యులు శ్రీ బి. చంగల్ రాయుడు గారు చెప్పినట్లు డ్యాన్సుల విషయంలో కూడా పోలీసులకు ఆదేశాలిచ్చాం. ప్రభుత్వానికి క్లబ్‌ల ద్వారా ఎటువంటి ఆదాయం రావడం లేదు. ఏ.పి గ్యాంబ్లింగ్ చట్టం 1974 ప్రకారం క్లబ్‌లపై నియంత్రణ చర్యలు చేపడుతున్నాం. గుంటూరులోని సిటీ క్లబ్‌లో అటువంటి అసాంఘిక చర్యలు జరగటం లేదు.

శ్రీ మహమ్మద్ జానీ : ఖచ్చితంగా జరుగుతుంది.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : అటువంటివి ఏవైనా జరుగుతుంటే తప్పక విచారించి చర్యలు తీసుకుంటాం.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, క్లబ్‌లు, అందులో పేకాటలు కేవలం మగవారే కాదు, చాలా చోట్ల ఆడవాళ్లు కూడా క్లబ్‌లకు వెళుతున్నారు, ఒక మహిళగా నేను దాన్ని చెప్పడానికి వెకాడడంలేదు. చాలా మంది పెద్దింటమ్మాయిలు తాగేసి రోడ్డుమీదకు వచ్చారు. దాన్ని కొన్ని ఛానెల్స్‌లో తెల్లవారు జామున చూపించారు . దాన్ని నేను చూసి వెంటనే అక్కడికి వెళ్లి క్లబ్ యెదుట ధర్నా చేసి వచ్చాము, కానీ రాజకీయ నాయకుల జోక్యంతో అవి యధావిధిగా జరుగుతున్నాయి. ఆడపిల్లలు ఇంటిదగ్గర వేరే బట్టలు వేసుకొని కారు సీట్ల క్రింద కురచబట్టలు పెట్టుకొని, వాటిని కారులోనే మార్చుకొని క్లబ్‌లకు వెళుతుంటారు. క్లబ్‌లు మద్యం ఎక్కువ త్రాగే పిల్లలకు ప్యాకేజీలు

కూడా ఇస్తున్నాయి. ఆ విధంగా వారు త్రాగేసి అలాంటి దుస్తులతోనే తెల్లవారుజామున బయటికి వచ్చారు. నేను ఆ పరిస్థితి చూసి కన్నీళ్లు కూడా పెట్టుకొని ఒక స్టేట్‌మెంటు కూడా ఇచ్చాను. క్లబ్‌లను రాత్రి 12 గంటల తరువాత కూడా అనుమతి ఇవ్వడం, నిఘా లేకపోవడం, తల్లిదండ్రులు పిల్లలను సరిగా కట్టడి చేయకపోవడం, పరిసరాల ప్రభావంతో ఇవన్నీ జరుగుతుంటాయని చెప్పాను. కాబట్టి తెలుగుదేశం ప్రభుత్వంలో ఇటువంటి చర్యలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(ఆ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సభలో ప్రవేశించగానే సభ్యులందరూ, ఆయన పరస్పరం అభివాదం చేసుకున్నారు )

(ఆ సందర్భంలో చైర్మన్‌గారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతూ సభలోకి మీరు రానందుకు సభ్యులు మిమ్మల్ని గుర్తు చేసుకున్నారని తెలిపారు. మా మంత్రి వర్గమంతా ఇక్కడే ఉంది కాబట్టి, నేను రాకపోయినా ఫరవాలేదనుకున్నానని ఆయన సమాధానం ఇచ్చారు and also stated that majority are feeling here homely. ఆ ఒక్క మాటతో సభ్యులు ముగ్ధులైపోయారని చైర్మన్‌గారు అన్నారు.)

మిస్టర్ ఛైర్మన్ ః క్లబ్‌లల్లో అసాంఘిక చర్యలు జరుగకుండా స్వచ్ఛంద సంస్థలు, మీ లాంటి మహిళలు ముందుకు రావాలి, అప్పుడే ఇవన్నీ నియంత్రించబడుతాయి. లేకపోతే ఈ సమాజం ఎక్కడికి వెళుతుందో.

## పట్టణ ప్రాంతాలకు ఆర్థికసాయం

ప్రశ్న నెం.7270(34)
శ్రీ బి. చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కేంద్ర ప్రభుత్వం మునిసిపాలటీలు, మునిసిపల్ కార్పొరేషన్లు, నగర పంచాయతీలు వంటి పట్టణ ప్రాంతాలకు ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆపథకాల వివరాలేమిటి? గత ఐదు సంవత్సరాల కోసం ఇప్పటి వరకు అందుకున్న నగదు పరిమాణమెంత?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా. పి. నారాయణ):

అ) అవునండీ. 13వ ఆర్థిక సంఘం, జెఎన్ఎన్‌యుఆర్ఎం, ఎస్‌జెఎస్ఆర్‌వై మరియు ఆర్ఎవై పథకాల ద్వారా పట్టణ ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తున్నది.
ఆ) i) 13వ ఆర్థిక సంఘం ః

13వ ఆర్థిక సంఘం క్రింద రూ.211.49 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

(i) 2010-11 ఆర్థిక సంవత్సరానికి ః రూ.94.64 కోట్లు.
(ii) 2011-12 అర్థిక సంవత్సరానికి ః

1వ విడత ః రూ.59.52 కోట్లు.

2వ విడత ః రూ.57.33 కోట్లు.

II. ఎస్‌జెఎస్‌ఆర్‌వై/ ఆర్‌ఎవై పథకం ః

ఎస్‌జెఎస్‌ఆర్‌వై క్రింద అందిన మొత్తం ః రూ.161.45 కోట్లు.

ఆర్‌ఎవై క్రింద అందిన మొత్తం ః రూ.8.01 కోట్లు.

III. జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం పథకం ః

(i) పట్టణ మౌలిక సదుపాయాలు & పరిపాలన (యుఐజి) ః రూ.1136.01 కోట్లు.

(ii)పట్టణ పేదలకు ప్రాథమిక సేవలు ఃరూ.660.29 కోట్లు.

(iii) చిన్న మరియు మధ్యకాలిక పట్టణాల కోసం

పట్టణ మౌలికసదుపాయాల అభివృద్ధి పథకం ఃరూ.1178.88 కోట్లు.
(యుఐడిఎస్‌ఎస్‌ఎంటి)

(iv) ఏకీకృత గృహనిర్మాణ మురికివాడ అభివృద్ధి
కార్యక్రమం (ఐహెచ్‌ఎస్‌డిపి) ఃరూ.425.50 కోట్లు.

మొత్తం ఃరూ.3400.68 కోట్లు.

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, ఇవి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం వద్ద నుంచి వచ్చిన నిధులు. వచ్చిన రూ.3400 కోట్లలో దాదాపు 50 శాతం వరకు ఖర్చు కాకుండా మిగిలిపోయిన మాట వాస్తవమేనా? ఖర్చు చేసిన వివరాలు మాకు ఇవ్వగలుగుతారా? రాజీవ్ ఆవాస్ యోజన క్రింద దాదాపు రూ.4.00 లక్షలతో ఒక ఇంటిని నిర్మించుకునే అవకాశం ఉంది. ఇందులో 70 శాతం కేంద్ర ప్రభుత్వం, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 10 శాతం లబ్దిదారుడు భరించాలని ఉంది. ఇది కూడా ఖర్చు చేయలేని పరిస్థితులున్నాయి. ఈ మధ్యకాలంలో 9 నెలల ముందు వచ్చిన వర్క్సనన్నిటినీ తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని చెపుతున్నారు, దాన్ని వల్ల కూడా నిధులు ఖర్చుచేయలేని పరిస్థితులున్నాయి. రివైజ్డ్ అంచనాలను మనం అప్రూవ్ చేయకపోవడం వల్ల కూడా ఆలస్యం జరుగుతున్నది.

ఉ 10.40

కాబట్టి వీటిని ఖర్చుపెట్టకపోతే ఆ డబ్బులు మురిగిపోయే అవకాశమేదైనా ఉందా? దయచేసి ఈ సమాచారమంతా సభ దృష్టికి తీసుకురావలసిందిగా నేను కోరుతున్నాను. గత తొమ్మిది నెలల నుంచీ మంజూరైన వాటిని తాత్కాలికంగా ఆపుచేయడంతోపాటు, కేంద్ర ప్రభుత్వమిచ్చిన త్రాగునీటి పథకాన్ని, ప్రొటెక్టివ్ వాటర్ స్కీమును కూడా ఆపుచేసి ఉన్నారు. కాబట్టి ఈ విషయమై సభకు నిర్ధిష్టమైన హామీ ఇవ్వాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ పి.నారాయణ ః అధ్యక్షా, 2010-11 సంవత్సరం రు.95.06 కోట్లు, 2011-12 సంవత్సరం రు.147.95 కోట్లు, 2012-13 సంవత్సరం 219.54 కోట్లు, 2013-14 సంవత్సరం 258.59 కోట్లు, 2014-15 సంవత్సరం రు.302.19 కోట్లు, మొత్తం రు.1023.03 కోట్లు 13వ ఫైనాన్స్ కమీషన్‌లో మంజూరు చేశారు. అయితే 2010-11 సంవత్సరానికి రు.94.64 కోట్లు, 2012-12 సంవత్సరానికి రు.59.52 కోట్ల నిధులను మాత్రమే విడుదల చేశారు. ఆ తరువాత 2012-13, 2013-14 సంవత్సరాలకు సంబంధించిన నిధులను రాష్ట్రంలో ఎన్నికలు జరగనందువల్ల కేంద్ర ప్రభుత్వం వారు విడుదల చేయలేదు. ఎన్నికలు జరిగిన తరువాత కేంద్ర

ప్రభుత్వానికి లేఖరాస్తే ఇటీవలనే వారు రు.57.32 కోట్లు విడుదల చేయగా, ఇంకా 761.04 కోట్లు మనకి రావలసి ఉంది. దానిని గురించి పర్స్యూ చేస్తున్నాము. ఆ నిధులు విడుదల కాగానే వాటికి సంబంధించి ఆగిపోయిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తాము. అలాగే, ఎస్.జె.ఎస్.ఆర్.వై పథకం కింద రు.164.45 కోట్లు, రే పథకం కింద రు.8.01 కోట్లు, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం పథకంద్వారా యు.ఐ.జి (అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ గవర్నెన్స్) కింద రు.1,136.01కోట్లు, బేసిక్ సర్వీసెస్ టు ది అర్బన్ పూర్ కింద రు.666.02 కోట్లు, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ స్కీమ్ ఫర్ స్మాల్ అండ్ మీడియం టౌన్స్ కింద రు.1,178.88 కోట్లు, ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ అండ్ స్లమ్ డెవలప్‌మెంట్ (ఐహెచ్ఎస్‌డిపి) కింద రు.425 కోట్లు మొత్తం కలిపి రు.3400.68 కోట్లు ఇప్పటివరకూ ఖర్చుచెయ్యడం జరిగింది.

## పాఠశాలల్లో జలమణి పథకం

ప్రశ్న నెం. 7281(26)
శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలలన్నింటిలో త్రాగునీటిని సమకూర్చడానికి జలమణి కార్యక్రమాన్ని చేపట్టిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఇప్పటివరకు అట్టి సదుపాయాలను సమకూర్చబడిన పాఠశాలల సంఖ్యం ఎంత? ఖర్చుచేసిన మొత్తమెంత?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరాశాఖ మంత్రి (శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు):

అ) లేదండీ, ఈ కార్యక్రమాన్ని పరిమిత సంఖ్యలో కొన్ని గ్రామీణ పాఠశాలలలో అమలు చేయడమయింది.
ఆ) 2220 పాఠశాలలకు వర్తింపు చేయడమయింది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలలో త్రాగునీరు లేక చాలామంది విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దానికోసం 2220 పాఠశాలలకు జలమణి పథకాన్ని అమలుచేశారు. కానీ వాస్తవానికి ఆ పథకంలో అనేక అవకతవకలు జరగడంవల్ల ఎక్కువ శాతం పాఠశాలలలో ఆ కార్యక్రమం అమలుకావడంలేదు. దానిమీద విచారణ జరిపించి ఆ పథకం అమలయ్యేటట్లుగా చేయాలి. అలాగే 2220 పాఠశాలలతోపాటు మిగిలిన పాఠశాలలను కూడా ఒక యూనిట్‌గా చేసి త్రాగడానికి మినరల్ వాటర్‌ను అందించి, బాత్‌రూమ్స్‌కు నిరంతర నీటి సరఫరా చేయాల్సిన అవసరముంది. బయోటెక్నాలజీని ఉపయోగించుకొని పూర్తిగా బడ్జెట్ కేటాయించి సమగ్రంగా అమలు చేసినట్లయితే ముఖ్యంగా బాలికలకు త్రాగునీటితోపాటు బాత్‌రూమ్ సదుపాయం కూడా కల్పించిన వాళ్ళమవుతాము కాబట్టి ఆ రకమైనటువంటి చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, స్థానికంగా ఉన్న పరిస్థితులను పట్టించుకోకుండా, ఆ టెక్నాలజీని గురించి ఎవరికీ అవగాహనలేని పద్ధతిలో ఇష్టమొచ్చినట్లుగా ఈ జలమణి పథకం పెట్టారు. దీనిపై మీరు చిన్న విచారణకానీ, సర్వేకానీ చేయించండి. ఈ జలమణి యూనిట్స్ పదిశాతం కూడా పనిచేయడం లేదు. ఊరికే అలంకార ప్రాయంగా వీటిని పెట్టారు. ఇప్పుడైనా వీటిని ఆపుచేయడానికి అవకాశముందా? అలా ఉంటే వాటిని ఒక గుణపాఠంగా తీసుకుని అక్కడితో ఆ పథకాన్ని ముగించడం మంచిది. ఈ పథకాన్ని నిర్వహిస్తున్న కాంట్రాక్టర్, ఏజెన్సీపై సమగ్రమైన విచారణ జరపాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు): అధ్యక్షా, ఈ పాఠశాలకు సంబంధించిన మంచినీటి సదుపాయాన్ని సర్వశిక్షా అభియాన్ కొన్ని పాఠశాలల్లో కల్పిస్తోంది. అలాగే పంచాయతీరాజ్ శాఖ, జలమణి పథకం మధ్య సమన్వయం లేదు. కనుక, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉన్న సర్వశిక్షా అభియాన్ మధ్య, పంచాయతీరాజ్ శాఖ మధ్య సమన్వయం కల్పిస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

డాక్టర్ బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు): అధ్యక్షా, ఈ జలమణి కార్యక్రమమనేది పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలనేది ప్రభుత్వ ఉద్దేశం. అయితే, అక్కడున్న పరిస్థితులు గమనించినట్లయితే ఇది కేవలం కాంట్రాక్టర్ల కోసమే ఏర్పాటు చేశారా అని అనుకోవాల్సి వస్తోంది. జలమణి యంత్రాలలో ఎన్ని పనిచేస్తున్నాయి? ఎన్ని పనిచేయడంలేదు. పనిచేయని వాటికి గ్యారెంటీ ఏమైనా ఉందా? గ్యారెంటీ ఉంటే రీప్లేస్ చేసే అవకాశమేదైనా ఉందా? అనే విషయాన్ని తెలియజేయమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి.శమంతకమణి : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో భూగర్భజలాలు చాలావరకూ తగ్గిపోయాయి కాబట్టి ఎక్కడ బోరు వేసినా అవి ఫెయిల్ అవుతున్నాయి. కనుక మా అనంతపురం జిల్లాలోని పాఠశాలలకు సత్యసాయి నీటి పథకంద్వారా నీరు అందజేస్తే సులభంగాను, శాశ్వతంగాను ఉంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, ఈ పాఠశాలలలో ఈ మంచినీటి పథకానికి సంబంధించి శాసనమండలి సభ్యులుగా సిడిపి ఫండ్స్ నుంచి కొన్ని నిధులు కేటాయించడం జరిగింది. అయితే 2013-14 సంవత్సరం మూడు, నాలుగు క్వార్టర్‌కు సంబంధించిన నిధులు రిలీజ్ కాలేదు. ఈరోజు ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి వీలైనంత త్వరలో ఆ నిధులను కేటాయించే విధంగా చూడాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుబ్రహ్మణ్యం గారు, లక్ష్మణరావుగారు, పుల్లయ్య గారు, శమంతకమణిగారు, రుద్రరాజు పద్మరాజుగారు మాట్లాడారు. ఈ జలమణి కార్యక్రమాన్ని 2008-09 సంవత్సరంలో ప్రారంభించారు. ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ఈ కార్యక్రమం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలలలో చదువుకుంటున్న పిల్లలకు పరిశుభ్రమైన నీరు అందించాలనే

ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి నిధులు మంజూరు చేయడం జరిగింది. వారి ఆదేశం ప్రకారం మన రాష్ట్రంలోని 5689 పాఠశాలలలో ఈ కార్యక్రమం అమలు చేయాలని ఆరోజు ఆ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఫేజ్-1, ఫేజ్-2గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఫేజ్-1లో 2040 పాఠశాలలకు, ఫేజ్-2లో 3649 పాఠశాలలకు ఈ పథకాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతో బ్లాంక్‌గా ఒక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

ఉ 10.50

అయితే అధ్యక్ష, ఈ త్రాగునీటి శుద్ధి పరికరం ఏదైతే ఉందో దాని ఖరీదు రూ. 20,000. అదికూడా కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించడం జరిగింది. మొదటి దశలో మొత్తం 2,220 శుద్ధి పరికరాలను ఏర్పాటు చేయడం కోసం రూ.194.31 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. దీనిలో ఒప్పందం ప్రకారంగా పాఠశాలల్లో పరికరాలను అమర్చిన వెంటనే కంపెనీ వారు రూ. 10,000 చెల్లించవలసిన అవసరం ఉంది. తరువాత 5 సంవత్సరాలపాటు పనిచేసేట్లు చూడవలసిన బాధ్యత కూడా కంపెనీ వారిదే. అయితే మిగిలిన రూ. 10,000 సంవత్సరానికి రెండువేలు చెల్లించేవిధంగా అగ్రిమెంటులో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఈ 5 సంవ్సరాలలో ఆకంపెనీవాళ్లు అసలు కనపడలేదు. దానికి కారణం ఏమిటంటే ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యంతో కంపెనీవాళ్లతో టచ్‌లో లేరు, పరికరాలు పాడైపోతే వాటిని బాగుచేయడానికి ఎవ్వరూ రాలేదు. అయితే శ్రీ శ్రీనివాసులునాయుడు గారు ప్రశ్న వేసిన వెంటనే ఈ విషయం నాదృష్టికి వచ్చింది. పదిరోజుల క్రితమే ఈ విషయం గురించి విచారణ జరిపించాను. మొత్తం 6కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నాము. శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్టణం, తూర్పుగోదావరి, చిత్తూరులను అమరా అప్లైడ్స్ అని తమిళనాడువాళ్లకు ఇవ్వడం జరిగింది. పశ్చిమగోదావరి,కృష్ణా,ప్రకాశం,నెల్లూరు డక్కన్ పవర్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు వారికి ఇవ్వడం జరిగింది. గుంటూరు జిల్లా సత్యసాయి వాటర్‌పైప్స్ అనంతపురం వారికి అప్పగించడం జరిగింది. అదేవిధంగా కర్నూలు, కడప,అనంతపూర్ ఈ విధంగా ఆరు కంపెనీలకు అప్పగించడం జరిగింది. ఈ ఆరు కంపెనీలు కూడా రెస్పాన్స్ ఇవ్వకపోతే ఆ కంపెనీలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. నోటీసులకు కంపెనీవాళ్లు ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. అందుకని వాళ్లకు సంబంధించిన డిపాజిట్స్ మావద్ద ఎంతైతే ఉందో ఆ మొత్తాన్ని నిలిపివేయడం జరిగింది. మొత్తం రూ. 2.46 కోట్లు డిపాజిట్ నిధులు ఉన్నాయి. అయితే మొత్తం ఎన్ని పనిచేస్తున్నాయి,ఎన్ని పనిచేయడం లేదు అని గౌరవసభ్యులు అడిగారు. మొత్తం 2,220లో పనిచేయనివి 1,262. మావద్ద ఉన్న డిపాజిట్స్ రెండు కోట్లతో పనిచేయనివాటిని బాగుచేయించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే వీటిని బాగుచేయించవలసిన బాధ్యత ప్రధానోపాధ్యాయుడిది కాదు, అక్కడ పాఠశాల యాజమాన్య కమిటీ ఉంటుంది,వారికి ఈ బాధ్యత అప్పగించి అవి సక్రమంగా పనిచేసే విధంగా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదని మీద్వారా తెలియజేస్తున్నాను.

## జమ్మలమడుగు వద్ద టెక్స్‌టైల్ పార్కు

ప్రశ్న నెం. 7499 (57)

సర్వ శ్రీ సి. నారాయణ రెడ్డి, డా. బచ్చల పుల్లయ్య, ఎం.ఎల్.సి.లు.

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కడప జిల్లా, జమ్మలమడుగులో 2005 వ సంవత్సరంలో టెక్స్‌టైల్ పార్కుకు భూమిని కేటాయించిన విషయం వాస్తవమేనా?

ఆ) టెక్స్‌టైల్ పార్కు కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రిగారి తరపున ఆర్థికశాఖామంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి (స్థానిక సంస్థలు, వై.యస్.ఆర్.కడప): అధ్యక్షా, ఈ ప్రశ్న అడగడంలో చిన్న పొరపాటు జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో రెండు మైలవరాలు ఉన్నాయి. జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరంవద్దగల టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు గురించి అడిగి ఉండాల్సింది. మైలవరం అంటే కృష్ణాజిల్లా వద్దగల మైలవరం అనుకుంటారని, జమ్మలమడుగు వద్ద అని అడిగాము, కానీ సమాధానం ఈ విధంగా వస్తుందని ఊహించలేదు. దయచేసి మంత్రిగారు ఇప్పుడు సమాచారం లేకపోతే తరువాతైనా తెలపాలని కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : జమ్మలమడుగు బదులు ఏం పెట్టమన్నారు?

శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి : జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం వద్ద టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు గురించి.

శ్రీ యనమల రామకృష్ణుడు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, కొంత సమాచారం ఉంది. దానిని గౌరవ సభ్యులకు ఇస్తాను. కడప జిల్లా జమ్మలమడుగు నుండి 5కిలోమీటర్ల దూరంలో గల మైలవరం వద్ద టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు మంజూరు చేయబడింది. దానికి బడ్జెట్ కూడా రూ.7.38 కోట్లు పైచిలుకు పెట్టారు. దానిలో రూ.3.85 కోట్లు విడుదల చేశారు. దానిలో ఖర్చుమాత్రం రూ.3.14కోట్లు అయ్యింది. దీని గురించి కొంత సమాచారం మాత్రమే మావద్ద ఉంది. దానిని పూర్తి చేయవలసిన అవసరం కూడా ప్రభుత్వం మీదే ఉంది. దీనికి కావలస్సిన రిక్వైర్‌మెంట్స్ ఏమైనా ఉంటే దానిని పరిశీలించి గౌరవసభ్యులతో కూడా మాట్లాడి, వారికి కావాల్సిన సమాచారం పంపిస్తాము. దాని గురించి ఇంకేమైనా ఉన్నప్పటికీ పరిశీలిస్తాము.

MR. CHAIRMAN : Pullaiah Garu, Please put your supplementary.

డా. బచల పుల్లయ్య : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే కడప జిల్లాలోనే జమ్మలమడుగు ప్రాంతమే కాకుండా, ప్రొద్దుటూరు ప్రాంతం ప్రక్కనే పార్కు అనేటటువంటిదానిని దాదాపుగా 2006 -2007 సంవత్సరంలోనే అక్కడ స్థలాన్ని కేటాయించడం జరిగింది, అయితే ఇప్పటికీ కూడా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకుండా, అలాగే ఉన్న మాట వాస్తవం. దాని గురించి ఏమైనా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే ఉద్దేశం ఏమైనా ఉందా అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ మైలవరం ప్రాజెక్టుకు సంబంధించినంత వరకు 62 ఎకరాల 18సెంట్లు కేటాయించడం జరిగింది. దానికి సంబంధించినంత వరకు, expenditure, land cost details ఇచ్చాము. గౌరవసభ్యులకు కావాలంటే దీనికి సంబంధించిన సమాచారం ఉంది, వారు separate question వేస్తే దానికి కూడా చెబుతాము.

శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి : మైలవరం వద్ద గల టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం విషయంలో పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చినా కూడా, అక్కడ ఉండే అసిస్టెంట్ డైరెక్టర్ ఇంతవరకు స్థలం మంజూరు కాలేదని చెబుతున్నారు. ప్రభుత్వం స్థలం ముంజూరు చేస్తే, టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి మావద్ద నిధులున్నాయి, మేం రెవెన్యూ డిపార్టుమెంటుకు డబ్బులు కడితే, పారిశ్రామిక వేత్తలకు రిజిస్ట్రేషన్ చేస్తామని వాళ్లు చెప్పారు. కాబట్టి ఆ పార్కు ఉద్దేశం కార్మికులకు ఉపాధి కల్పించడం కాబట్టి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. బచల పుల్లయ్య : అధ్యక్షా, మైలవరం దగ్గర ఏర్పాటు చేసినటువంటి ఈ స్థలంలో దాదాపుగా ఆ కమ్యునిటీకి సంబంధించిన వాళ్లు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు ప్రాంతాలలో ఎక్కువ మంది నిమగ్నమై ఉన్నారన్న మాట వాస్తవం. ఇప్పటికైనా వారి అభివృద్ధి కార్యక్రమాలలో ఒక Assistant Development Officer ఉన్న ఒక కార్యాలయాన్ని జమ్మలమడుగు వద్ద ఏర్పాటు చేసి, అక్కడ కార్యక్రమాలను చేపట్టవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది పరిశీలిస్తాము, ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తయ్యేలా చూస్తాము.

## ప్రభుత్వ బిల్లులు – చర్చ

MR. CHAIRMAN : It is already 11-00 a.m. Question Hour is completed. Today, there is a heavy Agenda. There are four Bills, we have to take up four Bills and complete it.

SRI YANAMALA RAMAKRISHNUDU: Appropriation Bill ను అసెంబ్లీలో పాస్ అయిన తరువాత వస్తాం అధ్యక్ష.

MR. CHAIRMAN : So, we will take up Bills.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, Salaries and payments కు సంబంధించి ఒక బిల్లు ఉంది. తమరు అనుమతిస్తే ఈ బిల్లు పాస్ అయితే Appropriation Bill కు వెళ్లాలి.

MR. CHAIRMAN : Okay.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ బిల్లు ఇదేరోజు మూవ్ చేయడానికి, consideritaion చేయడానికి, పాస్ చేయడానికి అనుమతి ఇవ్వాలి.

**GOVERNMENT BILLS**

**L.A.BILL NO. 7 OF 2014**

SRI YANAMALA RAMAKRISHNUDU: (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2014.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2014.”

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

SRI YANAMALA RAMAKRISHNUDU: (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2014” be taken into consideration.”

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2014” be taken into consideration.”

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 4,  Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

ఉ.11.00

MR.CHAIRMAN: By what time we can take-up the Appropriation Bill?

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు అసెంబ్లీలో పాసయ్యాక ఇక్కడికి వస్తుంది.

MR.CHAIRMAN: Now, we will go with the Government Bills.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, శాలరీస్ అండ్ పేమెంట్స్‌కు సంబంధించినంత వరకు ఒక బిల్లుంది. తమరు పర్మిట్ చేస్తే, ఆ బిల్లు పాస్ చేసుకుందాము. శాసన సభలో అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి నేను అక్కడకు వెళ్లాలి. అక్కడ డిస్కషన్ మొదలౌతుంది.

MR.CHAIRMAN: With the consent of the House, I think we can take up that Bill, because he has to go to other House for Appropriation Bill. శాసన సభలో పాసైన తరువాత, బిల్స్‌ని ఇక్కడకి తీసుకొస్తారు. So that, we can give relief here. Now, you can proceed.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఇది సభకు చివరి రోజు. అందుచేత, తమరు ఎగ్జంప్షన్‌తోబాటు, పర్మిషన్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. బిల్స్ మూవ్ చేయడం, కన్సిడర్ చేయడం, పాస్ చేయడం ఇవన్నీ ఒకే రోజు జరగాలి.  జనరల్‌గా అసెంబ్లీలో పాసైన బిల్లు ‘ As passed by the Assembly ’ అని ఇక్కడకు వస్తుంది. దీంట్లో కొద్దిగా మిస్టేక్స్ ఉన్నాయి. ఎందుచేతనంటే, రూ.75,000 అని ఉన్న దగ్గర, రూ.1,00,000 అని రావాలి. కొన్నిచోట్ల మా అధికారులు కరెక్టు చేశారు. మిగతాచోట్ల కూడా రూ.75,000 అని ఉన్న దగ్గర, రూ.1,00,000 అని కరెక్టు కావాలి. ఫైనాన్షియల్ మెమోరాండంలో కూడా అదే విధంగా ఉంది. అది కూడా సరిచేయాలి. Total amount to be committed by the Government అనేది కూడా రావాలి. ఏది ఏమైనప్పటికీ, అసెంబ్లీలో ఏదైతే పాస్ చేశారో, ఆ విధంగానే ఇక్కడికి వచ్చింది కాబట్టి, ఇక్కడ కూడా ఈ బిల్లును పాస్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2014” be passed.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2014” be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఇది శాలరీస్ పెంచడం కాదు, పెన్షన్ కూడా పెంచడం కాదు. బహుశా ఈ విషయం సభ్యులకు తెలుసునని నేను చెప్పలేదు. రాష్ట్ర విభజనానంతరం కొన్నిచోట్ల ఇళ్లు సరిపోలేదు. క్యాబినెట్ ర్యాంకు ఉన్న వాళ్లకు గాని, జడ్జ్‌లకు గానీ, ఆఫీసర్లకు గానీ అకామడేషన్ సరిపోలేదు. కాబట్టి, ఒకవేళ వాళ్లు ప్రైవేటు హౌసెస్‌లో ఉండాలనుకున్నా, సొంత ఇంటిలో ఉన్నా లక్ష రూపాయలివ్వాలని నిర్ణయించాము. ఇది జీతం కాదు. ఒకవేళ ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు సంబంధించిన జీతాల విషయం మా దృష్టికి వస్తే, అప్పుడు దాని గురించి ఆలోచిస్తాము.

డా.ఎం.గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు)ః మరి రాష్ట్రం చాలా ఇబ్బందుల్లో ఉందని చెబుతున్నారు కదా.

శ్రీ యనమల రామకృష్ణుడుః ఇబ్బందుల్లో ఉన్నాం కదా అని మంత్రులను రోడ్ల మీద ఉండమనడం కరెక్టు కాదు. వాళ్లకు కూడా అకామడేషన్ ఉండాలి. అసెంబ్లీ కంటే ఈ హాలు కూర్చోవడానికి బాగుందని అందరం అనుకుంటున్నాము. అంతమాత్రం చేత, హాలు లేకపోతే బయట కూర్చోమని చెప్పడానికి ఎట్లా కుదురుతుంది? నివాస గృహానికి సంబంధించిన ఇష్యూ ఇది. శాలరీస్ విషయం కాదు. దానికి సంబంధించి ఎమినిటీస్ కమిటీ ఉంటుంది. వాళ్లు కూర్చుని ఏదన్నా రికమెండ్ చేస్తే, గవర్నమెంట్ ట్రెజరీ పర్మిట్ చేస్తే అప్పుడు చూద్దాము.

MR. CHAIRMAN: Now tea-break for 15 minutes.

(Then the House adjourned at 11.03 a.m. for 15 Minutes Tea-Break)

---

ఉ.11.50

( తేనీటి విరామానంతరం సభ ఉ.గం.11.50 ని.లకు ప్రారంభమైనది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

- - -

MR. CHIARMAN :Now, I will take up Item No.II. All the papers are deemed to have been laid on the Table of the House.

## PAPERS LAID ON THE TABLE

1. A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India on Revenue Sector (Report No.4 of 2014) for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India on General and Social Sector pertaining to the Government of Andhra Pradesh for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India (Local Bodies) for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

5. A copy of the Report of the Comptroller and Auditor General of India (Public Sector Undertakings) for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

6. A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) on Functioning of Directorate of Mines and Geology for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

7. A copy of the Report of the Comptroller and Auditor General of India (Economic Sector) for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

8. A copy in each of the Notifications issued in G.O.Ms.Nos.402, 410, 542, 357, 397, 264, 265, 267 and 274, Revenue (Excise-II) Department, dated 25th & 27th June & 25th August, 2012, 22nd June & 1st July, 2013, 22nd, 24th June & 21st July, 2014, as required under Section 72(4) of the Andhra Pradesh Excise Act, 1968.

9. A copy of the Notification issued in G.O.Ms.No.273, Revenue (Excise-II) Department, dated 21st July, 2014, as required under Section 33(2) of the Andhra Pradesh Prohibition Act, 1995.

Now, presentation of Petition.

# అర్జీల సమర్పణ

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు ఒక అర్జీని నాకు ఇచ్చారు. దానిని సభ ద్వారా మీకు సబ్మిట్ చేస్తున్నాను.

అధ్యక్షా, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో ఉన్న హాస్టళ్లలో దాదాపు 3వేల పైగా ఉంటున్న విద్యార్థులు నీటి కొరత వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. అది చాలా తీవ్రమైన కొరత అది. ఎంత కొరత అంటే.. విద్యా సంవత్సరమే వర్షాలను బట్టి ప్రారంభమవుతుంది. వర్షాలు వస్తేనే విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది. లేకపోతే లేదు. అక్కడ వాళ్లు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించడం కోసం ఆర్‌డబ్ల్యుయస్ అధికారులు, జిల్లా కలెక్టర్ అనేక ప్రతిపాదనలు చేసినా అవి ఏవీ అమలు కావడం లేదు. అక్కడున్న నీటి కొరతను తీర్చి, అక్కడ విద్యా సంవత్సరాన్ని సేవ్ చేయడానికి పరిష్కారాల కోసమని ఈ పిటీషన్‌ను మీకు సమర్పిస్తున్నాను.

(అర్జీని గౌరవ ఛైర్మన్‌కి సమర్పించారు.)

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ ః అధ్యక్షా, తమ ద్వారా గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అరకు వాలీలో ఒక సబ్బుల ఫ్యాక్టరీ నడుస్తోంది. అక్కడ పనిచేస్తున్న వర్కర్లు ఇచ్చిన పిటీషన్‌ను సభ ద్వారా మీకు సమర్పిస్తున్నాను. పిటీషన్‌కు సంబంధించి క్లుప్తంగా వివరిస్తాను.

అధ్యక్షా, గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ విజయనగరంలో ఒకటి, అరకు వాలీలో ఒకటి రెండు సబ్బు తయారీ యూనిట్లను పెట్టారు. 9 రకాల మూలికలతో ఆ సబ్బులు తయారవుతాయి. వాటికి మంచి మార్కెట్ ఉంది. ఈమధ్య ఇంటర్నేషనల్ మార్కెట్ కూడా దానికి వచ్చింది. ఒక్కొక్క యూనిట్‌కు రోజుకు మిగిలే లాభం దాదాపు రూ.40 వేలకు పైగా ఉంది. కాని వర్కర్లకు మాత్రం సబ్బుకు 35 పైసలు చొప్పున వారికి రోజుకు రూ.40లు కూడా గిట్టుబాటు కావడం లేదు. గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ గిరిజనులను empower చేయడం కోసం పెట్టినటువంటిది. కాని, గిరిజనులను exploit చేసి లాభాలు తీసుకునేటటువంటి ఒక ప్రైవేటు వ్యాపార సంస్థకన్నా అన్యాయంగా జిసిసి వ్యవహరిస్తోంది. అక్కడ పనిచేస్తున్న కార్మికులందరూ ఆందోళనలో ఉన్నారు. తమరు జోక్యం చేసుకుంటే న్యాయం జరుగుతుందనే ఆశతో తమకు ఈ పిటీషన్‌ను సమర్పిస్తున్నాను. దీని మీద తగు చర్యలు తీసుకొనేలా ఆదేశించాలని కోరుతున్నాను.

(అర్జీని గౌరవ ఛైర్మన్‌కి సమర్పించారు.)

MR. CHAIRMAN ః Now, I will take up Bills.

## ప్రభుత్వ బిల్లులపై చర్చ కొనసాగింపు

**L.A.Bill No.4 of 2014**.

SRI N. CHINARAJAPPA : (DEPUTY CHIEF MINISTER ): Chairman Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Police (Reforms) Bill, 2014."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Police (Reforms) Bill, 2014."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

SRI R. REDDAPPA REDDY (NOMINATED): Chairman Sir, in this case, Prakasham Vs. Supreme Court of India has made several suggestions for insulating the functioning of the Police Department from political leadership and also increasing the efficiency of the functioning of the Department, not only in respect of the D.G.P but also in other ranks. We will welcome it and the Hon'ble Supreme Court directions should make it into a Law. Apart from that, the other recommendations of the Hon'ble Supreme Court should also be made into a Law. Therefore, the functioning of the Department will be improved drastically.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి salient features ను చెప్పమని చెప్పండి. features చెబితే మాకు ఒక క్లారిటీ వస్తుంది. జనరల్‌గా మంత్రి గారు ఒక బిల్లును మూవ్ చేసినప్పుడు salient featurersను ఒకసారి చదివితే అందరికి అవగాహన ఉంటుంది.

శ్రీ ఎన్. చినరాజప్ప ః అధ్యక్షా, salient features గురించి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. దాని కోసమే ఛైర్మన్ గారిని అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతుంటే ఈ లోపుగానే రెడ్డప్ప రెడ్డి గారు మాట్లాడడం జరిగింది.

అధ్యక్షా, 144 వ రాజ్యాంగ ఆర్టికల్ ద్వారా సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా ఈ బిల్లును తీసుకురావడం జరిగింది.

పోలీసు డైరెక్టరు జనరల్ (డిజిపి) ఎంపిక, కనీస పదవీ కాలావధి ః

పోలీసు దళానికి నేతృత్వం వహించడానికి దీర్ఘకాలిక సర్వీసు, ఉత్తమమైన రికార్డు మరియు అత్యధిక అనుభవం ప్రాతిపదికపై పోలీసు డైరెక్టరు జనరలు పదవి నిమిత్తం యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ తయారు చేసిన ముగ్గురు అత్యంత సీనియరు పోలీసు అధికారుల జాబితా

నుండి రాష్ట్ర ప్రభుత్వం ఒకరిని ఎంపిక చేస్తుంది. ఇలా నియమించిన వారు వారి పదవీ విరమణతో సంబంధం లేకుండా కనీసం రెండు సంవత్సరాలు ఆ పదవిలో ఉంటారు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. బిల్లులో ఉద్దేశాలు, కారణాలు అనే దానిలో గౌరవ సర్వోన్నతన్యాయస్థానం ఎటువంటి సమగ్ర సమీక్ష చేయలేదన్న విషయాన్ని పరిశీలిస్తూ వాటికి సంబంధించిన వివిధ నివేదికలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని ఆదేశాలను జారీ చేసిందని అన్నారు. ఆ ఆదేశాలు ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఆ ఆదేశాలు ఈ చట్టానికి అనుగుణంగా ఉందో, లేదో తెలియాలంటే ఆ ఆదేశాలు కూడా మాకు తెలియాలి కాబట్టి వాటిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చినరాజప్ప : అధ్యక్షా, సుప్రీంకోర్టు రాజ్యాంగలోని 144 ఆర్టికల్ ప్రకారం కొన్ని అదేశాలను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. వాటిల్లో ముఖ్యంగా పోలీసు శాఖకు సంబంధించి ఎస్ఐ గాని, సిఐ కాని, డిఎస్పీ కాని అలాగే ఉన్నత పదవులన్నీ దీనిలోకి రావాలని చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం 2013వ సంవత్సరంలో క్రింది స్థాయి ఉద్యోగులకు సంబంధించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. డిజిపి స్థాయి పోస్టుకు చట్ట సభలలో అనుమతి తీసుకోవలసి ఉంటుంది కాబట్టి డిజీపీ పోస్టు గురించి చట్ట సభలలో పెట్టడం జరిగింది. అధ్యక్షా, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా సభను కోరుతున్నాను.

SRI N. CHINARAJAPPA : (DEPUTY CHIEF MINISTER ): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Police (Reforms) Bill, 2014" be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Police (Reforms) Bill, 2014" be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:</u>**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI N. CHINARAJAPPA : (DEPUTY CHIEF MINISTER ): Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Police (Reforms) Bill, 2014” be passed.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Police (Reforms) Bill, 2014” be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was passed.

మ.12.00

**L.A.BILL NO.6 OF 2014**

MR. CHAIRMAN: I request the Hon'ble Minister for Endowments to move the Motion for taking into consideration "The A.P. Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014 (L.A.Bill No.6 of 2014)".

DR. P. NARAYANA: Chairman Sir, on behalf of the Hon'ble Minister for Endowments, I beg to move that:

"The A.P. Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014 (L.A.Bill No.6 of 2014)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the Minister may explain the salient features of the Bills.

డా. పి. నారాయణ : 1987 యొక్క 15(1) , 15(2) మరియు 96 వ పరిచ్ఛేదములను అనుసరించి, రూ.1కోటి రూపాయలు అంతకు పైబడి ఆదాయం ఉన్న దేవాలయాల ట్రస్టులకు 10 మంది సభ్యులున్నారు. అలాగే, రూ.25 లక్షల నుండి రూ.1 కోటి ఆదాయం ఉన్న దేవాలయాల్లో కూడా 10 మంది ట్రస్టీలున్నారు. అదే విధంగా, రూ.2లక్షల నుండి రూ.25లక్షల వరకు ఆదాయమున్న దేవాలయాల్లో 6 గురు ట్రస్టీలున్నారు. రూ.2లక్షల లోపు ఆదాయమున్న దేవాలయాల్లో 4గురు ట్రస్టీలున్నారు. టిటిడిలో 15 మంది సభ్యులున్నారు. దీనికి కొన్ని సవరణలు చేయడమైంది. సవరించిన ప్రకారం రూ.20కోట్లకు పైగా ఆదాయమున్న దేవాలయాల ట్రస్టుల్లో 15 మంది సభ్యులను, రూ.5కోట్ల నుండి రూ.20కోట్ల వరకు ఆదాయమున్న దేవాలయాల్లో 11 మంది సభ్యులను, రూ.1కోటి నుండి రూ.5కోట్ల వరకు ఆదాయమున్న దేవాలయాలలో 9 మంది సభ్యులను, రూ.25లక్షల నుండి రూ.1కోటి వరకు ఆదాయం ఉండే దేవాలయాలలో 9 మంది సభ్యులను, రూ.2లక్షల నుండి రూ.25.00 లక్షల వరకు ఆదాయమున్న దేవాలయాలలో 7 మంది సభ్యులను, రూ.2లక్షల కంటే తక్కువ ఆదాయమున్న దేవాలయాలలో 5 మంది సభ్యులను, టిటిడి బోర్డులో 19 మంది సభ్యులుండే విధంగా చేయడమైంది.

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, దేవాదాయశాఖలో నాకు కొంత అనుభవం ఉంది కాబట్టి interfere అవుతున్నాను. ఇది ఏ ఒక్క ప్రభుత్వానికి సంబంధించింది కాదు. అన్ని ప్రభుత్వాలు ఫాలో అవుతున్నాయి. వీలైనంతవరకు దేవాలయాల్లో రాజకీయ జోక్యాన్ని అరికట్టాల్సిన అవసరముంది. మరల గత ప్రభుత్వాలు చేశాయని అనవద్దు. గత ప్రభుత్వాలు

కూడా చేశాయి. ఇప్పుడు ఆ దండకం వద్దు. మా అదృష్టమో, ఏమో కాని ప్రతి ఒక్కటి నారాయణ గారి పైననే డైరెక్ట్ చేస్తున్నాము. ఈ బిల్లు అంత అర్జెంట్ కాదు కాబట్టి దీనిని తరువాత అయినా పెట్టవచ్చు. ఇప్పుడు దేవాదాయశాఖ మంత్రి గారు ఫారిన్ టూర్‌లో ఉండడంతో నారాయణ గారు బిల్లును ప్రవేశపెట్టారు కాబట్టి దీనికి మేము అభ్యంతరం పెట్టడం లేదు.

అధ్యక్షా, ధార్మిక పరిషత్తు కమిటీని గత ప్రభుత్వం ఈ సంవత్సరం ఫిబ్రవరిలో వేసింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ కమిటీని రద్దు చేసింది. దీనితోపాటు, అన్ని దేవాలయ కమిటీలను రద్దు చేసింది. వీలైనంతమేరకు దేవాలయాలలో రాజకీయ ప్రమేయాన్ని తగ్గించాలని నేను మాత్రం చిత్తశుద్ధితో ప్రయత్నం చేశాను. దేవాలయాల ట్రస్ట్‌ల్లో ఎవరిని సభ్యులుగా నియమిస్తే బాగుంటుందనే దాని పైన వాళ్ల antecedentsను దేవాదాయ శాఖ తరఫున జిల్లాకు ఇన్‌ఛార్జ్‌గా ఉండే అసిస్టెంట్ కమీషనర్ వెరిఫై చేసి నివేదిక ఇచ్చిన తరువాతనే అప్రూవ్ చేసే ప్రాక్టీస్ గతంలో ఉండేది. కాని, దానికి నేను ఏమి చేశానంటే.. జిల్లా రెవెన్యూ అధికారిని ఛైర్మన్‌గా, ఆర్డీఓ, డీఎస్పీ, దేవాదాయ శాఖ డెప్యూటీ కమీషనర్ ముగ్గురు మెంబర్లుగా ఉండే విధంగా ఒక కమిటీని వేయడం జరిగింది. వీరంతా కలసి వెరిఫై చేసి ఆ credentialsతో సర్టిఫై చేస్తేనే వాళ్లను తీసుకోవాలి. అంటే అతను నీతివంతుడా, కాదా? దేవుడంటే భక్తి ఉండే వాడేనా? లేకపోతే ఇతరత్రా ఏమైనా దురలవాట్లు ఉన్నాయా అనే వాటిని వెరిఫై చేసి నివేదికలను పంపించమని డిఆర్ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జీ.ఓ జారీ చేసిన తరువాత దురదృష్టం కొద్దీ రెవెన్యూ శాఖ వారు ఈ డిపార్ట్‌మెంట్ వర్క్‌కు అంత ఇంపార్టెన్స్ ఇవ్వకపోవడంతో ఆరు నెలలు కాదు, 10 నెలలకు కూడా వెరిఫికేషన్ చేయకపోవడంతో కమిటీలను వేయాలని బాగా ఒత్తిడి రావడంతో దానిని అబయెన్స్‌లో పెట్టడం జరిగింది. ఇప్పుడు ఆ జీ.ఓను రెస్టోర్ చేయమని కోరుతున్నాను. అసలు, టిటిడి బోర్డులో 19 మంది మెంబర్లు ఎందుకు? వీలైనంతవరకు మెంబర్ల సంఖ్యను తగ్గించండి. నీతివంతమైన వాళ్లు ముగ్గురు, నలుగురు సభ్యులుంటే చాలు. మీరు ఇప్పుడు రూ.2లక్షల లోపు ఆదాయమున్న దేవాలయాలకు కూడా 5 మంది సభ్యులను వేస్తున్నారు. ముగ్గురే నేను ఎక్కువ అని అనుకున్నాను. రూ.2లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలన్నింటిని డిపార్ట్‌మెంట్ కంట్రోల్ నుండి తప్పించి అర్చకులకే ఇద్దామని ప్రతిపాదనలు పెట్టాం. కొన్ని కారణాల వల్ల అవన్నీ మెటీరియర్‌లైజ్ కాలేకపోయాయి. నేను దేవాదాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నేను అనుకున్నవన్నీ అమలు చేయలేకపోయాను. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చిన్న, చిన్న దేవాలయాలు నడిచేటటువంటి పరిస్థితి ఉంటుంది. అటువంటి వాటికి ముగ్గురు సభ్యులుంటేనే ఖర్చుతో కూడిన పని అనుకుంటుంటే.. మీరు 5 మంది సభ్యులను పెట్టారు. దయచేసి, 5 గురు అనేది తీసివేసి, రూ.2లక్షల లోపు ఆదాయమున్న దేవాలయాలను అర్చకులకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. గ్రామ పెద్దల కంట్రోల్లో ఆ దేవాలయాలు బాగా నడుస్తాయి. దేవాలయాల కమిటీలలో జరిగే అరాచకాలు అన్నీ, ఇన్నీ కాదు. నేను అనుభవంతో చెపుతున్నాను. అది ఒక వలయం. ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 200 కిలోమీటర్లలో ఉండే 20-25 దేవాలయాలన్నింటిని కంట్రోల్‌లో చేస్తాడు. ఇది ఎంత ఘోరమంటే.. 11 సంవత్సరాలపాటు తెల్లవారు జామున.4.00 గంటలకు లేచి వేదాలు చదివి, ఆగమ శాస్త్రం చదివి, ఆగమ శాస్త్ర పండితులుగా పేరొందిన Vedic scholars ఆ దేవాలయాల్లో ఉంటే, ఇక్కడ నుండి ఆయన కంట్రోల్ చేస్తాడు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్కూల్ ఫైనల్ కూడా చదివి ఉండడు. స్వామీ హారతి, స్వామీ ఇంకొకటని అంటూ పూజార్లను కంట్రోల్ చేస్తాడు. అంటే, అర్చన కూడా సరిగా చేసే విధి లేకుండా పూజార్లను డైవర్ట్ చేసే వాతావరణం ఉంది కాబట్టి దేవాలయాలను దయచేసి

వీలైనంతమేరకు మన కంట్రోల్ నుండి తప్పించండి. ఇప్పుడు ఈ ప్రభుత్వం చేసిన పని ఏమిటి? మేము ఏదో పాపాత్ములను వేసినట్లు, వారు చాలా పుణ్యాత్ములను వేస్తున్నట్లు మేము వేసిన కమిటీలన్నింటిని రద్దు చేశారు. Don't try to make it a political rehabilitation centre. కావాలంటే పార్టీ నాయకులను, సభ్యులను మరొక చోట accommodate చేయండి. వాళ్లకు వేరేచోట పదవులు ఇవ్వండి కాని దేవాలయాలలో మాత్రం ఇవద్దు. నేను దేవాదాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయంపై మా ప్రభుత్వంతో కొట్లాడాను. ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. ఇవి చాలా డేంజరస్ అమెండ్‌మెంట్స్ కాబట్టి avoid చేయండి.దేవాలయాల్లో అరాచకాలు ఎందుకు ఉన్నాయంటే.. దేవాలయంలో పని చేసే స్టాఫ్ అంతా వారి జీతాల కోసం Executive Officer మీదనే ఆధారపడతారు. అతను వీరందరిని కంట్రోల్ చేస్తాడు. దేవాలయాల్లో హుండీ ముందు హుండీ పెట్టిన సందర్భాలున్నాయి. ఈ హుండీ ప్రభుత్వానిది. ఈ హుండీ కమిటీది. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని వేల దేవాలయాలున్నాయి. ప్రతి ఒక్క దేవాలయాన్ని ప్రభుత్వం కంట్రోల్ చేయలేదు కాబట్టి సిస్టంను కంట్రోల్లో పెడితే బాగుంటుంది.

అధ్యక్షా, ధార్మిక పరిషత్తు విషయానికి వస్తే.. ధార్మిక పరిషత్తు ఎంత ఇంపార్టెంట్ కమిటీ అంటే దీనిని 1987 వ సంవత్సరంలో సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేస్తే వాళ్ల రికమండేషన్ మీద ఏర్పాటు చేసిన కమిటీ. ఈ కమిటీలో మఠాధిపతులు, వేదిక్ స్కాలర్స్, పదవీ విరమణ చేసిన ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లు, ప్రఖ్యాతి గాంచిన న్యాయ నిపుణులు మొదలైన వారు సభ్యులుగా ఉంటారు. దీనిలో పొలిటీషియన్స్ ఎవరూ ఉండరు. ప్రభుత్వానికి తెలియక ధార్మిక పరిషత్తును abolish చేసినట్లున్నది. పొలిటీషియన్స్‌ను వేసే కమిటీ కాదు ధార్మిక పరిషత్తు. ధార్మిక పరిషత్తుకు executive powers ఉన్నాయి. మఠాధిపతులను తీసి వేయాలన్నా, ఉంచాలన్నా, పూజారులను నియమించాలన్నా వారికి absolute powers ఉన్నాయి కాబట్టి దానిని ఎందుకు పొలిటికలైజ్ చేస్తారు?

ఉ.12.10

వీలైనంతవరకూ మంచి క్యారెక్టర్ ఉండే వాళ్లను సెలెక్ట్ చేసే మార్గం చూడండి. ఏదో కంఠశోష కొద్దీ మేము చెబుతూ ఉంటాము, తుడుచుకుపోదామనే పద్ధతి వద్దు. దయచేసి మా వైపు నుండి వచ్చే సలహాలను criticism తో కాదు, prudenceతో, అనుభవంతో చెబుతున్నాము. ఒక దేవాలయ కమిటీలో ఒక డోనర్ తప్పకుండా మెంబర్‌గా ఉంటారు. కురుక్షేత్ర యుద్ధం పూర్తయ్యాక శ్రీ కృష్ణుడు – ధర్మరాజును అంపశయ్య మీద ఉన్న భీష్ముడి వద్దకు తీసుకువెళ్లి, మూడు తరాల పాటు రాజ్యపాలన చేయించావు, నీ మనవడు ధర్మరాజు చక్రవర్తిగా రాజ్యపాలన చేయబోతున్నాడు కాబట్టి, ప్రజలను ఏ విధంగా పరిపాలించాలో చెప్పమని కోరతాడు. అప్పుడు భీష్ముడు, యుద్ధమెలా చేయాలి, సైనికులకు, ఉద్యోగులకు జీతాలు ఏ విధంగా ఇవ్వాలి, కరవు వస్తే ఎలా ఉండాలి వంటివన్నీ చెబుతూ, నీ మంత్రులు నలుగురిలో ఒకరు నీకు no అని చెప్పేవాడిని తీసుకో అని ఒక సలహా చెబుతారు. ఇప్పుడు ఇక్కడ మన దగ్గర వచ్చే సరికి no అని చెప్పే స్థానంలో donor ఉంటాడు. దేవాలయానికి donor డబ్బు ఇచ్చి ఉంటాడు. కాబట్టి, నిధులు సద్వినియోగమవుతున్నాయా, దుర్వినియోగమవుతున్నాయా అనేది చూసి, కనీసం అతను dissent చెప్పడానికి అవకాశం ఉంటుంది. అటువంటప్పుడు ప్రభుత్వం అమెండ్‌మెంట్స్‌లో donor ను తీసివేస్తే ఎలా? దానివల్ల వచ్చే లాభమేమిటి? అంటే డోనర్‌కు దేవాలయ అడ్మినిస్ట్రేషన్‌లో హక్కు లేదు కానీ, పొలిటికల్ నామినీలకు మాత్రం హక్కు ఉంటుంది. కాబట్టి, దయచేసి ఈ

అమెండ్‌మెంట్స్ గురించి మరొక్కసారి ప్రభుత్వాన్ని ఆలోచించమని కోరుతున్నాను. దేవాలయాలను భక్తి పూర్వకంగా నడుపుదాము. దేవాలయమంటే భక్తి శ్రద్ధలతో ఉన్నవాళ్లం అందరం ఇక్కడ ఉన్నాము. టి.టి.డి. దేవస్థానం వంటి దాంట్లో నేను తప్పులు పట్టను. అక్కడ మంచి సిస్టమ్స్ ఉన్నాయి. వాటిని వేరే దేవాలయాలకు కూడా వర్తింపచేస్తే చాలా మంచిది. నేను ఇచ్చే ఈ సలహాను శ్రద్ధగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రజలకు ఎంత సంతృప్తికరంగా పరిపాలన అందిస్తారో దానివల్ల ఓట్లు వస్తాయి గానీ, ఇద్దరు, ముగ్గురు రాజకీయ వ్యక్తులను దేవాలయాలలో పెడితే ఓట్లు వస్తాయని అనుకోవడం పొరపాటు. మా ప్రభుత్వం దెబ్బతింది, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం దెబ్బ తినకూడదని చెబుతున్నాను. మంత్రి పదవులు చేసినవారు కూడా ఓడిపోయారు. కాబట్టి, ఇటువంటి practice వద్దు. కనీసం, దేవాలయాలనైనా స్పేర్ చేయండి. భక్తి శ్రద్ధలతో ఉన్నవాళ్లను ఉండనివ్వండి. డోనర్‌ను తీసివేస్తే, తప్పులు జరుగుతుంటే అడిగే వారు ఎవరుంటారు? ప్రస్తుతం కమిటీ మెంబర్లు చేసే పనేమిటంటే – టి.ఎ, ఇతర అలవెన్సులు, ఏదైనా ఫంక్షన్ వస్తే 5 రూములు కావాలి, 50 దర్శనం టికెట్లు కావాలి అనేటటువంటి గొడవలు జరుగుతున్నాయి. వీళ్ల వల్ల ఎటువంటి positive contribution లేకపోగా, negative contribution ఉంది. ఈ అమెండ్‌మెంట్స్ వెనక ఉన్న ఆలోచన అంతా అదేవిధంగా నాకు కనిపిస్తోంది. Don't try to politicalise the temples. దీనివల్ల ఉపయోగం ఏమీ లేదు. ఏదైనా ఉపయోగముంటే నేను తప్పకుండా చెబుతాను. దీని వల్ల నష్టమే జరుగుతుంది. మన వాళ్లను తృప్తి పరచడానికి దేవాలయంలో క్యారెక్టర్ లేని వాళ్లను వేస్తే, ఆ చుట్టుపక్కల ఉండే ప్రజలంతా వ్యతిరేకిస్తారు. పనికిమాలిన వెధవలను కమిటీలో వేశారని ప్రజలు అనుకుంటారు. కాబట్టి, అటువంటి ఆలోచన వద్దని, ఈ అమెండ్‌మెంట్స్‌ని re-consider చేయమని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : దేవాలయాల నిర్వహణకు సంబంధించి నేను మాట్లాడడం కొద్దిగా ఇబ్బందిగా ఉన్నప్పటికీ, దేవాలయాలలో అర్చకులుగా, పూజారులుగా ఉండేటటువంటి వారికి ఈ కమిటీలలో స్థానం కల్పించడం తోపాటు వారికి గ్రీన్ ఛానెల్ ద్వారా వేతనాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేసి, వారికున్న విశ్వాసాలను, ఆధ్యాత్మికతను, భక్తిని ప్రజలలో వ్యాప్తి చేసేందుకు ఈ చట్టాన్ని కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. ఈ ఆధ్యాత్మికత, భక్తి, దేవాలయాలు అనే పురాతన సాంప్రదాయాలను తత్త్వ శాస్త్రంలో ఒక భాగంగా మేము పరిగణిస్తాము. దేవాలయ నిర్వహణ అనే దానిలో భక్తి, విశ్వాసాలు కలిగి ఉండడమనేది ఒక కీలకమైన అర్హతగా పరిగణించడం సరి కాదని నా అభిప్రాయం. కాబట్టి, ప్రభుత్వం దీనిని పరిశీలించడంతోపాటుగా దేవాలయాల నిర్వహణను, కార్యక్రమాలను, పరిపాలనా విధి-విధానాలను చూడవలసిన ట్రస్టీలలో దేవునిపై విశ్వాసం ఉందా, లేదా అనేటువంటి దానిని మినహాయించాలని కోరుతున్నాను. ఆధ్యాత్మికత అనే తత్త్వాన్ని మతానికి, దేవుడికి, గుడికి లింక్ పెట్టాల్సినంత narrow విషయం కాదు. ఆధ్యాత్మికత అనేది చింతనలోనూ, ఆలోచనలోనూ, ultimate గా వెదికే ప్రత్యేకమైన శాస్త్రంగా కమ్యూనిస్టులమైన మేము భావిస్తాము. ఆ పరిశీలనలో, పరిశోధనలో వ్యక్తుల యొక్క విశ్వాసాలను పరిగణనలోకి తీసుకోకుండా, భక్తి కలిగినవాళ్లు ఉండాలని చట్టం చేయవద్దు. ఆధ్యాతికత, భక్తి అనేది వ్యాపారాత్మకమైపోతున్న ఈ దశలో ఆ ధోరణి నుండి కాపాడడానికి స్పష్టమైన విధానం కలిగి, ఆధ్యాత్మిక భావాల యెడల ఖచ్చితమైన అవగాహన కలిగినటువంటి వారిని పెట్టవలసిన అవసరం ఉంది. ఈ బిల్లులో ఉన్న వారి సంఖ్యను పెంచడంలో ఇవన్నీ ఏ విధంగా ఉపయోగపడతాయో గౌరవ మంత్రిగారు వివరించి ఈ బిల్లును పరిపుష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, దేవాలయాలలో ఆదాయాన్ని బట్టి వాటిని ప్రజలకు అందుబాటులో తీసుకురావడం కోసం ప్రభుత్వం ఈ కమిటీలను తీసుకురావడం జరిగింది. అయితే, ఈ కమిటీలు నామ మాత్రంగా కాకుండా, దేవాలయాలను అభివృద్ధి చేయడానికి, కమిటీ ఇచ్చే సూచనలను ప్రభుత్వం పట్టించుకునే దిశగా ఉంటేనే ఈ కమిటీలకు విలువ ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. దేవాలయాల అభివృద్ధికి కమిటీలు చేసే సూచనలను అమలు చేసేందుకు హైదరాబాదులోని ఎండోమెంట్ కమీషనరేట్‌లో ఒక సెల్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. దానితో ఈ కమిటీలను అనుసంధానం చేస్తూ, ఎప్పటికప్పుడు ప్రజల కోరికల మేరకు దేవాలయ అభివృద్ధి పనులు చేసేందుకు వీలుగా కమిటీల నియామకం ఉండాలని కోరుతున్నాను. విజయనగరం దగ్గర తగరపువలస లో పోలమాంబ దేవాలయంలో ముగ్గురు దేవతల ఉపాలయాలు ఉన్నాయి. ముగ్గురు దేవతల దగ్గర అక్కడ రామకృష్ణాచారి అని ఒక్కరే పూజారి ఉన్నారు. దీని వల్ల భక్తులకు అసౌకర్యం కలుగుతోంది. అర్చకుల జీతభత్యాలను ప్రత్యేకించి పట్టించుకోవాలి. అర్చకులు బాగా పూజలు చేసి, భక్తులు వస్తేనే ఏ దేవాలయమైనా అభివృద్ధి చెందుతుంది. భక్తుల సెంటిమెంట్‌లకు తగ్గట్లుగా అర్చకుల సంఖ్యకు సంబంధించి, జీతభత్యాల గురించి ప్రత్యేకించి శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. విజయనగరంలో పైడితల్లి అమ్మవారి దేవాలయం చాలా ప్రఖ్యాతి చెందినది. అక్కడ రెండు శాఖలకు సంబంధించి కొంత ఇబ్బంది ఉండేది. అందుకుని కమిటీ గతంలో సూచనలు చేసి, పైడితల్లి గుడి ఎదురుగా ఉన్న హెల్త్ సెంటరు పక్క బిల్డింగ్‌కు షిఫ్ట్ అయింది. ఖాళీ కాబడిన ఆ స్థలం ప్రస్తుతం మున్సిపల్ వాళ్ల ఆధ్వర్యంలో ఉన్నది. ఆ స్థలాన్ని గుడి వాళ్లకు ఇస్తే, అన్నదాన కార్యక్రమం నిర్వహించుకుంటామని లెటర్ పెట్టారు. ప్రభుత్వం కూడా రికమెండ్ చేసింది. అయితే, ఏ శాఖలో ఇబ్బంది వచ్చిందో తెలియదు కానీ, ఇంతవరకూ ఆ స్థలం ఎండోమెంట్స్‌కు బదలాయింపు జరగలేదు. ఇటువంటి చిన్న చిన్న విషయాల వల్ల దేవాలయ అభివృద్ధికి ఆటంకంగా ఉన్నది కాబట్టి, కమిటీలకు ప్రాధాన్యతనిచ్చి ఆ రకంగా ముందుకు వెళ్లవలసిందిగా ఈ బిల్లును సమర్థిస్తున్నాను. కమిటీ సభ్యులకు జీతభత్యాలు ఉండవు కాబట్టి, సేవా కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేస్తారు కాబట్టి మెంబర్ల విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుని భక్తులు, డోనర్లు, సభ్యులు కలిసి దేవాలయ అభివృద్ధికి కృషి చేసేటట్లుగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశ పెట్టిన బిల్లుపై కొన్ని సూచనలు చేయలనుకుంటున్నాను. దీనిలో నేను పెద్దగా వ్యతిరేకించను గానీ, వేరే పార్టీలతో అలయెన్స్ పెట్టుకున్న నేపథ్యంలో బి.జె.పి వారు కూడా ఖచ్చితంగా ఒక మెంబర్‌గా ఉండాలని నేను పేపర్లో చదివాను. ఆ సౌలభ్యం కూడా ఉందేమో అనుకుని చెబుతున్నాను.....

SRI C. RAMACHANDRAIAH: In this, we cannot expect a meaningful reply from the Minister as he is not acquainted with this subject. బిల్లుని హడావుడిగా పెట్టి పాస్ చేయవలసినంత అవసరం నాకేమీ కనిపించడం లేదు. మాకెందుకు సంతృప్తికరమైన సమాధానం వచ్చే పరిస్థితి కల్పించడం లేదు? సంబంధిత మంత్రి ఇక్కడ లేరు. బిల్లు ఎవరైనా ఇంట్రడ్యూస్ చేయవచ్చు. కానీ, రిప్లై ఇవ్వడమంటే చాలా స్టడీ చేయాలి.

మిస్టర్ ఛైర్మన్ : ఫరవాలేదు. నారాయణ గారు సమాధానం ఇస్తారు.

12.20 & 12.30 PM

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నాను. కొంతమంది సభ్యుల పెంపుపై పెట్టిన ఈ బిల్లును నేను పెద్దగా వ్యతిరేకించను గానీ, మీకున్న obligations కావచ్చు, వేరే పార్టీలతో మీకున్న alliances కారణంగా సభ్యుల పెంపు ఆలోచన ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను. భారతీయ జనతా పార్టీకి చెందిన సభ్యులు కూడా కనీసం ఒకరు సభలో ఉండాలని నేను వార్తాపత్రికలో చూశాను. ఆ సౌలభ్యం కూడా ఉందేమోనని నేను చెబుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ఈ బిల్లును అంత త్వరగా ప్రవేశపెట్టి పాస్ చేయించవలసిన అవసరం ఏదైనా ఉన్నదా? ఎందుకు పెట్టారు? ఎందుకు ఆయనను ఇబ్బంది పెడుతున్నారు? మాకు ఎందుకు సంతృప్తికరమైన జవాబులు వచ్చే పరిస్థితి లేదు?

మిస్టర్ ఛైర్మన్: రిప్లై ఇస్తారు.

శ్రీ సి.రామచంద్రయ్య: సర్, రిప్లై తప్పకుండా ఇస్తారు, రిప్లై ఇవ్వకుండా ఉంటే వదులుతామా? అది కాదు. బిల్లును ఆయన ప్రవేశపెట్టవచ్చు. కానీ, రిప్లై ఇవ్వమంటే ఎంత స్టడీ చేయాలి సర్, అది చాలా కష్టం. ఆ సబ్జెక్టును డీల్ చేసే మంత్రి రిప్లై ఇస్తే బాగుంటుంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, సభ్యుల సంఖ్యను కాస్త పెంచడం పెద్దగా అభ్యంతరం లేదు. కానీ, ఆ పెంచిన సభ్యుల స్థానంలో సమాజంలో అత్యున్నతమైన విలువలను పాటించేటటువంటి వ్యక్తులకు మాత్రమే అవకాశమివ్వాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే, కొన్ని దేవాలయాల్లో నియమించిన సభ్యులను చూసినట్లయితే, కొన్ని అసాంఘిక శక్తులు కూడా ఆ సభ్యులుగా ఉండడం జరుగుతోంది. స్థానికంగా, రాజకీయంగా ఉన్న పలుకుబడితో, రాజకీయ నాయకులతో ఉన్న అనుబంధం, వారికున్న obligations మొదలైనవన్నీ దృష్టిలో పెట్టుకుని కొన్నిసార్లు అన్ని మతాలకు చెందినవారిని కూడా ఈ సభ్యులుగా నియమించినా చూడనటువంటి పరిస్థితి కూడా ఉంది. అది మా దృష్టికి కూడా వచ్చింది. దయచేసి ఆ నియామక ప్రక్రియను సరిగా స్క్రీన్ చేయాలి. కాబట్టి ఎవరినైనా సభ్యులుగా నియమించే ముందు వారి యొక్క బ్యాక్‌గ్రౌండ్ మరియు antecedents ను కూడా బాగా స్టడీచేసి, హడావిడిగా కాకుండా తగిన సమయం తీసుకుని ఆ సభ్యులను నియమించవలసిందిగా తమరిద్వారా గౌరవమంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, సభ్యులు శ్రీ చంద్రశేఖరరావుగారు చెప్పినట్లు, Section 1665 ‘A’ of Endowments Act ప్రకారం ఒక కార్పస్ ఫండ్ ద్వారా వారికి జీతభత్యాలు ఇవ్వబోతున్నాము. ప్రతిపక్షనాయకులు శ్రీ రామచంద్రయ్యగారు చెప్పినట్లు, డోనర్స్ ఎవరినీ తీయడం లేదు. కేవలం మెంబర్స్‌ను మాత్రమే పిలుస్తున్నాము. వారు ఇచ్చిన సలహా ప్రకారం రాజకీయనాయకుల జోక్యం లేకుండా, సనాతన ధర్మం కాపాడే విధంగా చేస్తాము. కాబట్టి, ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, సెక్షన్ ‘15’ లో డోనర్ అనే పదం తేసేస్తున్నారు సర్. సరే, నేను ఎక్కువగా ఆయనను ఇబ్బందిపెట్టదలచుకోలేదు. వారి ఇష్టం వచ్చినట్లు చేసుకోమనండి.

**L.A.Bill No.6 of 2014**.

Dr. P. NARAYANA: (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Chairman Sir, on behalf of Sri P.Manikyala Rao, Minister for Endowments, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

Dr. P. NARAYANA: (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014" be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014" be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 5, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Dr. P. NARAYANA: (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014" be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014" be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A.Bill No.5 of 2014**.

SRI PRATHIPATI PULLA RAO: (MINISTER FOR AGRICULTURE) Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) markets (Amendment) Bill, 2014.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) markets (Amendment) Bill, 2014.”

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

Now, the Minister for Agriculture will say salient features of the Bill.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తి మరియు మార్కెట్ చట్టం, 1966 ను సవరించుటకై బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది.

1) 18 మంది ఉన్నటువంటి సభ్యులను 19 మంది సభ్యులుగా పెంచడం కోసం
2) వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఖ్య 11 నుంచి 12 కు పెంచుతున్నాము
3) మూడు సంవత్సరాలున్న పదవీకాలాన్ని రెండు సంవత్సరాల కాలానికి తగ్గిస్తున్నాము
4) ఉన్న కమిటీలను రద్దుచేస్తూ, పర్సనల్ ఇంఛార్జీలను నియమించుట
5) ఈ 12 మంది రైతులలో కనీసం 5 మందిని ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ, బి.సి., స్త్రీలు కేటగిరీల నుండి తీసుకోవడం జరుగుతుంది.
6)మొత్తం 19 మంది సభ్యులలో ముగ్గురిని ట్రేడర్లనుంచి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ చట్టానికి సంబంధించి గౌరవ వ్యవసాయశాఖ మంత్రిగారు ప్రతిపాదించిన అమెండ్‌మెంట్‌ను సమ్మతిస్తూ, ఒక చిన్న సూచన చేయదలచుకున్నాను. దీనిలో అన్ని రంగాలకు సంబంధించిన వారికీ ప్రాతినిధ్యం ఇచ్చారు. కానీ, వ్యవసాయ మార్కెట్లలో పనిచేసే ఉద్యోగులు మరియు హమాలీలు కొన్ని వందల సంఖ్యలో ఉంటారు. మొత్తం 13 జిల్లాల్లో కలిపి మాకున్న సమాచారం మేరకు దాదాపు 40 వేల మంది వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తూ ఉన్నారు. ప్రతి వ్యవసాయ మార్కెట్ కమిటీలలో పరిపాలనా బాధ్యతలన్నీ ఈ ఉద్యోగులు నిర్వహిస్తారు కాబట్టి ఆ కమిటీలలో మంత్రిగారు పేర్కొన 11 మంది లిస్టులోగానీ లేదా విడిగా గానీ వ్యవసాయ మార్కెట్ కమిటీలలో పనిచేసే కార్మికులు, హమాలీలు, ఉద్యోగుల నుంచి ఒకరికి అవకాశం కల్పించడానికి ప్రొవిజన్‌ను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరిద్వారా గౌరవమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.వి.యస్. శర్మ: అధ్యక్షా, సభ్యులు శ్రీ చంద్రశేఖరరావుగారు చెప్పింది చాలా న్యాయమైన అంశం. అనకాపల్లి లాంటి చోట్ల సుమారు వెయ్యికిపైగా కళాసీలు పనిచేస్తున్నారు. వారి సంఖ్యకు సంబంధించి మార్కెటింగ్ సొసైటీకి కూడా బాధ్యత ఉంది. సెస్‌కూడా వసూలుచేస్తారు, నిర్వహణ లాంటి చాలా విషయాల్లో వారి యాక్టివ్ రోల్ ఉంటుంది. కాబట్టి వారి నుంచి ఈ మార్కెటింగ్ సొసైటీలలో ఒకరిని నియమించడం వల్ల సమన్యాయం పెరుగుతుంది, మార్కెటింగ్ కమిటీలయొక్క సామర్థ్యం అభివృద్ధి చెందుతుంది. రోజువారీ రైతులకు జరిగే న్యాయం చాలా effective గా చేసే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ అంశాన్ని మంత్రిగారు సానుకూలంగా పరిశీలించాలని నేను తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ఈ మార్కెటింగ్ యార్డుల కమిటీలు వ్యవసాయ ఉత్పత్తిదారుల కోసం ఏర్పడినటువంటి కమిటీలు. కనుక, గౌరవసభ్యులు శ్రీ చంద్రశేఖరరావుగారు, శ్రీ ఎం.వి.యస్.శర్మగారు, మాదృష్టికి తీసుకువచ్చిన అంశాలు, తప్పకుండా మార్కెటింగ్ యార్డు ద్వారా వారి సంక్షేమం మరియు అభివృద్ధికోసం తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇది కేవలం వ్యవసాయ ఉత్పత్తిదారులకోసం ఏర్పడేటటువంటి కమిటీ కాబట్టి తప్పకుండా వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుంటామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI PRATHIPATI PULLA RAO: (MINISTER FOR AGRICULTURE) Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) markets (Amendment) Bill, 2014" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) markets (Amendment) Bill, 2014" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:</u>**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PRATHIPATI PULLA RAO: (MINISTER FOR AGRICULTURE) Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) markets (Amendment) Bill, 2014." be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) markets (Amendment) Bill, 2014” be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, నాదొక చిన్న submission. బిల్లు introduce అయిన నిమిషంలోనే బిల్లు పాస్ చేయమని అడగుతున్నారు. మెంబర్స్ చదువడానికి, సవరణలు చేయడానికి, అవకాశం లేదు. ఇది ఎలాంటి type of functioning నాకు అర్థం కావడం లేదు. మీరు బిల్లు ఇప్పుడే మా చేతిలోకి ఇచ్చి , అప్పుడే పాస్ చెయ్యమని అడుగుతున్నారు. బిల్లుని చూడగానే గ్రాస్పిం గ్ వచ్చేయడానికి మెంబర్స్ ఏమి బృహస్పతులు కాదు. కనీసం ఒక అర్థ గంటైనా చదవడానికి అవకాశం ఇవ్వకుండా, మీరు నాలుగు బిల్లులు చేతికిచ్చి ఆ నాలుగు పాస్ చేపిస్తున్నారు. ఇది ఆషామాషీగా చెప్పే అబ్జర్వేషన్ కాదు. We want sufficient time to study the Bill. If the Government wants purposeful and fruitful discussion to be taken place on the Floor of the august house, we are ready to tender good advices to the Government. The Government should invariably provide conducive atmosphere and also provide sufficient time to study the Bill in depth. మేము సవరణలు చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. I think, you may be interested to pass the Bills in a hurried manner. But, we feel that the Bills which are passed in the Legislature should be more useful to the people.

శ్రీ ఎం.వి.యస్. శర్మ: అధ్యక్షా, ఇప్పుడు మేజర్‌గా మనం ఇప్పుడు Legislative Council లో వున్నాము. Legislature యొక్క ప్రైమ్ వర్క్ చట్టాలు చేయడం. మరి ఆ చట్టాలు చేసేప్పుడు శాసన సభలో ఆమోదం అయిన తరువాత శాసన మండలికి తిరిగి పంపించడం అనే సాంప్రదాయం గతంలో నుండే కొనసాగుతుంది. ఈ శాసన మండలిని చాలాగౌరవిస్తున్నాము, ఇక్కడ మా మంత్రులందరూ చాలా ప్రశాంతంగా వున్నారని ప్రభుత్వం వారు అన్నారు. మరి అలాంటి శాసన మండలిలో కొన్ని బిల్లులను ముందు ప్రవేశ పెట్టమని గతంలో కూడా మీ దృష్టికి తీసుకువచ్చాము. శాసనమండలిలో ప్రవేశ పెట్టిన బిల్లులను శాసన సభలో కూడా ప్రవేశ పెట్టవచ్చు. క్రిందటి సారి ఒక ముఖ్యమైన చట్టమైన SC,ST చట్టం యొక్క సబ్ ప్లాన్ చట్టాన్ని కొన్ని సవరణలు మేము ప్రతిపాదించాము. మీరు చేసిన సవరణలన్నీ కరెక్టు, దానిని ఇక్కడ ఆమోదిస్తే ఆల్‌రెడీ ఇది అసెంబ్లీలో ఆమోదం అయ్యింది, మళ్లీ దీనిని రెండోసారి అక్కడకు పంపితే రాజకీయాలు జరుగుతాయి, కాబట్టి దీనిని ఆమోదించలేమని సి.యం గారు అన్నారు అప్పుడు . ఇది చాలా రెడిక్యులస్ ఆర్గ్యుమెంట్. ఎందుకంటే ఇక్కడ అమెండ్‌మెంట్ కరెక్ట్ అయితే దానిని ఆమోదించాలి, అవసరమయితే దానిని అసెంబ్లీలో కూడా ఆమోదించాలి. ఇప్పుడది pre-empt అవుతుంది. Legislative council యొక్క role pre-empt అవుతుంది. మేము అక్కడ చేస్తాము, ఇక్కడ సరే అనండి అన్నట్టుంది. We are undermining our House. కాబట్టి ఛైర్మన్ గారు ప్రభుత్వానికి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చి, కొన్ని బిల్లులైన అంటే నాలుగింట రెండైన ఇక్కడ ప్రవేశ పెడితే ఇక్కడి అభిప్రాయాలు అక్కడ అసెంబ్లీలో కూడా తెలుస్తాయి. బిల్లులేమో అసెంబ్లీలో అయిపోయింది కాబట్టి మీరు మమ అనండి అంటున్నారు, మాకేమో అన్ని సర్టిఫికేటులు ఇస్తున్నారు. ఉదా హరణకు పెళ్లిలో పురోహితుడు మంత్రం మొత్తం చదివేసి, మమ అనమంటాడు. మమ అంటే ఆ మంత్రం ఆ వ్యక్తి చదివినట్టు. ఇప్పుడు మాపని కూడా చట్టం అంత అక్కడ అయిపోయింది, మీరు మమ అనండి అన్నట్లుంది. ఇది మా హౌస్‌కి తగిన విలువ ఇచ్చినట్టు కాదు. ప్రభుత్వం దీనిని పరిగణించాలి, ఈ శాసన మండలిలో ముందు బిల్లు ప్రవేశ

పెట్టడానికి మీరు ఆమోదించాలి. ఇవి ముందే ప్రింట్ అయ్యి వుంటాయి కాబట్టి, వీటిని ముందే సర్క్యులేట్ చేస్తే అధ్యయనానికి, సలహాలు , సూచనలు ఇవ్వడానికి తగిన సమయం ఉంటుంది. బిల్లును ముందు శాసనసభలో ప్రవేశ పెట్టే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా మిమ్మల్ని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ముందా వెనుకా అని కాదు కానీ, earlier some Bills are also introduced in the Upper House. ఇక్కడ జరిగింది. అడ్వాన్స్ గా బిల్లు సర్క్యులేట్ చేస్తే, all the Members will go through the contents and the main objective of Bill and thereby, they can come with certain amendments in the Bill. ఆ ఫెసిలిటీ వుండేది. అది అసెంబ్లీకైనాగానీ, శాసనమండలికైనా గానీ వుండాలి. అక్కడ ఇక్కడ అనే సమస్య కాకుండా ఉదయాన్నే బిల్లు పెట్టి పదకొండు, పన్నెండు గంటలప్పుడు బిల్లు పాస్ చెయ్యమంటే సభ్యులు కొంత ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, బిల్లు శాసనసభలో ప్రవేశ పెట్టాకనే, శాసన మండలిలో ప్రవేశ పెట్టాలనే రూల్ ఉందా, అటువంటిదేమి లేదు కదా, Bills can be introduced in Both the Houses at a time.

MR. CHAIRMAN: There is no dispute on this. Earlier also some Bills are introduced in this House. దాని మీద డిస్ప్యూట్ లేదు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, నా submission ఏమిటంటే మనం ఎప్పుడూ కూడా ప్రభుత్వం యొక్క బిజినెస్, బిఏసి, కథలన్నీ చూసుకుంటే ఇక్కడ ఫాలో కావాల్సిన necessity ఏముంది. బిల్లు వాళ్లకంటే ముందు మనకు అవకాశం వుంటే పాస్ చేద్దాము, తరువాత వాళ్లు పాస్ చేసుకుంటారు. As passed by the Upper House అందువల్ల kindly ensure that the Bills should not be passed on the same day, on which they have been introduced, unless and until there are some extradionary circumstances. అది మేము చెప్పినట్లుగా కాకుండా మీరు దాని మీద ఒక సీరియస్ యాక్షన్ తీసుకోవాలి.

MR. CHAIRMAN: This is a general opinion and the unanimous opinion. There is no dispute to the Government in this matter.

శ్రీ పి. నారాయణ ః ఖచ్చితంగా అధ్యక్షా, ముందుగా ఇచ్చేటట్లు చర్యలు చేపడతాము.

మిస్టర్ ఛైర్మన్ ః ముందుగా ఇస్తే సభ్యులందరు, అది అసెంబ్లీలో కానీ, కౌన్సిలో చదువుకోవడానికి అవకాశం వుంటుంది. In emergency cases, it would be exception. సాధారణ రోజులలో టైం వుంటుంది. టైం లేక ఇవన్నీ చేస్తున్నారు. ప్రింటింగ్ డిఫికల్టీ కూడా వుంటుంది.

శ్రీ పి. నారాయణ ః ఖచ్చితంగా చేస్తాము అధ్యక్షా, నాకు ఇంతకుముందే ఇచ్చారు.

MR. CHAIRMAN: That is why, I am entrusting this job to Mr. Narayana.

SRI C. RAMACHANDRAIAH: In this matter, certain instructions should be issued to the Government Sir.

శ్రీ పి. నారాయణ : సభ్యులు కోరినట్లు ఖచ్చితంగా ముందే ఇస్తాము. ఎందుకంటే నేను కూడా ఇంతకుముందే తీసుకున్నాను.

MR. CHAIRMAN: Just now, I have received the Bill.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి దాదాపుగా 66 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భారతదేశంలో ఇంకా వెనుకబడిన వర్గాలకి, పూర్తి స్థాయిలో న్యాయం కనబడక, నిర్లక్ష్యం చేస్తున్నారు. రాజ్యాంగంలో హక్కులు కలిగివున్నప్పటికి వారికి సరైనటువంటి న్యాయం జరుగని పరిస్థితి వుంది. దాదాపు 2300 కులాలు వుంటే దానిలో 1400 ల కూలాలు ఇప్పటికి కూడా దారిద్ర్య రేఖకు దిగువగా వున్నారంటే , కడు దుర్భరమైన జీవితాన్ని వారు అనుభవిస్తున్నట్లు కనిపిస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో ఎలాంటి కొలమానం లేదనే ఉద్దేశంతో 1953 లో కాకలేకర్ కమిటీని, అలాగే 1978 లో మండల కమీషన్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్థిక సామాజిక, రాజకీయాలపై అధ్యయనం చేసి 40 సూచనలు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. కానీ, వాటిలో రెండు మాత్రమే అమలు చేసి, మిగతా 38 ని పక్కన పెట్టడం జరిగింది. ఇది చాలా దుర్భరమైన పరిస్థితిగా కనపడుతుంది. ఈ రోజు సమాజంలో వున్న అసమానతలు తొలగించాల్సి వుంది. ఈ రోజు దాదాపుగా 70 కోట్ల ప్రజలు వెనుకబడి వుండడం వల్ల, ప్రపంచంలోనే ఒక అద్భుత శక్తిగా ఎదగాల్సిన భారతదేశం ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటుందో ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

SRI C. RAMACHANDRAIAH: Sir, The line of demarcation between the party and the Government, it was very thinner earlier. But, in the present scenario it was erasing Sir. ఇది ఎక్కడ ప్రింట్ అయింది? TDP ఆఫీస్‌లో. ఒక రెసల్యూషన్ కాపీ ప్రింట్ చేసే పరిస్థితిలో లేదా? Bottom లో చూడండి. In the bottom of the page, it was typed as TDP knowledge Centre. What is this Sir? Are we depending on the Telugu Desam party for the literature ?

శ్రీ కొల్లు రవీంద్ర : ఏదో పొరపాటుగా పడింది. అధ్యక్షా, వెనుకబడిన తరగతుల సంక్షేమం పట్ల తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉంది.

12.40 PM

శ్రీ మహ్మద్ జాని: (మైకు లేకుండా) అధ్యక్షా, ఈ సభలో ఈ విధంగా పెట్టడానికి ఈ పేపర్‌కు అర్హత లేదు, వీలు లేదు. కాబట్టి దీనిని మార్చుకుని రమ్మనండి. మీరు రూల్స్ బుక్‌లో కూడా చూడండి. దీనిని మార్చుకుని వచ్చిన తర్వాత ఈ బిల్లును పాస్ చేద్దాము.

(సభలో అంతరాయం)

MR.CHAIRMAN: You understand the serious feelings of the Members.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, మళ్లీ ఇటువంటి పొరపాట్లు రిపీట్ కాకుండా జాగ్రత్త వహిస్తాము.

SRI C. RAMACHANDRAIAH: It is the question of propriety of this august House. ఇది మంత్రిగారికి తెలియదు. నేను ఆయనను తప్పుపట్టడంలేదు. I sympathize with him. It is the propriety of this august House. How can a Resolution which was printed in a Party Office can be introduced here?

శ్రీ మహ్మద్ జాని: (మైకు లేకుండా) అధ్యక్షా, ఇది రూల్స్‌కి వ్యతిరేకం. దీనిని మీరు ఎలా పాస్ చేస్తారు?

SRI C. RAMACHANDRAIAH: This is not a document which is deserved to be introduced in this House. This is a bad precedent.

SRI M.V.S. SARMA: I want to know as to who gave permission for this to be circulated?

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, నేను దీనికి చిన్న క్లారిఫికేషన్ ఇస్తున్నాను. దీనిని పార్టీ ఆఫీసులో ప్రింట్ చేయలేదు. ఇక్కడ నాలెడ్జ్ సెంటర్ అని పెట్టారు. ఏది ఏమైనా అది తప్పే, దానిని కరెక్ట్ చేస్తాము.

MR.CHAIRMAN: It seems there are two sets. One set should go to your office, second set must come here. ఇక్కడికి రావలసిన సెట్టు అక్కడికి, అక్కడికి వెళ్లవలసిన సెట్టు ఇక్కడికి వచ్చాయనిపిస్తోంది.

SRI C. RAMACHANDRAIAH: Sir, is it a Government Resolution? Where is the emblem of the Government? ఈ ఆగస్ట్ హౌస్ sanctity ని maintain చేయాలి. దానిని చేయకుండా, ఏదో ఒక చేపల మార్కెట్ మాదిరిగా చేయడం ఎలా? దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం emblem ఉన్నదా? ఈ సభలో దీనిని ఎట్లా ఎలౌ చేస్తాము? ఈ సభకు కూడా గౌరవం ఇవ్వండి.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, దీనిలో చాలా ముఖ్యమైన అంశం, వెనుకబడిన తరగతులకు జరుగుతున్న అన్యాయాలపై అనేక విషయాలున్నాయి.

శ్రీ సి.రామచంద్రయ్య: (మైకు లేకుండా) 60 సంవత్సరాలనుంచి వాటిపై కొట్లాడుతూనే ఉన్నాము. ఈనాడు ఇది కొత్తకాదు. గతంలో స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావుగారు ఉన్నప్పుడు కూడా కొట్లాడి కొన్ని తెచ్చుకోవడం జరిగింది. ఆ మహానుభావుడు కొన్ని మంచి పనులు చేసిపోయాడు.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా తప్పకుండా అన్ని చర్యలు తీసుకుంటాము.

శ్రీ సి.రామచంద్రయ్య: (మైకు లేకుండా) సర్, మీరు దీనిని ఎలౌ చేశారంటే, it is going to be a very bad precedent. తరువాత మీ ఇష్టం. నేను మంత్రిని, ప్రభుత్వాన్ని undermine చేయడంలేదు. But, at the same time, don't undermine the sanctity of this House.

(సభలో అంతరాయం)

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, పది నిమిషాల్లో దీనిని మార్చి తీసుకువస్తాము.

శ్రీ మహ్మద్ జాని: (మైకు లేకుండా) అధ్యక్షా, ఇది క్యాబినెట్‌కు వెళ్లాలి. క్యాబినెట్ అప్రూవ్ చేసిన తర్వాతనే వస్తుంది.

శ్రీ సి.రామచంద్రయ్య: (మైకు లేకుండా) ఇది అప్పర్ హౌస్. దురదృష్టవశాత్తూ , మనం ఈ స్థాయికి దిగజార్చడం జరిగింది. ఇంకా ఎందుకు దిగజార్చాలి. బజారు నుంచి ఒక పేపర్‌ను తీసుకువచ్చి పెట్టినట్టుంది. How can you classify that it is a Government paper? లేదా ఈ నిర్ణయం క్యాబినెట్‌లో చేశారా? లేదా మీరు ఏదైనా జి.ఓ. ను జారీచేశారా? లేదా ఆర్డినెన్స్‌ను జారీచేశారా?

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, మరొక కాపీని తీసుకువస్తున్నాము. పది నిమిషాల్లో సభకు సర్క్యులేట్ చేస్తాము. ఈసారికి దానిని excuse చేయండి.

శ్రీ పాలడుగు వెంకట్రావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇది ముందుగా క్యాబినెట్‌కు వెళ్లి మీరంతా ఆమోదించిన తర్వాత ఈ సభకు వస్తే తీర్మానం పెట్టడంలో దానికి ఒక అర్థం, sanctity మరియు వెయిటేజి ఉంటుంది. ఏదీ లేకుండా వారి పార్టీ ఆఫీసులో ప్రింట్ అయినదానిని తీసుకువచ్చి మా ముఖాన కొడితే క్యాబినెట్ యొక్క sanctity ఏమిటి? క్యాబినెట్‌లో ముందుగా మీరు దీని గురించి చర్చించుకున్నట్లు మాకు తెలియాలి. ఏదీ లేకుండా మీరు dark లో ఉండి మమ్మల్ని dark లో పెట్టడం, what is this? ఇది పద్ధతి కాదు. మిమ్మల్ని కాదనడం లేదు.

SRI C.RAMACHANDRAIAH: Whether Government is committed to it?

శ్రీ మహ్మద్ జాని: (మైకు లేకుండా) ఈ అంశం ఎజెండాలో కూడా లేదు.

SRI M.V.S.SARMA: If it is a Government Resolution, it should be backed by a Cabinet decision. ప్రభుత్వ తీర్మానమా, కాదా చెప్పమనండి. ప్రయివేటు తీర్మానం అయితే అది చెప్పమనండి.

శ్రీ కొల్లు రవీంద్ర: గౌరవసభ్యులు దయచేసి అర్థం చేసుకోండి.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, లెజిస్లేచర్ ప్రొసీజర్స్‌ను వారు చాలా తేలికగా తీసుకోకూడదు. ముందుకు దానికి ప్రాధాన్యతనివ్వమనండి.

MR. CHAIRMAN: Was it passed by the Lower House? అసెంబ్లీలో ఈ బిల్లు ఎప్పుడు పాసయ్యింది?

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, ఈరోజు పాసయ్యింది.

శ్రీ మహ్మద్ జాని: (మైకు లేకుండా) అధ్యక్షా, ఈ బిల్లును క్యాబినెట్ పాస్ చేసిందో, లేదో చెప్పమనండి సర్.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారూ, ఏదో విమర్శించాలనేది కాదు. It involves the very propriety and authority of this House. That should be respected. That is the serious feeling of the Members of the House. ఇంగ్లీషు కాపీలో లేదు, తెలుగు కాపీలో మాత్రం “టి.డి.పి......” లాంటిది ఉంది. This House seriously objects this point. Don't repeat such practice here. Not that we want to oppose the Resolution or cause obstruction for passing this important resolution on B.C. Reservations. But, this is very serious and you should not repeat also. Please regret for the mistake.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, భవిష్యత్తులో మళ్లీ రిపీట్ కాకుండా చూస్తాము.

శ్రీ సి.రామచంద్రయ్య: (మైకు లేకుండా) అధ్యక్షా, మీరు తాత్కాలికంగా సర్దుబాటు చేసి పాస్ చేస్తామని అనడం కరెక్టుకాదు. శాసనసభలో ఎట్లా పాస్ చేయడం జరిగిందో, with all their wisdom, మేము తప్పుపట్టడం లేదు. కానీ, let us protect our rights, మన హక్కులు, sanctity, మెయిన్‌టెన్ చేయకుంటే ఎందుకు సర్? At every stage it is being eroded. The atmosphere being created in this august House that the sanctity of the House is being eroded at every stage. మీరు మమ్మల్ని కాపాడకుండా మీరే దానిని dilute చేస్తే ఎలా? శాసనసభలో పాస్ చేశారని సాక్ష్యం ఏది? శాసనసభలో ఎలా పాస్ చేస్తారు అని నేను క్వశ్చన్ చేయడం లేదు. నాకు హక్కు లేదు.

MR.CHAIRMAN: That is why I elicited. వెనుకబడిన తరగతులకు సంబంధించి ముఖ్యమైన అంశం ఇది. ఇంగ్లీషు కాపీ నావద్ద ఉంది. Now I got the paper that you were reading. Then I said it is a very serious mistake. గవర్నమెంట్ regret చేసిందన్నారు.

మ.12.50

శ్రీ కొల్లు రవీంద్ర ః అధ్యక్షా, బిసిల సంక్షేమం పట్ల ఈ రాష్ట్రం చిత్తశుద్ధితో ఉంది. ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన అంశాలన్నీ దశల వారిగా పూర్తి స్థాయిలో మా ప్రభుత్వం అమలు చేస్తోంది. ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన అంశాలతో పాటు కేంద్రం ప్రభుత్వంతో పోరాడి బిసిలకు రావలసిన ఆర్థిక పరమైన, రాజ్యాంగపరమైన అంశాలలో న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది.

(ఆ దశలో సభ్యులు శ్రీ మహమ్మద్ జానీ, శ్రీ పాలడుగు వెంకట్రావు, మరియు శాసన పరిషత్ ప్రతిపక్షనేత శ్రీ సి. రామచంద్రయ్య గారు ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని, బిసిలకు ఉద్దేశించిన తీర్మానాన్ని ఎవరు అడ్రస్ చేస్తున్నారు, ఎవరికి అడ్రస్ చేస్తున్నారు అనే విషయంలో స్పష్టత లేదని, ప్రభుత్వం ఇచ్చిన తీర్మానంలో శాసన పరిషత్తు అని కాక శాసన సభ అని ఉన్నదని, సభకు అందజేసిన ప్రతిని కాక మంత్రిగారు వేరే ప్రతిని చదవుతున్నారని తీవ్రంగా వ్యతిరేకించారు.)

(అంతరాయం )

(అయినప్పటికీ మంత్రిగారు తన ప్రసంగాన్ని కొనసాగించడంతో, 30 సంవత్సరాల అనుభవం కలిగిన సభ్యులు సభలో ఆందోళన చెందుతుంటే వారిని పట్టించుకోకుండా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వ ఏకపక్ష ధోరణికి ఇది ప్రతీకని సభ్యులు శ్రీ మహమ్మద్ జానీ తీవ్రంగా వ్యతిరేకించారు.)

(అంతరాయం )

MR. CHAIRMAN: Minister garu, you may move the Resolution for passing.

SRI KOLLU RAVINDRA: Chairman Sir, I beg to move the following Resolution:

"The AP Legislative Council unanimously resolves to request the Government of India:

To reserve 33.33% of seats in the State Legislature and the Parliament for the Backward Classes,

To create a separate ministry for the Welfare of the Backward Classes in the Government of India and carve out a sub-plan for the empowerment of the Backward Classes with 25% of the Budget of the Government of India,

To provide Constitutional status to the National Backward Classes Commission,

To carry out a census of the Backward Classes in the country and

To provide for reservation in promotions in Central Government Services for the Backward Classes."

MR. CHAIRMAN: Resolution moved. The question is:

"The AP Legislative Council unanimously resolves to request the Government of India:

To reserve 33.33% of seats in the State Legislature and the Parliament for the Backward Classes,

To create a separate ministry for the Welfare of the Backward Classes in the Government of India and carve out a sub-plan for the empowerment of the Backward Classes with 25% of the Budget of the Government of India,

To provide Constitutional status to the National Backward Classes Commission,

To carry out a census of the Backward Classes in the country and

To provide for reservation in promotions in Central Government Services for the Backward Classes." be passed?

(Pause)

The Resolution was unanimously adopted.

Now, Item No.IV - Short discussion on "Medical and Health". Chandrasekhar Rao garu, please initiate the discussion.

# వైద్యము, ఆరోగ్యముపై లఘుచర్చ

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ రోజు చివరి సమావేశమైనందున అనేక ప్రాముఖ్యమైన విషయాలను హడావిడిగా పాస్ చేసుకోవలసి వస్తుంది. వైద్యం మరియు ఆరోగ్యంపైన సంక్షిప్త చర్చను చేపట్టిన తరుణంలో సభలో సంబంధిత మంత్రిగారు లేరు.

(ఆ సందర్భంలో ఈ విషయాన్ని నోట్ చేసుకొని వెంటనే మంత్రిగారికి తెలియజేవలసిందిగా పట్టాణాభివృద్ధి మంత్రి శ్రీ పి. నారాయణ గారికి సూచించగా, ఆయన మంత్రిగారు శాసన సభనుంచి బయలు దేరారని ఏ క్షణమైనా ఇక్కడికి రావచ్చని సమాధానం ఇచ్చారు.)

(ఒక నిమిషం తరువాత వెంటనే మంత్రిగారు సభలో ప్రవేశించడంతో సభలో వైద్యం మరియు ఆరోగ్యంపై చర్చ ప్రారంభమైనది)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, అంత్యంత కీలకమైన, సామాజిక అంశమైన వైద్యం మరియు ఆరోగ్యంపైన సంక్షిప్త చర్చను ప్రారంభించి దానిపై మాట్లాడగానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నేను ప్రజలకు ప్రభుత్వం అందచేయవలసిన వైద్య సౌకర్యాలపై ఒక నోట్‌ను ప్రభుత్వానికి అందజేశాను.

MR. CHAIRMAN: I may inform the Members that working lunch is arranged in the Council premises. The discussion on "Medical and Health" will go on after lunch also. Meanwhile, if the Appropriation Bill comes, we will take it up. Press people are also invited to the lunch.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : రాష్ట్ర ప్రజల వైద్య అవసరాలను గురించి సోషియో ఎకనమిక్ సర్వేలో చాలా విపులంగా ఇచ్చారు. నేషనల్ శాంపిల్ సర్వేలో కూడా చాలా భయంకరమైనటువంటి, భవిష్యత్తులో ఏ మాత్రం విశ్వాసం కలిగించలేనటువంటి స్థితిలో మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలు ఆరోగ్య విషయాల్లో సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

మ 1.00

కనుక ఆరు సంవత్సరాలు, పధ్నాలుగు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు, 28, 33 సంవత్సరాల వయసున్న యువతీ యువకులకు ఉన్నటువంటి ఐరన్, హిమోగ్లోబిన్ శాతానికి సంబంధించిన అంశాలలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, నేషనల్ శ్యాంపుల్ సర్వే, ఇతర మార్గాలద్వారా సేకరించిన సమాచారం ప్రకారం ఆరోగ్య, వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్ అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉంది. దీనిని మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రస్తుతం కానీ, భవిష్యత్తులో కానీ ఒక ఆరోగ్యకరమైన సమాజం తయారుచేసుకోవాలంటే ఈ విషయంలో హేతుబద్ధంగా, స్పష్టంగా, కమిటెడ్‌గా వ్యవహరించాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. గతంలో కూడా ఇలాంటి ప్రశ్నకు గౌరవ మంత్రిగారు సమాధానమివ్వడం జరిగింది. అయితే దీనిని ఒక ముఖ్య విషయంగా పరిగణనలోకి తీసుకున్నప్పుడు బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలను, గత రెండు, మూడు దశాబ్దాలుగా రాష్ట్రంలో దిగజారిపోతున్న ఆరోగ్య ప్రమాణాలు చూసినప్పుడు ఈ విషయంలో ఒక తీవ్రమైనటువంటి ఒక మార్పును తీసుకురావలసిన అవసరముందని తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, కమీషనరేట్స్, ఇతర రంగాలకు సంబంధించిన వైద్యవిధాన పరిషత్తులాంటి శాఖలలోని వారంతా ఎవరిమీద దృష్టి సారిస్తున్నారు? నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ట్రీట్‌మెంట్ తీసుకోవడానికి ఆమోదయోగ్యంగా లేరని చెప్పారు. ఇది నిజమే. ప్రభుత్వ ఉద్యోగులే కాదు, జేబులో నుంచి ఒక రూపాయి ఖర్చుపెట్టగలిగిన వారెవరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి తన ఆరోగ్యానికి సంబంధించి రిస్క్ తీసుకునే పరిస్థితులో లేరనేది వాస్తవం. దానిని అందరూ ఒప్పుకుంటారు. ఈ వాస్తవాలను దృష్టిలో పెట్టుకుంటే దశలవారీగా ప్రజలకు విశ్వాసం, ఆమోదం కలిగించే రీతిలో, మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఖచ్చితమైన దిశానిర్దేశం ఇచ్చే విజన్ లేకపోవడం చాలా దురదృష్టకరమైన అంశం.

మందుల వినియోగానికి, సరఫరాకు సంబంధించి జెనరిక్, బ్రాండెడ్, ప్రత్యేకమైన వ్యాధుల మందులను సేకరించి ప్రజలకు అందచేసే విషయంలో తీవ్రమైన లోపాలున్నాయి. షెడ్యూల్‌కు సంబంధించిన మందుల విషయంలో మల్టీ నేషనల్ కంపెనీల ఒత్తిడికి లొంగి గతంలో ప్రభుత్వం వాటిని రద్దుచేయడం జరిగింది. గతంలో నేను మందుల కంపెనీలో పనిచేసి ఉన్నందున నాకు కొంత అవగాహన ఉంది. ఏ ఫార్ములాదైనా సరే తయారు చేయడానికి, సరఫరాకి సంబంధించిన ఖర్చులన్నీ కలుపుకున్న తరువాత అమ్మకానికి వచ్చేసరికి 200 శాతం నుండి 600 శాతం వరకు లాభాలు వేసుకొని కానీ ఏ మందూ మార్కెట్‌లోకి రాదు. ఏ మాత్రం తయారీపై అవగాహన ఉన్న వారందరికీ ఈ విషయాలు తెలుస్తాయి. మందుల మార్కెట్‌లో ప్రభుత్వరంగాన్ని పూర్తిగా పక్కకు పెట్టేసి మొత్తం విదేశీ కార్పొరేట్ కాంపెనీలయొక్క చేతుల్లోకి భారతదేశం మొత్తం ప్రయాణం చేస్తున్న సందర్భం ప్రస్తుతముంది. ఇవాళ కొన్ని రకాల మందులకు సంబంధించి ఒక మాత్రను ఒక్క పైసాకే అమ్మాల్సి ఉండగా, ఒక బ్రాండ్ పేరుతో, సి విటమిన్ లాంటి కొన్ని కొన్ని విటమిన్స్‌ను అందులో కలిపామని చెప్పి పావలా నుండి రెండు రూపాయలకు అమ్ముతున్న పరిస్థితి ఉంది.

ఇకపోతే, జనాభాలో 20 శాతం మంది కూడా వైద్యానికి ప్రభుత్వాసుపత్రికి రావడంలేదు. 80 శాతం మంది కార్పొరేట్, ప్రైవేటు సెక్టార్‌లకు వెళ్తున్నారు. ఇంకొక దయనీయమైన పరిస్థితేమంటే మన రాష్ట్రంలో కొంతమంది ప్రజలు కొన్ని చిట్కా వైద్యంతోనూ, మసీదులు, గుళ్ళలో విభూతులు పెట్టించుకోవడం, లేకపోతే బాబాలు, అమ్మల దగ్గరకు వెళ్ళి పొట్టమీద, వీపుమీద, తలమీద కొట్టించుకోవడం వంటివి చేస్తున్నారు. అసలు 40 శాతం ప్రజలు ఏ డాక్టరు దగ్గరికి వెళ్ళడంలేదు.

ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు అసలు వైద్యమంటే ఏమిటో తెలియని పరిస్థితి ఉంది. పిల్లలు కానీ, పిల్లల తల్లులుకానీ ట్యాబ్లెట్లు వేసుకోవడానికి కానీ, ఇంజెక్షన్ చేయించుకోవడానికి కానీ సుముఖంగా లేరు. వాళ్ళకి మంత్రాలు, దేవుళ్ళు, మొక్కుల మీద ఎక్కువ నమ్మకాలు ఉన్నాయి. ఏ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి, మెటర్నిటీ ఆసుపత్రికి వెళ్ళి చూసినా క్రానికల్ డిసీజ్, ట్రాపికల్ డిసీజ్‌కు సంబంధించి కానీ, రక రకాల జ్వరాలకు సంబంధించి కానీ ఒక్కో బెడ్డుమీద ఇద్దరు, ముగ్గురు చికిత్స పొందుతుంటారు. ఆ ప్రాంతాలకు ఆరోగ్యవంతులు ఎవరైనా వెళ్తే భయంకరమైన రోగాలతో తిరిగివచ్చే పరిస్థితి ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎంతమంది ప్రజలున్నారు? వారికెంతమంది డాక్టర్లున్నారు? ఎంతమంది ప్రజలకి ఒక బెడ్డున్నది. ఒక బెడ్డు నిర్వహణకి ఖర్చెంతవుతుంది? వాటికి శాస్త్రీయంగా బడ్జెట్ కేటాయింపులు ఏ విధంగా ఉందనే విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. డబ్బులున్నవాళ్ళు కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్తున్నారు. లేనివాళ్ళు ఇల్లు, గొడ్డు, గోదా అమ్ముకుని ప్రాణాలు రక్షించుకోవడానికి ఆ ఆసుపత్రులకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉంది. మన ప్రభుత్వ వైద్యరంగంలో వైద్యుల కొరత విపరీతంగా ఉంది. వైద్యులు ప్రభుత్వాసుపత్రుల కన్నా, విదేశాలకు వెళ్ళడానికి మొగ్గుచూపుతున్నారు. కొంతమంది గుండె, కేన్సర్, కిడ్నీల వ్యాధి నిపుణులు ఒక్కొక్క గంట ఒక్కో కార్పొరేట్ ఆసుపత్రికి సమయం కేటాయించి ఆపరేషన్స్, చికిత్సలు చేసి లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు.

మ. 01.10ని

అదే డాక్టర్లని ప్రభుత్వ వైద్యశాలలో ఆకర్షిచడంలో గాని నిలుపుకోవడంలో గాని ఫెయిల్ అవుతున్నటువంటి పరిస్థితులలో ప్రభుత్వ వైద్యశాలలో స్పెషలైజ్డ్ ట్రీట్మెంట్ రావడం అనేటటువంటిది కష్టసాధ్యమైనటువంటి పరిస్థితులలో విధాన పరమైనటువంటి నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వ వైద్యశాలలు మనుగడ సాధించడం కష్టమవుతున్నది అనేటటువంటి విషయాన్ని ప్రభుత్వం గమనించాలి అధ్యక్షా. ప్రభుత్వ డాక్టరుగా పాసయినటువంటి వారు పోస్ట్‌గ్రాడ్యుయేషన్, స్పెషలైజేషన్ చేసినటువంటి వారు విధిగా ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే దాని కోసంగా ఖచ్చితమైనటువంటి చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ వైద్యశాలలు పేరుకు మాత్రమే ఉండిపోయే ప్రమాదం ఉంది అధ్యక్షా, రెండవ విషయం మన గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోకి పోతే పారామెడికల్ సిబ్బంది దగ్గర నుంచి డాక్టర్ల వరకు ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉండడంలేదు. నేను నాలుగు, ఐదు వైద్యశాలలకు మా ట్రేడ్ యూనియన్ తరఫున వెళ్లి చూస్తే ఆ దగ్గర లోని జిల్లా కేంద్రంలో నుంచి ఇద్దరు డాక్టర్లు ఉంటే ఒక డాక్టరు వస్తే రెండవ డాక్టరు రాడు. అలా ఆల్టర్‌నేట్ డే గా వస్తారు, లేదా ఒక వారం ఒక డాక్టరు మరో వారం మరో డాక్టరు వస్తారు. ఈ విధంగా డాక్టర్సు ఎప్పుడు వస్తారో ఎప్పుడు రారో తెలియనటువంటి పరిస్థితులలో వారి సర్వీసెస్ అక్కడ కొనసాగుతూ ఉన్నాయి. అయితే డాక్టర్స్‌నో లేక పారామెడికల్ సిబ్బందినో నిందించడం అనేటటువంటిది కూడా పాక్షికంగా మాత్రమే కరెక్ట్ అవుతుంది. ఎందుకంటే అక్కడ ఉండేటటువంటి వాతావరణంలో వాళ్ల పిల్లలు వాళ్ల ఫ్యామిలీ వాళ్లకి కావలసిన సౌకర్యాలు అక్కడ లేనటువంటి పరిస్థితులలో వాళ్లు విధిగా ఎక్కడయితే సౌకర్యాలు ఉన్నాయో అక్కడ ఉండాల్సిన పరిస్థితి ఉన్నది. గడచిన ప్రభుత్వం నీవు ఇక్కడే ఉండి తీరాలి అని అంటే ఆ ప్రకారంగా ఉండేటటువంటి పరిస్థితి లేదు, కావాలంటే రాజీనామా చేసి వెళ్లిపోతారు. ఈ పరిస్థితులలో ఆ గ్రామంలో ఉండేటటువంటి పెద్దలు గాని, దళితులు గాని, ఉద్యోగులు గాని, విద్యావంతులు గాని లేక పేయింగ్ కెపాసిటీ ఉన్నటువంటి వారు ఎవరూ కూడా ఈ రకమైనటువంటి వైద్యశాలకు రాకుండా ఏమయ్యారంటే చివరకు ప్రభుత్వ వైద్యశాలకు పోయే వారిని సమాజంలో దేనికి పనికిరాని వాడిగా, చేతకాని వాడిగా, తెలివిలేని వాడిగా, ప్రభుత్వ వైద్యశాలకు పోయావా అంటే నరకానికి ప్రయాణం మొదలుపెట్టావా అనేటటువంటి పరిస్థితులలో సమాజం చూసే పరిస్థితి ఏర్పడింది. ఈ విధాన పరమైనటువంటి నిర్ణయాలు లేకుండా బడ్జెట్‌లో మేము కేటాయింపులు పెట్టాం, అక్కడ దానికి అంత ఇచ్చాం, దీనికి ఇంత ఇచ్చాం అని చెప్తే ఏమి ప్రయోజనం లేదు అధ్యక్షా. గ్రామ ప్రాంతాలలో ప్రతి మండలం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరీ

ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా ప్రతి జిల్లాకు ఒక అమ్మో, బాబానో ఉంటారు. వాళ్లు ప్రచారం చేసుకుంటారు, కరపత్రాలు వేస్తారు, టి.వి. లలో ప్రచారం చేసుకుంటారు. ఫలానా బాబా దగ్గరకి పోయాం, ఫలానా ఉంగరం, బొట్టు పెట్టుకున్నాం, ఆయన ఆశీర్వాదం ఇచ్చారు కాబట్టి నాకు ఉన్న క్యాన్సర్ పోయింది, కడుపునొప్పి పోయింది నేను హుషారుగా తిరుగ గలుగుతున్నాను అని పెద్ద పెద్ద ప్రఖ్యాతులైనటువంటి సినిమా యాక్టర్లు, అందమైనటువంటి మనుషులు, పహిల్వాన్ లాంటి మనుషులు, వీళ్లందరూ కూడా టి.వి. లలో ప్రచారం చేస్తున్నారు, అసలే డబ్బులు లేవు ఫలానా ప్రఖ్యాతిగాంచినటువంటి వ్యక్తి ఫలానా ఉంగరం పెట్టుకుంటే జబ్బు తగ్గిపోయింది కాబట్టి నేను కూడా పెట్టుకుంటానని చెప్పేటటువంటి ఒక దయనీయమైనటువంటి పరిస్థితికి మన యొక్క ఆలోచన చూస్తేనే సమాజం ముంచుకొని వస్తున్న పరిస్థితి. అధ్యక్షా, నేను అందుగురించి ఏమి చెప్తున్నానంటే within the frame లో ఉన్నదాంట్లో ఉన్న వైద్యశాలలో ఉన్నటువంటి ఇబ్బందులు, సబ్బందులు అనేటటువంటి వ్యవహారమే కాకుండా out of the frame లో మొత్తం సమాజాన్ని ఒక frame క్రింద పరిశీలించి చూచినట్లయితే ఈ ఆరోగ్యం అనేటటువంటిది మెడికల్ అండ్ హెల్త్ అనేటటువంటిది, ఏది అయితే ఉందో దీనిని క్రమక్రమంగా ప్రైవేటు సెక్టార్‌కి మొత్తానికి handover చేసి మార్కెట్ ఎకానమీలో ఒక సరుకుగా ప్రజల యొక్క ప్రాణాలు, ఆరోగ్యం అనేటటువంటి దానిని అప్పగించే దిశగా ఈ ప్రభుత్వాలు ప్రయాణం చేస్తున్నటువంటి క్రమం కొట్టొచినట్లుగా కనపడుతున్నది. ఎందుకంటే ప్రజలతోనే మాకు వైద్యశాలలు వద్దు అనే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు ఉద్యోగులు గాని, డబ్బున్న వాళ్లు గాని, ఎవరయినా సరే ఒకప్పుడు ఒక 30, 40 సంవత్సరాల క్రితం అత్యంత critical cases అన్ని కూడా ప్రభుత్వ వైద్యశాలోనే చూసే వారు. వైద్య నిపుణులు అందరూ అక్కడ ఉండేవారు. ఆ రకమైనటువంటి వ్యవస్థ ఇప్పుడు total గా transform అయిపోయినటువంటి పరిస్థితులలో మీరు ఏమి చేస్తారో చెప్పాలి. తరువాత అధ్యక్షా దీనికి అనేక పథకాలు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలు, యాక్సిడెంట్ అయిన వారికి పథకాలు, రక్త దానం చేసేవారికి పథకాలు లేకపోతే స్వచ్ఛంద సంస్థలకు సంబంధించి పథకాలు లేకపోతే వీళ్లందరూ వాళ్ల చేతుల్లో పెట్టేసి ప్రభుత్వం దీనిని ప్రక్కన పెట్టే పరిస్థితి వస్తుంది. బ్లడ్ బ్యాంకులకు సంబంధిచినటువంటి విషయంలోగాని లేదా జనరిక్ మందులు distribute చేసే విషయంలో గాని లేదా యాక్సిడెంట్ అయినటువంటి వారిని వైద్యశాలకు తీసుకువస్తే వారికి అటెండ్ అయ్యేటటువంటి విషయంలో గాని లేదా ఆరోగ్యశ్రీ అని పెట్టి ఈ రకమైనటువంటి పద్ధతులలో ప్రభుత్వం క్రమక్రమంగా తమ యొక్క ప్రవేయాన్ని, involvement ని, బాధ్యత నుంచి దూరం జరిగిపోతున్నటువంటి క్రమం మనం గత 20, 30 సంవత్సరాల చరిత్రలో చూస్తూ ఉన్నాము. వీటన్నింటిని కూడా ఆయా సందర్భాలలో ఉన్నటువంటి ప్రభుత్వాలు ఆయన ఇచ్చినారు, ఈయన ఇచ్చిన దానం అని చెప్పేసి ప్రజలకి ప్రచారం చేసుకోవడం ఏమిటి అధ్యక్షా అర్థం కాదు. ప్రాణాలు, ఆరోగ్యం అనేటటువంటిది మనిషి యొక్క ప్రాథమిక హక్కు. ఈ హక్కుని కాపాడడం, గౌరవించడం చేతకాకుండా వాళ్లకు ఉన్నటువంటి సాంప్రదాయాలతోటో లేదా మూఢ నమ్మకాలతోటో ప్రజలు ఆరోగ్యాన్ని కోల్పోతున్నటువంటి పరిస్థితులలో వారిని వాటి నుంచి బయటకు తీసుకువచ్చే కార్యక్రమాలు కాకుండా ఒక వైపున వాణిజ్యీకరణ చేయడం ఒక వైపున ప్రభుత్వం దీనిని ప్రైవేటీకరణ చేయడం ఒక వైపున నిష్క్రియాపరత్వంగా ఉండటం అనేటటువంటిది ఏది అయితే ఉంటుందో ప్రజల యెడల ప్రజల ప్రాణాల యెడల, ఆరోగ్యం యెడల ప్రభుత్వాలు చేస్తున్నటువంటి పచ్చి మార్కెట్ ఎకానమీలో తలదూర్చి ప్రజల యొక్క ప్రాణాలతో చెలగాటమాడుకునేటటువంటి పరిస్థితి ఉన్నది కాబట్టి నేను మనవి చేస్తున్నది ఏమిటంటే ఏదో నాలుగు ప్రశ్నలు వేయడం దానికి మంత్రి గారు సమాధానం

చెప్పడం అనేటటువంటి అంశంతో కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు కట్టుబడి ప్రజల యొక్క ఆరోగ్యానికి అనుబంధిచబడి మేము ఇంత అభివృద్ధి చేస్తాం ఏమి అధ్యక్షా మీరు 33 సంవత్సరాలు ఉన్నటువంటి యువకులు 28 సంవత్సరాలు ఉన్నటువంటి యువతి వీళ్లయొక్క పరిస్థితి చూస్తే వాళ్ల శారీరక ఆకృతి యొక్క నిష్పత్తి ఎంత అయితే ఉండాలో అంత లేనటువంటి వాళ్లు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 40 శాతం ఉన్నారు. వీళ్లే పిల్లలు కలవారు అధ్యక్షా, వీళ్లు పిల్లలు వాళ్ల బయోమాస్ ఇండెక్స్ సరిగా లేదు. వాళ్లకు పుట్టే పిల్లలు ఇంకా మరింత ఘోరంగా ఉంటారు. మరణించేటటువంటి పిల్లల యొక్క సంఖ్య, తల్లుల యొక్క సంఖ్య పెరుగుతుంది. పరిస్థితులు ఇదే విధంగా ఉంటే, రాబోయేటటువంటి రోజులలో సమాజంలో stunted, గిడసబారిన, అవయవ లోపాలు గల పిల్లలు పుడతారు. అంధత్వం గల పిల్లలు, చెవుడు ఉన్నటువంటి పిల్లలు కూడా పుట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అధ్యక్షా మనం ఆశ్చర్యపోవలసినటువంటి అంశం ఏమిటంటే వివిధ రకాలయినటువంటి అంగవైకల్యం కలిగినటువంటి ప్రజలు 7 శాతం ఉన్నారు. 7శాతం వివిధ రకాలయినటువంటి అంగవైకల్యం కలిగినటువంటి జనాభా కలిగినటువంటి రాష్ట్రం మనది. ఇది ఎంత దారుణమయినటువంటి విషయమో పరిశీలించాలి. వాటికి ప్రత్యేకంగా ఎట్లా మనం చేయాలి, ఏవిధంగా మనం చేయాలి అనేటటువంటిదాని మీద ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది. నేను మనవి చేయదలచుకున్నది ఏమిటంటే మందుల సరఫరా, మౌలిక వసతులు, staff arrangement అన్నింటిని ఒక కొలిక్కి తీసుకురావడం, వీటి మీద ఖచ్చితమైనటువంటి నిఘా పెట్టడం, ఒక ఖచ్చితమైనటువంటి అభివృద్ధి అనేటటువంటిదానిని కొన్ని ప్రామాణాల సాక్షిగా దానిని అభివృద్ధి చేసేటటువంటి దశగా విధానాలు రూపకల్పన చేయడానికి అందరు కలసి ఆలోచన చేసి ఒక inclusive గా ఈ ఆరోగ్యాన్ని ప్రాథమిక మయినటువంటి అంశంగా తీసుకోవాలి అని చెప్పేసి నేను మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెప్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఏ సమాజమైనా కోరుకునేది ఆరోగ్యకరమయిన సమాజం కావాలని అందరూ కోరుకుంటాం. కాని ముఖ్యంగా పేదవాడి విషయానికి వచ్చేసరికి సరైనటువంటి వైద్యం అందక ఇప్పటికీ చాలా చోట్ల బాధ పడుతున్నాము. ప్రభుత్వం కోట్ల కొద్దీ ఖర్చు పెడుతున్నాం, నిధులు ఇస్తున్నాం అని చెప్తున్నారు కాని అది సక్రమంగా అందకుండా ఇప్పటికీ కూడా అనేకమైనటువంటి వైద్యశాలలో ఈ వైద్యం సక్రమంగా అందక పేదవాళ్లు ఇబ్బందిపడుతున్నటువంటి పరిస్థితులు మనం చూస్తున్నాం. ఎందుకంటే పెద్ద పెద్ద గవర్నమెంట్ వైద్యశాలలో కూడా చూస్తున్నాము. అక్కడ ఎట్లా ఉంటదంటే సరైనటువంటి పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ సంబంధిచినటువంటి డాక్టర్లు లేక మనం చాలా పర్యాయాలు చెప్పాం అధ్యక్షా. రాజమండ్రి, A.P Vidya Vidhana Parishad లో అసలు కొంతకాలం అయితే పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ డాక్టర్స్ ఉండేవారు కాదు.

మ.01.20

అప్పుడు మేం ఏదైనా అత్యవసర కేసును రాజమండ్రి ఆసుపత్రికి తీసుకువెళితే, అక్కడి డాక్టర్లు “ రిఫర్ టు కాకినాడ ” అనే వాళ్లు. ఆ రోగిని కాకినాడకు అంబులెన్స్‌లో తీసుకు వెళ్లాలంటే, ‘మీరు డీజిల్ కొట్టించుకోండి, అప్పుడు పంపిస్తాము ’ అనే వాళ్లు. దీన్నిబట్టి పేదవాడికి వైద్యం ఏ విధంగా అందుతుందంటే పరిస్థితి చాలా దారుణంగా ఉంది.

అట్లాగే, జనరేటర్ల విషయం. సమ్మర్‌లో ఆపరేషన్ థియేటర్లలోకి పేషెంట్లు వెళ్లేటప్పుడు, జనరేటర్లకు కూడా డీజిల్ కొనలేని పరిస్థితులుంటున్నాయి. ఆ విషయమై సూపరింటెండెంట్‌ని ప్రశ్నిస్తే, జనరేటర్ల మెయింటెనెన్స్ కోసం మా దగ్గర కొంత డబ్బుంచి, ఖర్చుపెట్టమని ప్రభుత్వం వారు ఇస్తుంటారు. కానీ, ఆ విధంగా ఖర్చు చేయడానికి మా కలెక్టర్ గారు పర్మిషన్ ఇవ్వడం లేదు. అందువల్ల, ఒక్కోసారి మా పాకెట్లో డబ్బులు పెట్టి డీజిల్ వంటివి కొంటున్నాం, చాలా ఇబ్బందులు పడుతున్నాం సార్ అని చెప్పేవాళ్లు. అట్లాగే ఎవరైనా ప్రముఖ నాయకుల జయంతులు, వర్ధంతులు జరిగినప్పుడు, రోగులను పరామర్శించేందుకు వెళితే, అక్కడ ఫ్యాన్లే తిరగడం లేదు. ఫ్యాన్లు అవసరమైతే చెప్పండి, కనీసం మేమైనా డొనేట్ చేస్తామనంటే, లేదండీ అవి మంజూరయ్యాయి, వస్తున్నాయని అంటారు. పేషెంట్ల దగ్గర ఫ్యాన్లే తిరగడం లేదు, డాక్టర్ల రూముల్లో ఏసీలు మాత్రం బాగా పనిచేస్తాయి. పేదవాడున్న దగ్గర ఫ్యాన్లు కూడా పని చేయవు. ఈ హాస్పిటళ్లలో మంచాలు బాగా లేవు. బ్లాంకెట్స్ ఏమిటీ ఇంత దారుణంగా వున్నాయని ప్రశ్నిస్తే, ఉతకడానికి వేస్తున్నామని చెబుతారు. ఈ విధానంలో ఆసుపత్రులు నడుస్తున్నాయి. హాస్పిటళ్లకు వెళ్లినప్పుడల్లా హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలకు సూచనలు కూడా ఇస్తున్నాము. ఆ సూచనలు కూడా వారు పట్టించుకోనప్పుడు, వాళ్ల మీద ఏం యాక్షన్ తీసుకోవాలి, ఏ విధంగా వాళ్లని కంట్రోల్ చేయాలన్నది కూడా ప్రభుత్వం పట్టించుకోకపోతే, ఇంక పేదవాళ్లేం పట్టించుకోగలుగుతాము.

ఒక సోదరుడు చెప్పాడు. గవర్నమెంట్ ఆసుపత్రికి వెళుతున్నావా! గవర్నమెంట్ ఆసుపత్రి ఉంది దేనికి! అనే పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులు ఉండకూడదు. ఇవాళ, ప్రభుత్వ ఆసుపత్రులు చేసే వైద్యం మీద నమ్మకం లేక ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. ఆ నమ్మకం పేద ప్రజలకు కూడా కలగాలి. గవర్నమెంట్ ఆసుపత్రులకు వెళితే మనకు మంచి వైద్యం జరుగుతుందనే నమ్మకం వాళ్లలో తీసుకురావాల్సిన బాధ్యత మన మీదుంది.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీ విషయానికి వచ్చేటప్పటికి దాని అర్థమే మారిపోతోంది. యాక్సిడెంట్ జరిగి హెడ్ ఇంజురీ అయితే ఫలానా ఆసుపత్రికి, కాలికి దెబ్బ తగిలితే ఫలానా ఆసుపత్రికని రోగులు వెళితే, అక్కడి డాక్టర్లు ఏమంటున్నారంటే – మాకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు బాగా పెరిగిపోయాయి. మీకు ఎంత వైద్యం చేసినా సరే, మా బకాయిలు మాకు రావడం లేదు అంటున్నారు. వీళ్లు ఎట్లా తప్పించుకుంటున్నారంటే “ ఈ జబ్బు ఆరోగ్యశ్రీకి వర్తించదు. కాబట్టి, మీరు ప్రైవేటుగానన్నా వైద్యం చేయించుకోండి, లేదా మీ సొంత డబ్బులు కడితేనన్నా మేము వైద్యం చేస్తాము, లేకపోతే, మరెక్కడికన్నా వెళ్లిపోండి ” అని చెబుతున్నారే తప్ప, వారి తీరులో మార్పేమీ లేదు. అట్లాగే, పీజీ డాక్టర్లు ఈ పల్లెటూళ్లలో పని చేయడానికి ఇష్టపడరు. గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా ఖచ్చితంగా టౌన్‌కో, సిటీకో వైద్యం కోసం రావాలే తప్ప, ఏ విధమైన వైద్య సదుపాయాలు ఆ మారుమూల ప్రాంతాల్లో లేవు.

అయితే, ఇక్కడ ఒక విషయమేమంటే– గతంలో ఏదైనా బాగా మారుమూల ప్రాంతాల్లో పీఎంపీలో, ఆర్ఎంపీలో వైద్యం చేస్తుంటే, వాళ్లు తప్పుడు వైద్యం చేస్తున్నారని వారిపై కేసులు పెట్టిన సందర్భం కూడా ఉంది. కాబట్టి, వాళ్ల మీద కేసులు పెట్టి మీరు వైద్యం చేయకూడదు. కానీ, వాళ్లకున్న నాలెడ్జ్‌తో పీఎంపీలో, ఆర్ఎంపీలో ప్రాథమిక చికిత్స చేసి, పేషెంట్‌ని సిటీకి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తే, పేషెంట్ బాగుంటే ఫర్వాలేదు గానీ, చనిపోతే మాత్రం నువ్వే

వైద్యాన్ని చెడగొట్టి రోగిని చంపేశావని, పోలీసు కంప్లెయింటులు పెట్టిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఒకవైపు ఈ పీఎంపీలు, ఆర్ఎంపీలు కేసులకు దడిచి వైద్యం చేయకపోతే, మరోవైపు పీజీ డాక్టర్లు మారుమూల ప్రాంతాలకు వెళ్లకపోతే రోగులకు ఎవరు వైద్యం చేస్తారు? సడెన్‌గా ఎవరికైనా హార్ట్‌ఎటాక్ వస్తుంది. మరి అలాంటప్పుడు ఆ పేషెంట్లని కనీసం టౌనుకు తీసుకువచ్చేంతవరకన్నా రోగి ఉండాలంటే, ఈ పీఎంపీలకు, ఆర్ఎంపీలకు కొంత నాలెడ్జ్ ఉండాలి, వారి సహకారం కూడా ఉండాలి. ఆ పరిస్థితి లేకపోతే, కనీసం ఏ డాక్టరు దగ్గరకు వైద్యానికి వెళ్లాలో కూడా తెలియని పరిస్థితిలో పేషెంట్లు ఉంటారు. అప్పుడు ఈ ఆర్ఎంపీలు, పీఎంపీల సహకారం తప్పక ఉండాలి.

గతంలో దివంగత రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆర్ఎంపీలు, పీఎంపీల మీద ప్రజలకున్న అపోహలను పోగొట్టాలని భావించారు. ఏ వైద్యం వాళ్లు చెయ్యాలి, ఏ వైద్యం వాళ్లు చెయ్యకూడదనేది వాళ్లకు నేర్పాలని భావించారు. కాబట్టే, వాళ్లకి ట్రైనింగ్ ఇచ్చి, ఆ ట్రైనింగ్‌లో వీళ్లందరికీ ప్రైమరీగా వైద్యం చేయడాన్ని నేర్పించి, ఆ తరువాత పరీక్ష పెట్టి, ఆ పరీక్షలో పాసైన వాళ్లకి సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్లని కమ్యూనిటీ ప్యారామెడిక్స్‌గా గుర్తించి, ప్రజలకు వైద్యం చేయించాలని భావించడం జరిగింది. కానీ ఈ లోపు రాజశేఖర్ రెడ్డి గారు పరమపదించడం జరిగింది.

ఆ తరువాత, అక్టోబరు, 2008 లో జీ.ఓ.ఆర్.టి.నెం. 429 ద్వారా హెల్త్ డిపార్టుమెంటు వారు 14 మందితో కమిటీని వేసి, ఆ కమిటీలో హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ, పి.కె.అగర్వాల్ గారి ఆధ్వర్యంలో ఆర్ఎంపీలకు, పీఎంపీలకు లెటర్స్ పంపించి మీరు ట్రైనింగ్‌కు హాజరవ్వాలని వారికి చెప్పడం జరిగింది. అప్పుడు, రాష్ట్రవ్యాప్తంగా 37 కేంద్రాల్లో సుమారు 60 వేల మంది పీఎంపీలు, ఆర్ఎంపీలు ట్రైనింగ్‌కు రావాలని సిద్ధపడినప్పుడు, ఏపీ ప్యారామెడికల్ బోర్డు, హెచ్ఎంఆర్‌టి, వైద్య విధాన పరిషత్తు ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకోవాలని ఒక నిర్ణయం జరిగింది. ఈ ట్రైనింగ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీతోబాటు, ప్యారామెడికల్ బోర్డు సెక్రటరీ పర్యవేక్షణలో జరపాలని ఆ రోజున్న నార్మ్స్‌లో ఆర్ఎంపీ, పీఎంపీలను సర్టిఫైడ్ ప్యారామెడిక్స్‌గా తయారు చేయాలనే ఉద్దేశంతో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గవర్నమెంట్ హాస్పటల్స్‌లో ఈ ట్రైనింగ్ ఇచ్చారు. అలాగే ప్రాక్టికల్స్ కూడా చేయించారు. పీఎంపీలు, ఆర్ఎంపీలకు కూడా గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో వైద్యం నేర్పి, కొంతకాలం వాళ్లని 104 వాహనాల్లో వేసి, కొంత ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. తద్వారా ఈ ఆర్ఎంపీలు, పీఎంపీల మీద ప్రజల్లో ఉన్న అపోహలు పోగొట్టాలనే దృష్టితో వారిని శిక్షణకు తీసుకురావడం జరిగింది. వీళ్లకి గౌరవ వేతనాలేమీ ఉండవు. కాకపోతే, వీళ్లని ప్యారామెడిక్స్‌గా గుర్తించి సర్టిఫికెట్ ఇవ్వగలిగితే, ప్రాథమిక వైద్యం చేయడంలో వాళ్లకు ఎటువంటి ఇబ్బందులూ ఉండవు. వాళ్లు పేషెంట్లను సిటీకో, టౌనుకో తీసుకొచ్చే వరకు సేవ్ చేయగలుగుతారనే భావనతో ఆ రోజున ఈ శిక్షణా కార్యక్రమాన్ని చేయడం జరిగింది.

అలాగే, రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, రాష్ట్రవ్యాప్తంగా ఈ ట్రైనింగ్ కోసం రూ.2 కోట్లు మంజూరు చేశారు. ఈలోగా సడెన్‌గా 07.01.2012 నాడు, మెమో నెం.17685/జె2/2012 ద్వారా ఈ ట్రైనింగ్‌ని ఆపివేయమని ఆదేశాలిచ్చారు. ఆర్ఎంపీలకు, పీఎంపీలకు శిక్షణనివ్వడమన్నది మంచి ఆలోచనే గానీ, మధ్యలో ఎందుకు ఆపివేయమన్నారో నాకైతే అర్థం కాలేదు. దాని తరువాత, తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో కూడా వీరందరికీ ట్రైనింగ్ ఇచ్చి, సర్టిఫికెట్‌లు కూడా ఇస్తామన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీ, కమ్యూనిటీ ప్యారామెడిక్స్‌కు శిక్షణ ఇచ్చి,

పరీక్ష నిర్వహించి, పాసైన వారికి ప్యారామెడికల్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు మంజూరు చేసి, ప్రథమ చికిత్సలు చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పడం జరిగింది. అలాగే, 104, 108 వాహనాల్లో కూడా వీరిని ఉద్యోగస్తుల్ని చేస్తామన్నారు. ఈ పేద రోగులను దృష్టిలో పెట్టుకుని, ఖచ్చితంగా పీఎంపీలకు, ఆర్ఎంపీలకు శిక్షణనిస్తామని మీరు ప్రామిస్ చేశారు కాబట్టి, వారికి ఆ విధంగా ట్రైనింగ్ ఇచ్చి, ప్రాక్టికల్స్ నేర్పించి, సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్లు ప్రాక్టీస్ చేసుకోవడానికి అర్హత సంపాదించుకుంటే, తద్వారా అత్యవసర సమయాల్లో వాళ్ల ద్వారా ప్రజలకు మంచి వైద్యం అందుతుందనేదే మా భావన.

మేము పీఎంపీలు, ఆర్ఎంపీల గురించి ఆలోచించడం లేదు. అత్యవసర సమయాల్లో రంపచోడవరం, రాజమండ్రి రూరల్, ఇంకా ఇతర మారుమూల ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వచ్చే దాకా వాళ్లు బ్రతకాలి. బ్రతకడానికి ప్రాథమిక చికిత్స చేయాలి. ఆ విధంగా చేయడానికి ఈ పీఎంపీలకు, ఆర్ఎంపీలకు శిక్షణనిప్పించడం ద్వారా, వాళ్లకి అర్హత కల్పించడం ద్వారా వారు కూడా ధైర్యంగా ప్రాథమిక చికిత్సలు చేయగలుగుతారు. ఎందుకంటే, సర్టిఫికెట్ అంటూ ఉంటే, ఏదైనా తేడా వచ్చినా, ఈ పోలీసులు వేధిస్తారనే భయం లేకుండా వారు ధైర్యంగా ముందుకు రావడానికి అవకాశముంటుంది.

మ.1.30

ఇచ్చిన మాట ప్రకారం మంచి కార్యక్రమాలు చేస్తే పేదవాడికి మన వైద్య విధానంలో కొంత వెసులుబాటు కల్పించిన వాళ్లమవుతామని నేను మనవి చేస్తున్నాను. వైద్య విధానంలో చాలా మార్పులు చేయాలి. ప్రభుత్వాసుపత్రులలో ఎమ్ఆర్ఐ స్కానింగ్ పరికరాలు పెట్టారు. కానీ, ఆపరేటర్లు లేరు. ఎవరైనా స్కానింగ్ తీయించుకుందామని వెడితే, అక్కడి వాళ్లు కొంచెం బయట తీయించుకువస్తారా అని అడుగుతున్నారా? పోనీ, బయట తీయించుకుందామని వెడితే రూ. 500 లు, రూ. 1000 లు అడుగుతున్నారు. పేదవారు అది కూడా భరించలేని స్థితిలో ఉన్నారు. మేము తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలతో పాటు మంచి మంచి స్కానింగ్, ఎక్స్‌రే మిషన్లు వాటితో ఆపరేటర్లు కూడా కావాలి. టెక్నీషియన్లు లేకపోతే చాలా ఇబ్బందిగా ఉంటుంది. గైనిక్ వార్డులలో మగవాళ్లు ఉంటున్నారు. రాజమండ్రిలోని ఏ.పి. వైద్య విధాన పరిషత్తు పేరు చాలా గొప్ప. కానీ, డాక్టర్లు ఉండరు. ఏమన్నా అంటే రిఫర్ టు కాకినాడ అంటారు. గ్రాంట్ ఇస్తున్నాము, డబ్బులు మంజూరు చేస్తున్నాము అంటే అక్కడ వైద్య సదుపాయాలు సరిగ్గా ఉండాలి కదా! ఆడవాళ్ల పురుళ్ల వార్డులో కూడా నలుగురు డాక్టర్లు ఉండాలి. నలుగురికి ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా మగవాళ్లు. కొంతమంది ఆడవాళ్లు ఆ ఆసుపత్రికి రావడం ఇష్టపడక వేరే ఆసుపత్రులకు వెడుతున్నారు. ఆర్థోపెడిక్ సర్జన్ లేరు. నియో-నాటలజీకి సంబంధించి ఇంక్యుబేటర్స్ పెట్టామని మంత్రివర్యులు అంటున్నారు, కానీ, నియో-నాటలజీకి పాసయిన డాక్టర్లు ఒక్కరు కూడా లేరు. అందరూ ఎమ్‌బిబిఎస్‌లే ఉన్నారు. వారు ఏం చేయగలరు? మా సోదరుడు నియో-నాటలజీ స్పెషలిస్ట్ కాబట్టి నాకు ఈ విషయం కొంత తెలుసు. నెలలు నిండకుండా ముందుగానే పుట్టిన పిల్లలను ఇంక్యుబేటర్స్‌లో పెట్టి నెలలు నిండే వరకూ కాపాడుతుంటారు. దానిని ఆపరేట్ చేసే స్పెషలిస్ట్‌లు కావాలి. ఎమ్‌బిబిఎస్‌లు చేస్తామంటే is it a reasonable thing? తలనెప్పి అని రోగి వస్తే అంటే వేరే మందు ఇస్తే ఎలా? ఎమ్‌బిబిఎస్‌లు వాళ్ల వైద్యం వరకూ వాళ్లకు ఫరవాలేదు. కానీ, ఇటువంటి ప్రత్యేక పరిస్థితులకు మాత్రం అందుకు సంబంధించి ప్రత్యేక నిపుణులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ఏ

పి.జి. డాక్టరును ఇవ్వాలి అనేది సరి చూసుకోకపోతే ఎన్నాళ్లైనా ఈ వైద్య విధానం ఇలాగే ఉంటుంది. నేను గత 15 సంవత్సరాల నుండి రాజమండ్రి ఆసుపత్రిని చూస్తున్నాను. ఎప్పుడూ గొడవ పెడుతూనే ఉన్నాము. డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో చెబుతూనే ఉన్నాము. శానిటేషన్ గురించి 60 మంది కావాలని సూపరింటెండెంట్ గారు అడిగితే, కలెక్టరు గారు 40 మందిని ఇచ్చారు. వారితో ఎక్కడ శానిటేషన్ జరుగుతుందండీ? చుట్టూ ఉన్న డ్రైనేజీ, బాత్రూములు దుర్గంధంతో నిండి ఉంటాయి. అక్కడకు వస్తేనే జబ్బులు వచ్చేలాగా ఉంటే, జబ్బులను నయం చేసుకోవడానికి ఆసుపత్రులకు వచ్చేవాళ్ల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆలోచించండి. డబ్బున్నవాళ్లు ఎక్కడికైనా వెళ్లి వైద్యం చేయించుకుంటారు. కానీ, ఏ రోజు కారోజు కూలీ పని చేసుకుని బ్రతికే పేదవాడు ఏ విధంగా వైద్యం చేయించుకుంటాడు? అసలైన వారికి వైద్యం అందకపోతే ఆరోగ్యవంతమైన సమాజం ఏ విధంగా ఏర్పడుతుంది. కాబట్టి, దయచేసి వీటిని మార్పు చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. రాజమండ్రి ఆసుపత్రిలో ఎక్కువగా లీగల్ మెడికల్ కేసులు వస్తుంటాయి. యాక్సిడెంట్స్ అయిన కేసులు, పోస్ట్‌మార్టమ్ చేయవలసిన వి, పోలీసు కేసులు ఎక్కువగా ఉంటాయి. అక్కడ ఉన్న డాక్టర్లకు ఆ వర్క్ చేయాలంటే ఇబ్బంది కలుగుతుంది. అందువల్ల ఇక్కడ చేసే కంటే బయట ఎక్కడైనా చేసుకోవచ్చు అని చాలా మంది డాక్టర్లు ఇక్కడకు రావడానికి ఇష్టపడడం లేదు. కాబట్టి, ఫోరెన్సిక్ ల్యాబ్‌కు సంబంధించి స్టాఫ్‌ను ఇవ్వగలిగితే అక్కడ ఉన్న డాక్టర్లకు వర్క్ లోడ్ తగ్గుతుంది, అప్పుడు ఇక్కడే ఉండి పని చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇటువంటి వాస్తవాలను గౌరవ మంత్రిగారి ముందు ఉంచాము. కాబట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. PMP, RMP ల గురించి మ్యానిఫెస్టోలో ఉంది. దానిని త్వరగా ప్రారంభించి, శిక్షణ ఇప్పించాలని కోరుతున్నాను. వారందరికీ అనుభవం ఉన్నది కాబట్టి, ట్రైనింగ్ ఇచ్చేటప్పుడు వారి సర్వీసులు ఆయా ఆసుపత్రులలో ఉపయోగపడతాయి. 104 విషయంలో కూడా వీరినే ఏర్పాటు చేసినట్లయితే, అక్కడ కూడా వీరి సేవలు ఉపయోగపడతాయి. వారి సర్వీసులు ఉపయోగపడతాయి, అనుభవం వస్తుంది, వారికొక సర్టిఫికేట్ కూడా వస్తుంది, తద్వారా వారు ప్రాక్టీస్ చేసుకోవడానికి హక్కు ఉంటుంది. కాబట్టి, వీలైనంత త్వరగా వారికి ఈ అవకాశం కల్పించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: We will continue the discussion after lunch. Now, the House will meet after Lunch break at 02.30 p.m.

(Then the House adjourned at 1.37 p.m. to meet again at 2.30 p.m.)

2.30 PM

(భోజన విరామానంతరం, మ. 2.33 ని.లకు సభ ప్రారంభమైనది. గౌరవ ఉపాధ్యక్షులు అధ్యక్షస్థానం వహించారు.)

**ANNOUNCEMENT**

MR. DEPUTY CHAIRMAN:

I am to announce to the House, that the answers pertaining to 45 Starred Questions, 2 Un-starred Questions & Short Notice Questions, which were not included in the Business, on any day till 6-9-2014, are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are hereby, directed to furnish the replies directly to the Members as regards the remaining Starred, Un-starred, Short Notice Questions, Notices under Rule 70 and Rule 311, which were admitted and communicated to the Departments, for which answers have not been furnished.

Now, I will take up Item No.IV, Short Discussion on “Medical & Health.”

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, ఆరోగ్యశాఖకు సంబంధించి లఘుచర్చపై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రప్రథమంగా మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. “ఆరోగ్యమే మహాభాగ్యం” అనేది ఒక ఆర్యోక్తి. ఆరోగ్యశాఖకు సంబంధించి చూసినట్లయితే, నాణ్యమైన, సత్వరమైనటువంటి వైద్యసేవలను రోగులకు అందించడంలో ప్రధానమైన భూమికను వైద్యశాఖ పోషిస్తుంది. సమాజంలో వైద్య మరియు విద్యరంగానికి ఒక ప్రముఖమైన స్థానం ఉంది. ఒక మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏ కార్యక్రమం అయినా సఫలీకృతం అవడానికి అవకాశముంటుంది. ప్రభుత్వం వైద్యశాఖకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. “వైద్యో నారాయణో హరి” అనే నానుడి ఉంది. సమాజంలో వారికున్న స్థానం, గుర్తింపు చెప్పనలవి కాదు. దైవంతో సమానంగా కొలవబడే వారిలో వైద్యులు కూడా ఉన్నారు. కానీ, దురదృష్టవశాత్తూ, రాష్ట్రంలో మరియు దేశంలో వైద్యం అనేది వ్యాపార దృక్పథంతో నడుస్తుంది తప్ప సమాజానికి సేవచేయాలనే సేవాతత్పరత అనేది రోజురోజుకీ సన్నగిల్లుతుందనేది నా అభిప్రాయం.

మనరాష్ట్రంలో ఆసుపత్రులు ఏవిధంగా నడుస్తున్నాయని చూసినట్లయితే, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ చూసినట్లయితే అవి అత్యంత దయనీయంగా, అత్యంత బాధాకరంగా ఉన్నాయి. “ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లున్నారు, సిబ్బంది ఉన్నారు, కావలసిన మందులు లభ్యంగా ఉన్నాయని” ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు చెబుతున్నాయి కానీ, అక్కడకు వెళ్లి చూస్తే, ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఉన్న అపరిశుభ్రత, అక్కడున్న పరిస్థితులు కానీ ఆ ప్రాంతానికి వెళ్లడానికే భయపడే రీతిలో ఉన్నాయి. ఆ ఆసుపత్రుల్లో

పనిచేసే వైద్యులు ఆ ప్రాంతంలో కాకుండా ఎక్కడో పట్టణం నుంచి రోజూ వచ్చి వెళుతూ ఉంటారు. అది కూడా వారానికి ఒకసారి లేదా రెండుసార్లు చుట్టం చూపుగా ఆ ఆసుపత్రులకు డాక్టర్లు వచ్చి వెళ్లిపోయే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. ఆ ఆసుపత్రులలో రోగులకు వైద్యసేవలను అక్కడున్న కాంపౌండర్లు, అసిస్టెంట్లు మాత్రమే అందించడం జరుగుతోంది. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం సరిగా అందదు, 'ఆరోగ్యశ్రీ' కార్డు ద్వారా కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోవడం మంచిదని" ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై జనాల్లో ఒక విధమైన ఏహ్యాభావం కూడా ఉన్నది. దానివల్ల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల సరైన వైద్య సేవలనందించలేని పరిస్థితి కూడా ఉంది. ఈ రాష్ట్రంలో ఉన్న జనాభా సుమారు 4.94 కోట్లమంది ఉంటే, 4.53 కోట్లమందికి కార్డులున్నాయి. అంటే, 90 శాతం మందికి ఆరోగ్యశ్రీ పథకం క్రింద రాష్ట్రప్రభుత్వం తరపున సేవలందించే పరిస్థితుల్లో ఖచ్చితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉంది. దానికి సంబంధించిన చర్యలను రాష్ట్రప్రభుత్వం తీసుకోవాలి. ఈరోజునే రాష్ట్ర వైద్యశాఖామంత్రిగారు రాష్ట్రంలో ఎక్కడెక్కడ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయో, వాటి గణాంకాలు జిల్లాల వారీగా పొంది ఆ డాక్టర్ల పోస్టులను వెంటనే భర్తీచేయడానికి సత్వర చర్యలు తీసుకోవాలి.

భవిష్యత్తులో నవ్యాంధ్రప్రదేశ్‌గా మన రాష్ట్రాన్ని నిర్మించుకోవాలనే తాపత్రయంతో, ఉత్సుకతతో యావత్ భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో అన్ని దేశాలు మనవైపు చూడాలని చేస్తున్న ఈ భావనకు దగ్గరగా రావాలంటే అటువంటి చర్యలను ప్రభుత్వం చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను బలోపేతం చేయాలని నేను తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో సుమారు 1,062 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 120 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, ఏరియా ఆసుపత్రులలో, జిల్లా స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక ప్రక్క చూస్తే మందుల కొరత, మరొక ప్రక్క చూస్తే డాక్టర్ల కొరత, ఇంకొక ప్రక్క చూస్తే అపరిశుభ్రత ఉన్నాయి. మనిషి అక్కడికి వెళ్లడానికి ఇష్టంలేని పరిస్థితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఉన్నాయి, ఎందుచేత? మనం నిధులను ఖర్చు చేస్తున్నాము, కానీ, అవి సద్వినియోగం కాకపోవడం వల్ల, సరైన నిబద్ధత లేకపోవడం వల్ల అక్కడున్న డాక్టర్లు, సాంకేతిక సిబ్బంది మొదలైనవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏమీ చేయనక్కర్లేదు, వారు ప్రయివేటు డాక్టర్లుకు చూపించుకుంటారులే అనే విధమైన నిర్లిప్తతతో ఉన్నారు. దానివల్ల ఈనాడు రాష్ట్రంలో ఈ విధమైన పరిస్థితి ఏర్పడింది. ఏరియా ఆసుపత్రులు, జిల్లాస్థాయి ఆసుపత్రులను పరిపుష్టం చేయవలసిన ఆవశ్యకత ఉంది.

ఆరోగ్యశ్రీ పథకానికి మనం కోట్లాది రూపాయలను ఖర్చుచేయడం జరుగుతోంది. రోజురోజుకీ ఆ నిధులు పెరుగుతున్న పరిస్థితిని కూడా మనం చూస్తూ ఉన్నాము.

మ.2.40

అధ్యక్షా, ఆరోగ్య శ్రీ ద్వారా, ఆరోగ్య శ్రీ కార్డు కలిగిన వారు రూ.2.00 లక్షలలోపు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకునే అవకాశాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. కానీ ప్రతి జబ్బుకూ అక్కడికి వెళ్లవలసిన అవసరం లేదు. ప్రాథమిక, ద్వితీయ స్థాయి వైద్యశాలలను

పటిష్టం చేసినట్లయితే కొన్ని చిన్న చిన్న జబ్బులకు ప్రాథమిక, ద్వితీయ స్థాయి వైద్యశాలలకు వెళ్లే అవకాశం ఉంటుంది. తద్వారా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో రద్దీని తగ్గించడానికి, మన హాస్పిటల్స్‌లో మౌలిక వసతుల కల్పనను పెంచుకోవడానికి వీలవుతుంది, ఆ దిశగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆరోగ్య శ్రీ పథకానికి ఎంపానల్‌మెంట్‌గా ఉన్న ఆసుపత్రులలో కూడా పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. అన్ని జబ్బులకీ అక్కడికే వెళ్లడం, డబ్బులన్నీ ఎంపానల్‌మెంట్ ఉన్న హాస్పిటల్స్‌కే చెందేటట్లు చేయడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. ప్రతి జిల్లాల్లోని హాస్పిటల్స్‌ను పరిపుష్టం చేయాలి, వెంటలేర్స్ కానీ, ఇతర పరికరాలు, స్కానింగ్ మిషన్స్, ఎక్స్‌రే మిషన్స్ వంటి అధునాతన సౌకర్యాలను  ఏర్పాటు చేయాలి. కొన్ని చోట్ల అలాంటి ప్రయోగాలు చేశారు. కానీ వాటిని ఉపయోగించడానికి సరైన సాంకేతిక నిపుణులు లేరనే నగ్న సత్యాన్ని తెలియజేస్తున్నాను. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా శ్రద్ధ వహించి పర్యవేక్షణ చేయాలి. నాకు తెలుసు, మంత్రి గారు వచ్చిన తరువాత రాజమండ్రి మరియు ఇతర ఎన్నో ప్రాంతాలను పర్యటించి అక్కడి ఆసుపత్రులలోని లోపాలను కనుగొని వాటిని పరిష్కరించడానికి ఆయన చూపుతున్న చొరవ, ఉత్సాహం అభినందనీయం. జిల్లాస్థాయి ఆసుపత్రులలో 20 శాతం కూడా వైద్యం జరగడం లేదు, అటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో 80 శాతం వైద్యం జరుగుతూ డబ్బులన్నీ అక్కడికే వెళుతున్నాయి. కనుక జిల్లాస్థాయిలోని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి.  నామమాత్రంగా ఒకటి, రెండు వెంటిలేటర్లు ఏర్పాటు చేయడం కాకుండా, జిల్లా కేంద్రాల్లో కనీసం 20 వెంటిలేటర్లనైనా ఏర్పాటు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు అవకాశం లేకుండా సాంకేతిక నిపుణులను ఏర్పాటు చేసినట్లయితే ప్రజల ఆరోగ్యానికి మనం భరోసా ఇచ్చినట్లవుతుంది. అప్పుడు ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని బోధనకు సంబంధించిన వైద్యశాలల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల కొరత ఎంత దారుణంగా ఉందో మనం పత్రికా ముఖంగా చూస్తున్నాం. ఒక ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టరు, మరియొక ఆసుపత్రిలో కూడా ఎన్‌రోల్‌మెంట్‌ను కలిగి ఉన్నాడు. అంటే వైద్య వృత్తిని చేపట్టాలనే తపనతో, తృష్ణతో, ఆకాంక్షతో చేరే విద్యార్థికి సరైన శిక్షణ, బోధన లేకపోవడం వల్ల, అధునాతన విద్యను నేర్చుకునే అవకాశం లేనటువంటి పరిస్థితులలో, ఈ రాష్ట్రంలో ఏ విధంగా ప్రగతిని సాధిస్తాం, రోగాలను ఏ విధంగా నిర్మూలిస్తామని అడుగుతున్నాను.

MR. CHAIRMAN : Please conclude.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సూచన చేయదలచుకున్నాను. యావత్ భారతదేశంలోనే దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న సామాన్యునికి, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ప్రతి సామాన్యుడికి వైద్యంతోపాటు మందులు ఉచితంగా ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. దానికి సంబంధించి జెనరిక్ మెడిసిన్స్ ప్రవేశపెట్టాలనే ఉద్దేశ్యంతో అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోనూ ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది, దాన్ని ప్రభుత్వమే నిర్ధారించాలి. జరనల్ మెడిసిన్స్‌కి, జెనరిక్ మెడిసిన్స్‌లో కాంపొనెంట్స్ ఒకే మాదిరిగా ఉంటాయి, కానీ కేవలం బ్రాండ్ పేరు వేరే విధంగా ఉంటుంది. అంతేగాక జెనరిక్ మెడిసిన్స్ తక్కువ ఖర్చుతో రూ.50 అయ్యేవి రూ.5, 10 లకే లభిస్తాయి. కనుక మందులను ఉచితంగా ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద కష్టమేమీ కాదు. అన్ని ప్రాథమిక, మధ్యస్థాయి ఆసుపత్రులలో జెనరిక్ మెడిసిన్స్‌ను అందుబాటులోకి తెచ్చి సామాన్య, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా అందించేట్లు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మిమ్మల్నికోరుతున్నాను.  సమయంలేనందున ఇంతటితో ముగిస్తున్నాను.

(వైస్ చైర్మన్‌గారు డా.ఎం. గేయానంద్ గారిని చర్చకు ఆహ్వానించినప్పుడు ఆర్థిక మంత్రిగారు 14వ ఫైనాన్స్ కమీషన్‌కు వెళ్లాల్సినందున బిల్లు అనంతరం చర్చను కొనసాగించవలసిందిగా వైస్ చైర్మన్ గారిని కోరుతూ, ముందుగా అప్రాప్రియేషన్ బిల్లును సమర్పించడానికి సభ్యులు అనుమతించాల్సిందిగా ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కామినేని శ్రీనివాస్ గారు కోరారు. సభ్యులు అందుకు అంగీకరించడంతో ఆర్థిక శాఖమంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు అప్రాప్రియేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు.)

## ప్రభుత్వ బిల్లులు – అప్రాప్రియేషన్ బిల్లు

L.A.Bill No.8 of 2014:

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, సభ్యులు అప్రాప్రియేషన్‌బిల్లును సమర్పించడానికి అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2014 (L.A.Bill No.8 of 2014)" be taken into consideration.

MR. DEPUTY CHAIRMAN: Motion moved. Now, discussion on consideration of the Bill.

శ్రీ పాలడుగు వెంకటరావు : అధ్యక్షా, నేను అనేక బడ్జెట్‌లు చూస్తూ వచ్చాను. రాను రాను బడ్జెట్ ఫ్యాన్సీగా తయారవుతున్నది. జీరో ట్యాక్స్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం గొప్పగా భావిస్తున్నారు. అసలు ట్యాక్స్‌లు లేకుండా సమాజాన్ని నడపడం ఎలాగో నాకు అర్థం కావడం లేదు. ఎక్సైజ్, సేల్స్, ఇన్ ట్యాక్స్ వంటి ట్యాక్స్‌లు ఉన్నాయి. అనేక రంగాల మీద మనం ట్యాక్స్ వేయాల్సిన అవసరం ఉంది. పెద్ద, పెద్ద వర్గాల ప్రజల ఆస్తులలో కొంత ప్రజలకు పంచాలంటే, అది ప్రభుత్వం ద్వారానే జరగాలి. కనుక ప్రభుత్వం వారి వద్ద నుండి కనీసం 30 శాతంమైనా పన్నుల రూపంలో తీసుకోవాలి. రాష్ట్రం నడవడం కోసం ఏ ఏ రూపాల్లోనైనా ట్యాక్స్ వేయాల్సిన అవసరం ఉంది, పన్నులు వేయకుండా ప్రభుత్వ నడవడం కష్టం. అలాకాని పక్షంలో ఉన్న కొన్ని నిధులతో ప్రజలకు కావాల్సిన అవసరాలను సంతృప్తిపరచడం సాధ్యమయ్యే పని కాదు. అది మీరు, మేము అని కాకుండా ఎవరి వల్ల సాధ్యమయ్యే పని కాదు. కనుక మన సమాజం కొంత భరించాల్సిన అవసరం ఉంది. పెద్ద సమాజం మనకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. హైదరాబాదు, విజయవాడ వంటి పెద్ద నగారాల్లో పెద్ద వాళ్ల ఆస్తులను చూస్తుంటేఆశ్చర్యం వేస్తుంది, వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మంచినీళ్లు త్రాగుతారు, కానీ ఒక కుళాయికి రూ.2000 అడిగితే ఇవ్వడానికి ముందుకు రారు.

మ 2.50

ఇంట్లో మాత్రం 25, 30 మంది ఉంటారు. కానీ కుళాయికి ఒక రు.2000 చెల్లించమంటే మాత్రం చెల్లించరు. ఇలాంటిచోట పన్నులు వసూలు చేయకపోతే నష్టపోయేది ప్రజలు, రాష్ట్రం. రాష్ట్ర ప్రభుత్వం పన్నులు, పెనాల్టీ వేసినప్పుడు కొంతమంది వెంటనే హైకోర్టుకెళ్ళి స్టే తెచ్చుకుంటారు. నేను డిపార్టుమెంట్స్‌లో రివ్యూ చేసినప్పుడు హైకోర్టులో రు.30,000 కోట్లకి సంబంధించిన కేసులున్నాయని తెలిసింది. ఈ లిటిగేషన్‌ను ఎన్ని సంవత్సరాలైనా పొడిగించడం వారికిష్టం. ఈ కేసులకు సంబంధించి సింగిల్ పేమెంట్‌లో ప్రభుత్వానికి డబ్బులు కట్టేస్తే కేసులెత్తేస్తామని అంటే ఇవాళ కనీసం రు.10,000 కోట్లు అయినా ప్రభుత్వ ఖజానాకు రావాలి. అలా చేయకపోతే ఈ లిటిగేషన్‌ను ఎన్ని సంవత్సరాలైనా కొనసాగించే శక్తి ఉన్నటువంటి సంపన్నులు వారు. కాబట్టి దీనిలో మీరేదైనా స్టాండ్ తీసుకోవాలి. మీరు రిజిస్ట్రార్‌తో మాట్లాడి ఈ సమస్యను అధిగమించవచ్చు.

అలాగే ఒక గ్రామాన్ని తీసుకుంటే అక్కడున్న స్పిన్నింగ్‌మిల్లు యజమాని పన్నులు కట్టకపోతే ఆ గ్రామం ఏ విధంగా మనుగడ సాగించాలి? కరెంటు, నీళ్ళు ఎలా వస్తుంది? ఏ ఏ గ్రామంలో ఏ పరిశ్రమలున్నాయి? ఏ పరిశ్రమలవారు ఏమేమి కడుతున్నారనేది ప్రభుత్వం

తెలుసుకోవాలి. పది రూపాయలు పంచాయతీరాజ్‌లో వాళ్ళకిస్తే వాళ్ళు పట్టించుకోకుండా వెళ్ళిపోతున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం కలుగుతోంది.

MR. DEPUTY CHAIRMAN: Please conclude.

శ్రీ పాలడుగు వెంకట్రావు : పన్నులు లేకుండా కరెంటు, నీటి సరఫరా చేయలేరు. ఏరియాను బట్టి పన్నులంటారు. దానివల్ల అధిక ఆదాయం పొందుతున్న పరిశ్రమలకు కూడా ఏరియాను బట్టి తక్కువ పన్నులే వేయడం జరుగుతోంది. అందుకే పట్టణాలు, గ్రామాలకు మీరు సెల్ఫ్ ప్రొటెక్షన్‌గా నిలబడి వాళ్ళతో మాట్లాడాలి. కోర్టులో ఎన్ని కేసులున్నాయి? స్టే ఎంతమంది తీసుకున్నారు అనే విషయాలమీద దృష్టిసారించి ఆయా ప్రాంతాలను బలోపేతం చేయాల్సిన అవసరముంది. లేకపోతే ప్రభుత్వం నష్టపోతుంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖామాత్యులు అపారమైన అనుభవం కలిగిన వ్యక్తి. అనేక సందర్భాలలో బడ్జెట్ ప్రవేశపెట్టినటువంటివారు. ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ, బడ్జెట్‌లో డిపార్టుమెంట్స్‌కు సంబంధించిన కేటాయింపులు చూసినట్లయితే కొన్నిచోట్ల నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. బడ్జెట్ అంచనా రు.1,11,824 కోట్లు అన్నారు. అందులో ప్రణాళికేతర వ్యయంగా రు.85,151 కోట్లు, ప్రణాళికా వ్యయంగా రు.26,673 కోట్లు కేటాయించారు. కొన్ని అణగారిన వర్గాలకు కేటాయించాల్సిన నిధుల విషయంలో శ్రద్ధ వహించలేదని నా అభియోగం. ఎందుచేతనంటే ఇదే రాష్ట్రం గడిచిన సంవత్సరంలో షెడ్యూల్డు కులాలు, తెగలకు సంబంధించి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల జనాభా 84.45 లక్షలు, అంటే రాష్ట్ర జనాభాలో 17.1 శాతం. షెడ్యూల్డ్ తెగల జనాభా 26.31 లక్షలు. అంటే రాష్ట్ర జనాభాలో 5.33 శాతం. షెడ్యూల్డ్ కులాలకు రు.2657 కోట్లు, షెడ్యూల్డ్ తెగలకు రు.1150 కోట్ల నిధులు కేటాయించారు. ఇటువంటి అణగారిన వర్గాలకు చేయూతనివ్వకపోతే వాళ్ళని ఉన్నత వర్గాలతో సమానంగా తీసుకెళ్ళే పరిస్థితి ఏ విధంగా వస్తుంది? ఈ రాష్ట్రంలో ఉన్న దారిద్ర్యాన్ని నిర్మూలించాలని, వారికి కూడా సమానమైన హక్కులు కల్పించి, సమానమైన ఆర్థిక ప్రగతిని తీసుకురావాలని ఎన్నో ఉపన్యాసాలు చేసే మనం, చట్టం చేసిన తరువాత కూడా వారికి కేటాయించాల్సిన నిధులు కేటాయించకపోవడంవల్ల, వారి పరిస్థితి ఎంతో దయనీయంగా ఉందనే అభిప్రాయాన్ని కొంతమంది సభ్యులు వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన జరిగింది. నిన్ననే శాసనమండలిలో కూడా రాజధాని అనేది విజయవాడ సమీపంలో ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది. నిన్న నా ప్రసంగంలో కూడా నేను సమర్థించి, ఆహ్వానించాను. ఎందుచేతనంటే అన్ని ప్రాంతాలకి కూడా సమదూరంలో ఉండి, ఇప్పటికే మౌలిక వసతులు కలిగినటువంటి ప్రాంతంలో పెట్టినట్లయితే రాబోయే రోజులలో అందరికీ సౌలభ్యంగా ఉంటుందని మనందరమూ కూడా అనుకున్నాము. కానీ భూసేకరణ విషయంలో కొంచెం ఇబ్బందులున్నాయనే విషయం వారికి తెలియంది కాదు. రాజధాని కొరకు సుమారుగా 15,000 హెక్టార్లు, అంటే 37,500 ఎకరాల భూమిని సేకరించాలంటే ఎంతవరకూ సాధ్యమవుతుంది? రైతాంగమంతా కూడా మనకి సహకరిస్తారా? మా సహకారమైతే తప్పనిసరిగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ఇప్పటినుంచే మనం దీనిపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరముంది. అలాగే భవిష్యత్తులో అన్నీ కూడా సక్రమంగా జరిగినప్పుడే, చక్కని మౌలిక వసతులతో కూడిన రాజధాని నిర్మాణం జరుగుతుంది.

అదేవిధంగా కాకినాడలో, గంగవరంలో ఎల్.ఎన్.జి పెడ్తామన్నారు. దీనివల్ల అక్కడి పారిశ్రామిక రంగాన్ని, సుమారు 975 కిలోమీటర్లు ఉన్న తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరముంది. పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్ళాలి. ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలోనే కాదు అభివృద్ధిలో కూడా ముందుండాలని మనసా, వాచా, కర్మణా మేము కోరుకుంటున్నాం. పెట్రోలియం కారిడార్, విశాఖపట్నం నుండి చెన్నై వరకు ఉన్న కారిడార్ ఇవన్నీ చూడడానికి చాలా బాగున్నాయి. అయితే ఇది అంత సులభమైన పనికాదు. దీనికి అందరూ కూడా భాగస్వాములై అహర్నిశలూ కృషిచేసి, సమర్థించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

03.00pm

దానికి అందరూ కూడా భాగస్వాములు అయ్యి, అహర్నిశలుకృషి చేసి దానికి అందరూ కూడా సమర్థించాలని ఈ సందర్బంగా తెలియజేస్తున్నాను. పారిశ్రామిక రంగంమీద ఎక్కువగా శ్రద్ధవహించాలి. మరీ ముఖ్యంగా కొత్త రాష్ట్రం వచ్చింది. సమైక్యరాష్ట్రంలోనే ఉన్న ప్రముఖ సంస్థలన్నీ హైదరాబాదు చుట్టుప్రక్కల ప్రాంతాలలోనే పరిమితమయ్యాయి. కాబట్టి మన ప్రాంతంలో ఏరకమైన అభివృద్ధి జరగలేదు. మన ప్రాంతంలో ఉపాధి, ఉద్యో గ అవకాశాలు కల్పించవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం మీద ఉంది. పరిశ్రమలు వచ్చినప్పుడే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సమకూరుతాయి. కాబట్టి పరిశ్రమలను ఆకర్షించే రీతిలో రాష్ట్రప్రభుత్వం వారికి రాయితీలు ఇవ్వాలి. అదేవిధంగా కేంద్రప్రభుత్వం మనకు చేసిన హామీలను నెరవేర్చే విధంగా ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉంది. నీటిపారుదల రంగం విషయంలో పోలవరం ప్రాజెక్టు మనకు ఒక జీవనరేఖ వంటిది. It is like a life line not only for the State, but also for the adjourning States. ఈ ప్రాజెక్టు త్వరగా మనం పూర్తిచేసుకున్నట్లయితే ఆ ప్రాంతాలన్నీ కూడా సస్యశ్యామలమవుతాయి. సుమారుగా 65 శాతం ప్రజానీకం ఈ ప్రాజెక్టు మీద ఆధారపడిన పరిస్థితులలో దానికి కావలసిన వనరులను సమకూర్చుకోవడానికి , విద్యుత్ ఉత్పత్తిలో అది దోహదపడుతున్న పరిస్థితులలో వీటన్నింటిమీద శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకత ఉందని తెలియజేస్తున్నాను. నిత్యావసరవస్తువుల ధరలు పెరుగుదల విషయంలో ఎప్పటికప్పుడు అదుపుచేయవలసిన ఆవశ్యకత ఉంది. Market intervention విషయంలో ప్రభుత్వం తరఫున కొన్ని నిధులు దానిలో పెట్టండి. ఎప్పుడైతే ఈ నిత్యావసరవస్తువుల ధరలు పెరుగుతాయో వాటిని అదుపు చేయడానికి ఆ నిధులను ఖర్చుపెట్టి, సంబంధిత జిల్లాలలో కలెక్టర్స్‌కి ఆదేశాలు ఇవ్వండి, సంబంధిత నిత్యావసర వస్తువులన్నీ కూడా సరసమైన ధరలకు అందేలా చూడండి. ఈ విధంగా నిధులు కేటాయించినప్పుడు, దానికి సంబంధించి ఆ నిధులు అక్కడ లేనట్లుగా కనిపిస్తోంది. విద్యుత్ రంగానికి సంబంధించి కావచ్చు, మరీ ముఖ్యంగా నీటిపారుదల రంగానికి సంబంధించి రూ. 8,450 కోట్లరూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. సుమారుగా రూ 4 వేల కోట్లరూపాయలు పాతబకాయిలే ఉన్నాయని చెబుతున్నారు. కానీ ఇంకా 39 ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటికి 13 మాత్రమే పూర్తయ్యాయి. దానిద్వారా 12 లక్షల ఎకరాలకు అదనపు నీటిసౌకర్యం కలిగింది. 3 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయగలిగాము. 2014-15 సంవత్సరంలో మరో 14 ప్రాజెక్టులు పూర్తి చేయడానికి అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ విషయంలో కూడా శ్రద్ధ వహించాలి. నీటిపారుదల, విద్యుత్ రంగాలకు, శాంతిభద్రతల విషయంలో శ్రద్ధవహించాలి. Rain sectors ఎక్కడైతే ఎక్కువగా ఉన్నాయో మీరు ఇచ్చిన 7Mechines, 5 Grids, 4

Gambians ఆ ప్రాంతాలలో అందుబాటులో ఉండేలా చూడాలి. ఇవన్నీ కూడా చూడడానికి Rosy picture లాగా చాలా బాగుంది. వీటన్నింటినీ ప్రాక్టికల్ గా అమలు చేయడానికి శక్తివంచన లేకుండా కృషిచేయాలని మీ ద్వారా గౌరవమంత్రివర్యులను కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, విభజన నేపధ్యంలో రాష్ట్రం తీవ్ర ఆర్థికలోటును ఎదుర్కొంటున్న మాట వాస్తవం. రెండు విషయాలు మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మొదటిది పదవ వేతన సంఘం సిఫార్సుల కోసం ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. కానీ దానికి సంబంధించి ఎటువంటి ప్రతిపాదనలు చేయలేదు.

రెండవ అంశం భారత సమాఖ్యలో కేంద్ర, రాష్ట్రసంబంధాలు కీలకమైనవి. కారణాలేవైనా రాజ్యాంగ నిర్మాతలు కేంద్రానికి ఎక్కువ ఆదాయవనరులు కేటాయించారు. రాష్ట్రాలకు కేవలం వాణిజ్యపన్నులు, ఎక్సైజు పన్నులు మాత్రమే ఆదాయవనరులు. 1983వ సంవత్సరంలోనే శ్రీ యన్.టి రామారావు గారు కేంద్రరాష్ట్ర సంబంధాలలో మార్పులు రావాలని బాగా కృషిచేశారు. దాని ఫలితంగానే సర్కారియా కమిషన్ నియమించబడింది. తెలుగుదేశం ప్రభుత్వంకు కేంద్రంలో మిత్రపక్ష పార్టీ ఉండి ఉండవచ్చు. కానీ నిధులు రావడం అంత సులభమైన విషయం కాదు. అందుకని మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అవసరమైతే ఢిల్లీకి ఒక అఖిలపక్షం తీసుకువెళ్లి మన రాష్ట్రానికి ఇంకా ఎక్కువ నిధులు రావడానికి ప్రయత్నం చేయాలని మీ ద్వారా ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ సభలో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే చాలా క్షుణంగా, వివరంగా చర్చ జరిగింది. చాలా ప్రశ్నలు వేశారు, మాకున్న పరిధిలో వాటికి సమాధానాలు కూడా చెప్పాము. మాకు ఆర్థిక ఇబ్బందులున్నాయి. అయినా సరే ఉన్నదానితోనే ఇల్లు చక్కపెట్టాలనే ఉద్దేశంతో ప్రాధాన్యతలను బట్టి నిధులు కేటాయించడం జరిగింది. ఇదొక్కటే ఫైనల్ కాదు, ఈ రోజున్న నిధులతో కేటాయింపులు చేశాము. గౌరవసభ్యులు రాజు గారు అడిగినట్లుగా ఎస్.సి, ఎస్.టి లకు నిధులు ఉన్న దానిలోనే Sufficient గా కేటాయించాము. ఇది ఫైనల్ కాకపోయినా, ఎస్.సి సబ్‌ప్లాన్ క్రింద రూ. 4,577కోట్లు, ట్రైబల్ సబ్‌ప్లాన్ క్రింద రూ.1,433 కోట్లు కేటాయించాము. ఇవిసరిపోవని మాకు కూడా తెలుసు. ఇది పదినెలలకు సంబంధించిన బడ్జెట్. ఈ పదినెలల్లో additional expenditure ఉంటే additional income వచ్చినప్పుడు తప్పకుండా వీరికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా వెంకట్రావు గారు Zero tax గురించి చెప్పారు. మంచి సలహాలు ఇచ్చారు. కానీ అవన్నీ ఇప్పుడు పాటించలేని పరిస్థితులలో ఉన్నాం.

(ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానం వహించారు.)

ఎందుకంటే Tax free budget అంటే ఇప్పుడు టాక్స్‌లు వేయడం లేదు, భవిష్యత్తులో టాక్స్‌లు వేసే పరిస్థితి లేదు. అన్ని రాష్ట్రాలకంటే రెండవ స్థానమో, మూడవస్థానంలోనో మనం ఉన్నాం. మనదగ్గర Highest tax rate ఉంది. కాకపోతే Tax reforms జరుగుతున్నాయి. ఎందుచేతంటే ఒకప్పుడు మనకి వ్యాట్ అనేది ఉండేది కాదు. అ వ్యాట్ అనేది రిఫామ్ ద్వారా వచ్చింది. VAT introduction కి ముందు చూస్తే కమర్షియల్ ట్యాక్స్ 8 – 9 శాతం వృద్ధి ఉండేది. కానీ వ్యాట్ తరువాత చూస్తే 21 శాతానికి పెరిగింది. కేవలం రిఫామ్ వలనే అంత ఛేంజ్ వచ్చింది. అందుకే కేంద్రప్రభుత్వం Goods and Services tax reforms తీసుకురావాలని

ఆలోచిస్తోంది. దీనిమీద చర్చలు జరుగుతున్నాయి. ఇంతకుముందులాగా కాకుండా Trade diversion వస్తోందనే భయంతో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు కూడా యూనీఫామ్ ట్యాక్స్‌కే పోతున్నారు. ఎందుకంటే ఒక చోట ఎక్కువుండి, మరోచోట తక్కువ ఉంటే తక్కువ ఉన్న దగ్గర లాభంవస్తుంది, ఎక్కువగా ఉన్న చోట నష్టం వస్తుంది. ఉదాహరణకు మన రాష్ట్రంలోని తూర్పుగోదావరి, అదేవిధంగా పాండిచ్చేరి ఈ రెండు రాష్ట్రాలలో పాండిచ్చేరిలో ట్యాక్స్ తక్కువగా ఉంటుంది. మనదగ్గర ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ట్రేడ్ డైవర్షన్ జరిగి నష్టం వచ్చే ప్రమాదం ఉంది. ఇవన్నీ కూడా Finance Ministers Conference లో చర్చించాము. వ్యాట్ ప్రవేశపెట్టినప్పుడు కూడా ఇవన్నీ చర్చించి మొత్తం దేశమంతా కూడా యూనీఫామ్‌గా ట్యాక్స్‌ని ప్రవేశపెట్టాము. ఇప్పుడు కొత్తగా ఆలోచించేది Goods and Services tax ని reforms లో భాగంగా తీసుకురావాలని ఆలోచిస్తున్నారు. ఒకవేళ దానివలన నష్టం వచ్చినట్లయితే రెండు,మూడు సంవత్సరాలవరకు కాంపన్‌సేషన్ కూడా ఇవ్వమంటున్నాం. సెప్టెంబరు 10, 2014 న 14th Finance Commission తో All Finance Ministers తో మీటింగు ఉంది. అందుచేత ట్యాక్స్ రిఫామ్స్‌లో ఏ రిఫామ్స్ తీసుకువచ్చినప్పటికీ రాష్ట్రానికి ఏవిధమైనటువంటి నష్టం ఉండడానికి వీలు లేదు. ఇంకా రాష్ట్రం యొక్క ఆదాయం పెరుగుతూ ప్రజలమీద భారం పడకూడదనేదే ప్రభుత్వం యొక్క ఆలోచన. అందుకనే ఇప్పుడు ఉన్నటువంటి ట్యాక్స్ సరిపోతుంది. భవిష్యత్తులో ట్యాక్స్ వేయకూడదనే ఆలోచనతోనే బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు కూడా ట్యాక్స్ ఫ్రీ అనేటువంటిది చెప్పడం జరిగింది.

సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావు గారు చెప్పినట్లు పెద్ద, పెద్ద చెరువులు మరియు ఎవరైతే రూ.20వేల కోట్లు, రూ.30వేల కోట్లు సంపాదిస్తున్నారో వారిమీద ట్యాక్స్ వేస్తే బాగుంటుందని అన్నారో దాని గురించి కూడా తప్పకుండా ఆలోచిస్తాం.

కోర్టుల్లో ఉన్నటువంటి " Stay " ల గురించి కూడా చెప్పారు. నిజంగానే " Stay " ల వల్ల కూడా చూసుకుంటే డైరెక్ట్ ట్యాక్స్ వల్ల గానీ, ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్ వల్లా గానీ కంట్రీ లెవల్‌లో దాదాపుగా వేలాది కోట్లుగా ఉండవచ్చు. రాష్ట్రానికి సంబంధించినంత వరకు వ్యాట్‌ల మీద ఎక్కువగా ఈ "Stay"లు ఉంటాయి. అది కూడా నేను రెవ్యూ చేశాను. రెవ్యూ చేసిన సందర్భంగా స్పష్టంగా చెప్పాను. Quasi Judicial Powers ఉంటాయి. అంటే, రాష్ట్ర ప్రభుత్వం యొక్క రాష్ట్ర ఉద్యోగుల దగ్గరే ఎవరైతే అధికారులున్నారో వారి దగ్గర Quasi Judicial Power ఉంటుంది. దానివల్ల "Stay" లు ఇచ్చే సందర్భం ఉంటుంది.

హైకోర్టుకు మరియు మిగతా కోర్టులకు వెళ్లి పెద్ద, పెద్ద కంపెనీలు "Stay" లు తెచ్చుకొనే సందర్భాలుంటాయి. దీనిని కూడా నేను పరిశీలించాను, అన్ని ఫిగర్స్ నాదగ్గర లేవు గానీ, వేల కోట్లలో కాదు గానీ, వందల కోట్లలో మాత్రం ఇంకా Commercial Tax Department కి సంబంధించినంత వరకు వ్యాట్ మీద "Stay"లు ఉన్నాయి. ఎట్టి పరిస్థితుల్లో కూడా "Stay"లు ఉండడానికి వీలు లేదని చాలా స్పష్టంగా, స్పెసిఫిక్‌గా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

మ.03.10

ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క స్టే కూడా కోర్టులో ఉండటానికి వీల్లేదని చెప్పాము. అదేవిధంగా అవసరమైతే మన రూల్స్‌ని కూడా అమెండ్ చేసుకుని, 50 శాతం వాళ్లకి కట్టాలని చెప్పాము.

ఏవిధంగానైనా చిన్న లోటు జరిగితే, they have that much of liberty to go to the Court. దాన్ని మనం ప్రివెంట్ చేయలేము. కోర్టు వారు కూడా ఇవ్వండని గానీ, వద్దని గానీ అనలేరు. But, we are stipulating certain rules. That is the reason why, they have asked 50 per cent of the revenue. That has to be accrued to the State Government. అందువల్ల, ఆ రూల్‌ని కూడా మనం అమలు చెయ్యాలని అనుకుంటున్నాము. అది కూడా త్వరలోనే చేస్తాము.

ఎందుచేతనంటే, ఎవరైనా రూ.100 కోట్లుంటే, ముందు రూ.50 కోట్లు కట్టి కోర్టుకి వెళ్లవలసిన బాధ్యత ఉంటుంది. దానివల్ల రెవిన్యూ నష్టపోకుండా ఉంటుంది. ఇన్‌కంట్యాక్స్, కార్పోరేట్ ట్యాక్స్‌లో ఆ సిస్టం ఉంది. మన దగ్గర కూడా ఆ పద్ధతి ఉంది గానీ, 5 శాతమో, 10 శాతమో కట్టాలి. అది కాకుండా, మ్యాగ్జిమం అమౌంట్ కట్టిన తరువాతనే స్టే ఇవ్వడానికి గాని, కోర్టుకు వెళ్లడానికి గాని స్కోప్ కల్పించాలనే ఉద్దేశంతో అది కూడా పరిశీలిస్తున్నాము.

అదేవిధంగా క్యాపిటల్ సిటీకి సంబంధించిన ల్యాండ్స్ గురించి చెప్పారు. క్యాపిటల్ ల్యాండ్స్ గురించి, పోలవరం ప్రాజెక్టు గురించి నా రిప్లైలో చెప్పడం జరిగింది. మన ముఖ్యమంత్రి గారు కూడా పోలవరం ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఫైనాన్షియల్ ఫెడరలిజం గురించి చెప్పారు. మేమిద్దరం కూడా ఇక్కడే ఉన్నాము. బిజెపి వాళ్లు ఇక్కడే ఉన్నారు, తెలుగుదేశం పార్టీ వారంగా మేం కూడ ఇక్కడే ఉన్నాం. మేమిద్దరం కలిసి కేంద్రం నుండి రావాల్సిన నిధుల విషయంలో పర్స్యూ చేస్తున్నాము. డెఫినెట్‌గా మీరనుకున్న ఫలితాలను కొంత వరకు సాధించలేకపోయాము. అయితే, గౌరవ సభ్యులు చెప్పింది చాలా వాస్తవం. ఫైనాన్షియల్ ఫెడరలిజంలో రాష్ట్రానికి మొదట నుండీ అన్యాయం జరుగుతోంది. ఆ విషయమై ఫైనాన్స్ కమీషన్‌కు ఎప్పటికప్పుడు రిప్రజెంట్ చేస్తూనే ఉన్నాము. మనతోబాటే అన్ని రాష్ట్రాలూ రిప్రజెంట్ చేస్తున్నాయి. ఒకప్పుడు రాష్ట్రాలకిచ్చే వాటా 25 శాతముంటే, ఇప్పుడు 32 శాతం వరకు వచ్చింది. అది 50 శాతానికి పెంచమని అడుగుతున్నాము. ఎందుచేతనంటే, 80 శాతం డెవలప్‌మెంట్ స్టేట్ గవర్నమెంట్ చేస్తుంది, 20 శాతం డెవలప్‌మెంట్ సెంట్రల్ గవర్నమెంట్ చేస్తుంది. అందువల్ల, బర్డెన్ ఎక్కువగా ఉంది.

ఇందాక మాట్లాడినప్పుడు టీచర్ ఎమ్మెల్సీలు గానీ, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గానీ వీళ్లంతా చెప్పారు. ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేసే లెక్చరర్లకు, యూనివర్సిటీ ప్రొఫెసర్లకు పదవీ విరమణ వయోపరిమితిని 60 ఏళ్లకు పెంచమన్నారు, వాటిని కూడా ముఖ్యమంత్రి గారు యాక్సెప్ట్ చేశారు. ఈ నిర్ణయం వల్ల వాళ్లు కూడా ఆనందిస్తారని అనుకుంటున్నాను. ఈ చర్య వల్ల కూడా ప్రభుత్వ ఖజానాపై భారం పెరుగుతుంది. బర్డెన్ పడదని అంటారు గానీ, తప్పకుండా పడుతుంది. అందువల్ల, ఏ బర్డెన్ పెరిగినా కూడా మా ప్రభుత్వానికి కొన్ని కమిట్‌మెంట్స్ ఉన్నాయి. టీచర్లిచ్చిన రిక్వెస్టులు కూడా యాక్సెప్ట్ చేశాము. మా పాలసీ ఏమంటే – 10 వ పీఆర్సీ విషయాన్ని పోయినసారి కూడా చెప్పాను. It is under examination. It is the responsibility on the part of the Government to take a decision. ఇంతకుముందే, 27 శాతం ఐఆర్ ఇచ్చారు. ఈ పీఆర్సీ రిపోర్టు పరిశీలన పూర్తయ్యాక, దాన్ని అమలు చేసే విషయమై కూడా త్వరలోనే చర్యలు తీసుకుంటాము.

ఇకపోతే, సెంటర్–స్టేట్ రిలేషన్స్‌లో భాగంగా ఫైనాన్షియల్ రిలేషన్ ఇంప్రూవ్ అవ్వాల్సిన అవసరముంది. అదేవిధంగా ఈ నెల 12 న, 14 వ ఆర్థిక సంఘం వారు తిరుపతికి వస్తున్నారు.

మేమంతా కూడా వారితో సమావేశమౌతున్నాము. రాష్ట్ర విభజన తరువాత, మనకున్నటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో వాళ్లు అదనంగా నిధులివ్వాల్సిన అవసరముంది. ఓవరాల్‌గా 32 శాతం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తంలో 7 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంది. అదిప్పటి వరకూ జరిగిన తతంగం. కానీ, భవిష్యత్తులో అన్ని రాష్ట్రాలతోబాటు, మనల్ని పరిశీలించినప్పుడు కూడా బైఫర్కేషన్ అయిన తరువాత, ఆంధ్రప్రదేశ్‌ని సెపరేట్‌గా చూసి, అడిషనల్‌గా నిధులివ్వమని కోరతాము.

దీనితోబాటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు పునర్విభజన చట్టంలో కూడా చాలా స్కీములు పెట్టారు. అవన్నీ కూడా పర్స్యూ చేస్తున్నాము. అవన్నీ కూడా పర్స్యూ చేసి, రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాము. ఓవరాల్‌గా క్యాపిటల్ నిర్మాణంలో ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు. ఆ పార్టీ, ఈ పార్టీ అని లేకుండా, ఎవరైతే ల్యాండ్ పూలింగ్‌లో పార్టిసిపేట్ చేయగలరో, వాళ్లందర్నీ కూడా కన్‌సల్ట్ చేసి, అతి త్వరలో ఆ ప్రక్రియను కూడా పూర్తి చేస్తాము.

ఇంతకుముందు పాలడుగు వెంకటరావు గారు మాట్లాడుతూ, పెండింగులో ఉన్న రెవిన్యూస్ గురించి చెప్పారు. పంచాయతీల గురించి చెప్పారు. ఆ సబ్జెక్టు నాది కాదు గానీ, సంబంధిత మంత్రి గారికి చెబుతాను. పంచాయతీలకు, మున్సిపాలిటీలకు, కార్పోరేషన్లకు రావాల్సిన రెవిన్యూస్ చాలా వరకు ఆగిపోయుంటాయి. అందువల్ల, రెవిన్యూస్ ఉంటేనే డెవలప్‌మెంట్ జరుగుతుంది. ట్యాక్స్ వేయకుండానే, ట్యాక్స్ రిఫార్మ్స్ ద్వారా అడిషనల్‌గా రెవిన్యూస్ సంపాదించడానికి ప్రయత్నం చేస్తాము. కేంద్ర ప్రభుత్వం నుండి కూడా అడిషనల్‌గా రెవిన్యూ తెచ్చుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనం కూడా అడ్మినిస్ట్రేషన్‌ని స్ట్రీమ్‌లైన్ చేయడం ద్వారా స్టేట్ గవర్నమెంట్‌లో కూడా అడిషనల్‌గా రెవిన్యూస్ సాధించడానికి అవకాశాలున్నాయి. అవన్నీ కూడా ఇప్పటి బడ్జెట్‌లో పెట్టలేదు. ప్రొవిజన్స్‌లో చేయడానికి అవకాశాలున్నాయి. ఎందుకంటే, మాకు దొరికిన సమయం 2 నెలలు మాత్రమే. ఈ రెండు నెలల్లో కొంతవరకు చేయగలిగాము. భవిష్యత్తులో ఈ స్ట్రీమ్‌లైన్ చేయడం ద్వారా, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ చేయడానికి, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెట్టడానికి అవకాశముంది. After formation of the new Government, within two months time, we have presented the First Budget in the Assembly. కాబట్టి, అప్రొప్రియేషన్ బిల్లును యాక్సెప్ట్ చేయాల్సిందిగా సభ్యులందర్నీ కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, రాష్ట్ర విభజన నేపధ్యంలో సుమారు రూ.1,12,122 కోట్ల మేరకు బడ్జెట్‌ను ప్రతిపాదించి, ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఒక నమ్మకం కలిగించినందుకు ఆర్థిక శాఖామాత్యులకు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా ఉపాధ్యాయులకు సంబంధించి, పాఠశాల విద్య కోసమని రూ.12,556 కోట్లు కేటాయించారు. అయితే, అందులో ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించిన టీచర్ల కోసం బడ్జెట్‌ని కేటాయిస్తున్నాం గానీ, వాటిని క్వార్టర్ల వారీగా రిలీజ్ చేయడం వల్ల, మూడు, నాలుగు నెలలకు పైగా జీతాలు రాక వాళ్లు ఇబ్బందిపడుతున్నారు. కాబట్టి, ఆ విధంగా ఆలస్యం కాకుండా, ఎప్పటికప్పుడు నెలనెలా జీతాలు అందేలా చూడాలని మనవి చేస్తున్నాను. బడ్జెట్ కేటాయింపులు జరిగి, అప్రూవల్ కూడా అవుతోంది కాబట్టి, ఆలస్యం లేకుండా, వారికి జీతాలు అందే విధంగా చూడాలని కోరుతున్నాను. మా ఉపాధ్యాయ ఎమ్మెల్సీలందరూ కూడా కోరుకున్నట్లు పీఆర్‌సీని త్వరలోనే ఎగ్జామిన్ చేసి, ప్రకటిస్తామని చెప్పారు. అలాగే, మేం కోరినట్టు ఎయిడెడ్ ఎంప్లాయీస్‌కు, కాలేజీ లెక్చరర్లకు,

యూనివర్సిటీ ప్రొఫెసర్లకు పదవీ విరమణ వయోపరిమితిని 58 నుండి 60 సంవత్సరాలకు పెంచుతున్నందుకు కూడా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**APPROPRIATION BILL No.3 of 2014**
**(L.A. Bill No.8 of 2014**.)

SRI YANAMALA RAMAKRISHNUDU: (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill of 2014" be taken into consideration."

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill of 2014" be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 and 3, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU: (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill of 2014" be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill of 2014" be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః ట్రెజరీ బెంచెస్ నుండి 'ఎస్' అని రావడం లేదు సార్.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, మా తరఫున శర్మ గారు 'ఎస్' అంటారని మేం ఊరుకున్నాం. ఆయన 'నో' అని చెప్పివుంటే, మేం 'ఎస్' అని అనేవాళ్లం.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : పాత అలవాటండీ. మేం ఏది 'ఎస్' అనాలో, ఏది 'నో' అని అనాలో మేం కొంచెం ఆలోచిస్తాము. వాళ్లు (అధికార పక్ష సభ్యులు) ఇక్కడున్నప్పుడు (విపక్షంలో) ఎప్పుడూ 'నో' అని అనడం అలవాటైపోయి, ఇప్పుడు అక్కడికెళ్లాక (అధికారపక్షంలోకి) కూడా 'ఎస్' అనడం మర్చిపోయారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః పాత అలవాటేం కాదండీ. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఇటే ఉండేది. ఒక్కసారి మాత్రం అటొచ్చింది.

(సభ్యుల హర్షధ్వానాలు)

## సభా కార్యక్రమం – చీఫ్ విప్, విప్‌ల నియామకం

మిస్టర్ ఛైర్మన్ : ఇది సమావేశాలకు చివరి రోజు, చివరి ఘడియ. సభ్యులందరూ కూడా బాగా కోపరేట్ చేశారు. I will appreciate the Members. Some lapses were there on both sides. Let the measures be taken for correction. During this Session, we have appointed Deputy Chairman also. Mr. Yanamala Ramakrishnudu Garu, what about Chief Whip and the Government Whips?

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఆ వివరాలు కార్యదర్శి గారి దగ్గరున్నాయి. శ్రీమతి నన్నపనేని రాజకుమారి గార్ని చీఫ్ విప్‌గానూ, అంగర రామ్మోహన్ మరియు కె.వి.వి. సత్యనారాయణ రాజు గార్లను విప్‌లుగానూ నియమించడం జరిగింది. Chairman Sir, I must thank the House for having supported this Bill and for unanimously passing the Bill. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఉండే ఎమ్మెల్యేలకు గానీ, కౌన్సిల్‌లోని ఎమ్మెల్సీలకు, ప్రిసైడింగ్ ఆఫీసర్లకు, మరి కొంతమంది అధికారులకు బడ్జెట్ గిఫ్ట్‌గా ఐపాడ్‌లు ఇవ్వడం జరుగుతోంది.

MR.CHAIRMAN: Now, we will take up Short Discussion on Medical & Health. Let the Minister make the Statement and then we will get clarification. What do you want? Mr. Geyanand we have no time. Moreover, the Hon'ble Minister is on his legs.

డా.ఎం. గేయానంద్ : సార్, మెడికల్ అండ్ హెల్త్ సబ్జెక్టు మీద మనం మధ్యాహ్నమే మాట్లాడుకోవాల్సి ఉంది. నేను అయిదు వాక్యాలు మాట్లాడాక, మీరు మధ్యాహ్నం మాట్లాడండని చెప్పారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః నన్నపనేని రాజకుమారి గారు అసెంబ్లీలో చీఫ్ విప్‌గా పనిచేశారట. ఆ అనుభవంతోనే కౌన్సిల్‌లోనూ ఇప్పుడు చీఫ్ విప్‌గా పనిచేయబోతున్నానని చెబుతున్నారు. అందరి కోపరేషన్ కావాలని అడుగుతున్నారు.

మ.3.20

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, నన్నపనేని రాజకుమారి గారు గతంలో అసెంబ్లీలో చీఫ్ విప్‌గా, కొంత కాలం మంత్రిగా కూడా పనిచేశారు. ఆమెకు బ్రహ్మాండంగా మాట్లాడే శక్తి ఉంది.

అలాగే, బ్రహ్మాండంగా ట్రబుల్ క్రియేట్ చేసే శక్తి కూడా ఉంది. ట్రబుల్ క్రియేట్ చేయకుండా మీకు, మెంబర్స్‌కు కోపరేట్ చేసి ప్రొసీజర్ ప్రకారం అంతా సజావుగా జరిగేలా చేయాలని కోరుతున్నాను. Once again I thank the entire House for having passed the Bill.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, శాసన సభా వ్యవహారాలు మరియు ఆర్థిక శాఖ మంత్రి గారు, మిగతా మంత్రులు మరియు పార్టీ సభ్యులు అందరూ కలసి నన్ను చీఫ్ విప్‌గా చేసినందుకు, సత్యనారాయణ రాజు గారిని, అంగర్ రామ మోహన్ గారిని విప్‌లుగా చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అందరూ కూడా ఎప్పుడు ఆర్డర్ వస్తుందని నిన్నటి నుండి అందరూ అడుగుతున్నారు. నా మీద ప్రేమతో, అభిమానంతో సభ్యులు మాట్లాడతున్నారు. మంత్రి గారు చెప్పినట్లుగా, నాలో ఆవేశం ఉంది, కోపం ఉంది, ఆలోచన ఉంది, ఆవేదన కూడా ఉంది. కాకపోతే చిన్నపటి నుండి నేను కారం ఎక్కువ తింటాను. గుంటూరు జిల్లా కాబట్టి ఆ ప్రభావం ఉంటుంది. భరించలేని ట్రబుల్‌ను మాత్రం ఎప్పుడూ క్రియేట్ చేయలేదు. కాకపోతే నేను మాట్లాడినప్పుడు అవతల వాళ్లు కొంచెం రెచ్చిపోయిన సందర్భాలున్నప్పటికీ బయటకు వెళ్లిన తరువాత నాతో అందరూ బాగా మాట్లాడతారు. సాధ్యమైనంతవరకు ఆవేశాన్ని, కోపాన్ని తగ్గించుకొని కచ్చితంగా అందరికి సహకరిస్తానని హామీ ఇస్తున్నాను. మీకు, డెప్యూటీ ఛైర్మన్ గారికి, సభ్యులకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రాజకుమారి గారూ.. సభ్యులను కమిటీలలో మెంబర్లుగా వేసేటప్పుడు వాళ్లతో మాట్లాడి, వాళ్ల అభిప్రాయాలను తీసుకొని అకామిడేట్ చేయండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : తప్పకుండా అధ్యక్షా. కమిటీలలో సభ్యులందరినీ తీసుకుంటాం. ఎందుకంటే.. గత ప్రభుత్వం వేసిన కమిటీలలో కూడా ఎం.ఎల్.సీలకు బాగా అవకాశం వచ్చింది. మనకు జాయింట్ కమిటీలున్నాయి, శాసన పరిషత్తుకు సంబంధించిన కమిటీలున్నాయి, స్టాండింగ్ కమిటీలున్నాయి. అవన్నీ త్వరత్వరగా పూర్తి చేసుకుందాం. ఇప్పుడు ఉన్న సభ్యులంతా ఎడ్యుకేటెడ్, చాలా సీనియర్లు. ఎం.ఎల్.సీలను హౌస్ కమిటీలలోనే కాదు ముఖ్యమైన కమిటీలలో కూడా వేయాలని, ఎక్కువ మంది శాసన పరిషత్తు సభ్యులను అకామిడేట్ చేయమని మీ ద్వారా శాసనసభ వ్యవహారాల మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : చీఫ్ విప్, విప్‌లను అనౌన్స్ చేశారు కాబట్టి వారిని అభినందించాల్సిన అవసరముంది. ఈరోజు అధికార పక్షం నుండి చీఫ్ విప్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారికి, అదే విధంగా విప్‌లుగా నియమించబడ్డ శ్రీ అంగర రామ మోహన్ గారికి, శ్రీ కెవివి సత్యనారాయణ రాజు గారికి కాంగ్రెస్ పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, సభ అందరి తరఫున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## వైద్యము, ఆరోగ్యముపై లఘుచర్చ కొనసాగింపు

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, లంచ్‌కు ముందు మాట్లాడుతుంటే రెండు నిమిషాలు మాట్లాడిన తరువాత లంచ్ అయిన తరువాత అవకాశం ఇస్తామని గౌరవ డెప్యూటీ ఛైర్మన్ గారు చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ అడిగితే బాగుంటుంది.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, మేము మాట్లాడిన తరువాత మంత్రి గారు క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఏమి చెప్పినా అందరూ ఒకటే కదా.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్ అంతా మాట్లాడిన తరువాత మిగతా వారికి అవకాశం ఇస్తామంటున్నారు కాని ఫ్లోర్ లీడర్స్ దాకా వచ్చి అంతటితో కట్ అయిపోతుంది. మిమ్ములను అడిగి మాట్లాడుతున్నాం కాని దాని వల్ల భవిష్యత్తులో కొన్ని ఇబ్బందులు వస్తాయి.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు) : అధ్యక్షా, లంచ్ అయిన తరువాత మెడికల్ అండ్ హెల్త్ మీద చర్చకు అవకాశం ఇస్తామన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : బడ్జెట్ అప్రూవ్ అయిపోయింది. మాట్లాడండి.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వాస్తవంగా ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. చివరిలో మనం వెళ్లిపోయే మూడ్‌లో ఉండి దీని గురించి మాట్లాడే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాలు తీవ్రమైన కృషి చేస్తేనే కాని అవి బలోపేతం కావు అని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకప్పుడు 20, 30 సంవత్సరాల క్రితం ఆరోగ్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఏ విధంగా డామినేట్ చేస్తూ ఉండేవో ఆ రకమైన పరిస్థితిని తీసుకురావడానికి, ప్రైవేటు ఆసుపత్రులు, కార్పోరేట్ ఆసుపత్రులు ఒకవైపు ఉన్నా కూడా ఆరోగ్య రంగమంటే ప్రభుత్వ ఆసుపత్రులనే డామినేటింగ్ పొజిషన్ వాటికి రావడానికి సీరియస్‌గా, ఎఫెక్టివ్‌గా, కమిటెడ్‌గా కృషి చేస్తే తప్ప అది సాధ్యం కాదు. దానికి కొన్ని సూచనలు, కొన్ని అబ్జర్వేషన్స్‌ను నేను చెప్పదలచుకున్నాను. నాలుగు అంశాలలో ప్రభుత్వం పాలసీలు చేయాలి. అవి ఏమిటంటే.. ఆరోగ్య రంగానికి సంబంధించి పాలసీ ఏమైనా ఉందా అని అడిగితే చెప్పలేము. ప్రభుత్వానికి ఒక comprehensive health policy లేదు. కాబట్టి, రాష్ట్రంలో ఒక comprehensive health policyని తీసుకురాకుండా పీస్‌మీల్‌గా దేనికదే సమస్యను పరిష్కారం చేద్దామంటే కుదరదు. జాతీయ స్థాయిలో నేషనల్ హెల్త్ పాలసీ ఉంది. కాని, రాష్ట్ర స్థాయిలో హెల్త్ పాలసీ ఏమీ లేదు కాబట్టి దానిని evolve చేయాల్సిన అవసరముంది. ఆ పాలసీలో నాలుగైదు ముఖ్యమైన అంశాలుండాలి.

ఒకటి, ఇప్పటికే మనకు చాలా పెద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మనకుంది. అది జనరల్ ఆసుపత్రులు కావచ్చు, మెడికల్ కాలేజి ఆసుపత్రులు కావచ్చు. కమ్యునిటీ హెల్త్ సెంటర్లు కావచ్చు, పిహెచ్‌సీలు కావచ్చు, సబ్ సెంటర్లు కావచ్చు. అంటే.. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంటుకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంకా ఏ ఇతర డిపార్ట్‌మెంటుకు లేదు. ఎగ్జిస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఎఫెక్టివ్‌గా ఉపయోగించుకోవాలంటే ప్రభుత్వం దగ్గరున్న పాలసీ ఏమిటి?

రెండవది, ఏమిటంటే ఎగ్జిస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌నే కాకుండా, ఆ ఎగ్జిస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఉన్న గ్యాప్‌లను ఫిలప్ చేయడానికి ప్రభుత్వం దగ్గరున్న పాలసీ ఏమిటి? గ్యాప్స్‌ను ఫిలప్ చేయడమంటే ఉదాహరణకు.. అసలు కొన్ని చోట్ల డాక్టర్లే ఉండరు. కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో స్పెషలిస్టులు ఉండాల్సిన చోట అసలు ఉండరు. కొన్నిచోట్ల ఎక్విప్‌మెంట్ ఉంటుంది కాని టెక్నిషియన్లు ఉండరు ఇలాంటి గ్యాప్స్‌ను ఫిలప్ చేయడానికి ప్రభుత్వం దగ్గరున్న పాలసీ ఏమిటి? అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన పాలసీ ఏమిటి? ఆసుపత్రులలో ఎప్పుడో 30, 40 సంవత్సరాల క్రితం బెడ్స్, బడ్జెట్, డ్రగ్స్ ఎలా ఉండాలనే దాని గురించి డిసైడ్ చేశారు. అవే సౌకర్యాలు ఇప్పటికీ ఉన్నాయి. వాటిని పెంచలేదు. ఒకవేళ జీ.ఓల రూపంలో పెంచినా దానికి తగిన విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేయలేదు. ఈరోజు చూస్తే.. మెడికల్ కాలేజి ఆసుపత్రులు కాని, జనరల్ ఆసుపత్రులు కాని రోగులతో కిక్కిరిసి పోతున్నాయి. నిజానికి మనం డాక్టర్లను అభినందించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో జనరల్ ఆసుపత్రులలో, మెడికల్ కాలేజి ఆసుపత్రులలో డాక్టర్లు పనిచేస్తున్నారు. ఒక డాక్టరు 30, 40 మంది రోగులను చూస్తే బాగా optimumగా చూసినట్లు. వాళ్లు ఒక్కోసారి వంద, రెండు వందల మందిని చూడ వలసి వస్తుంది. దీనితో morale దెబ్బతిని అసలు పని చేయడం కూడా మానేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఆసుపత్రులను upgrade చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమి పాలసీ ఉంది? అంటే.. పేషెంట్స్ లోడును బట్టి upgrade చేయడానికి ప్రభుత్వం దగ్గర ఎటువంటి పాలసీ ఉంది? ఆ రకంగా అప్‌డేట్ చేసినప్పుడు బెడ్స్‌తోపాటు, బడ్జెట్‌ను ఎలా కేటాయిస్తారు? దానికి ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఎలా కేటాయిస్తారనే దాని మీద కూడా పాలసీ ఉండాలి.

ఫైనల్‌గా మనకు ఉండాల్సింది హ్యూమన్ రిసోర్సెస్ పాలసీ. ఈరోజు రాష్ట్రంలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న వాళ్లు దాదాపు లక్షన్నరకు పైగా ఉన్నారు. వీరంతా ఎలాంటి పరిస్థితులలో ఉన్నారంటే.. నెలల కొద్దీ జీతాలు రాకుండా, ఉద్యోగ భద్రత లేకుండా ఉన్నారు. వాళ్ల చేత ప్రాపర్‌గా పనిచేయించుకోకపోవడం వంటివి ఉన్నాయి. ఇలా ఉన్నప్పుడు, వాళ్ల decent and respectable lifeకు అవసరమైన ప్రొవిజన్స్‌ను ప్రభుత్వం చేయడం లేదు కాబట్టి హ్యూమన్ రిసోర్స్ పాలసీ ఏమిటి? ఈ నాలుగు అంశాల మీద క్లారిటీ ఇవ్వాల్సిన అవసరముంది.

పిహెచ్‌సీలకు సంబంధించి ఒకటి, రెండు మాటలు చెబుతాను. నేను చేసే సజెషన్ ఏమిటంటే.. పిహచ్‌సీలలో 8 గంటల పని విధానం రావాలి. ఆ విధానాన్ని తీసుకువస్తే 8 గంటల పాటు డాక్టర్లు తప్పకుండా అక్కడ ఉంటారు. 8 గంటల పని విధానాన్ని పెడితే పిహెచ్‌సీలలో 24 గంటల పాటు ఎవరో ఒక డాక్టరు అందుబాటులో ఉంటారు. దానితోపాటు, పిహెచ్‌సీలలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లుండాలి. ఒకళ్లు క్లినికల్ కేర్ చూస్తుంటే ఇంకొకళ్లు ప్రివెంటివ్ పబ్లిక్ హెల్త్ యాస్పెక్ట్స్ ఇచ్చే వాళ్లు ఉండాలి. దీనిని తప్పనిసరిగా మంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను.

అలాగే, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కీలకమైంది టౌన్స్‌లో ఉండే మధ్య రకం ఆసుపత్రులు. ఇక్కడ స్పెషలిస్టులు తప్పకుండా ఉండేటట్లు చూడాలి. ఇతర స్పెషలిస్టులతోపాటు గైనకాలజిస్టు తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలి. మేము ఎక్కడకు వెళ్లినా గైనకాలజిస్టులు లేరు అని, దాని వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని చెబుతున్నారు. గైనకాలజిస్టు స్పెషలిస్టు లేకపోతే నా సజెషన్ ఏమిటంటే.. ఒక సంవత్సరం ఎంబిబిఎస్‌లో ముందుకు వచ్చిన వారు ఎవరుంటారో వారిని స్పెషల్ ట్రైనింగ్‌కు పంపించండి. వారికి స్పెషల్ సబ్జెక్ట్ గైనకాలజీ అని చెప్పండి. వారిని అక్కడ పోస్ట్ చేయండి. తప్పనిసరిగా గైనకాలజిస్టులు మాత్రం ఉండాలి. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పని చేసే డాక్టర్లకు పోస్ట్ మార్టమ్ డ్యూటీలు లేకుండా చేస్తే చాలా ఉపయోగం ఉంటుంది. దాని వల్ల క్లినికల్ కేర్ పెంచడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విధానాలను అమలు చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను కర్నూలు మెడికల్ కాలేజిలో చదువుకున్నాను. నేను ఎంబిబిఎస్ చేసిన తరువాత నెల్లూరులోని పీపుల్స్ పాలిక్లినిక్‌లో మూడు నెలలు ట్రైనింగ్ తీసుకున్నాను. ట్రైనింగ్‌లో సర్జరీలు చేశాను. ఎనస్తీషియా ఇచ్చాను. ఎమెర్జెన్సీ కేసులు చూశాను. హార్ట్‌ఎటాక్ కేసులు చూశాను. మైనర్ ఫ్రాక్చర్స్ ఉంటే వాటికి ట్రీట్ చేసేవాడిని. టాన్సిల్స్ ఆపరేషన్ చేసేవాడిని. ఇవన్నీ అక్కడ నేర్పించారు.

మ.3.30

ఎమ్‌బిబిఎస్ డాక్టరును ఒక సైంటిఫిక్ మెథడ్‌లోకి తీసుకువస్తే వాళ్లకు స్కిల్స్ నేర్పించడం కష్టమేమీ కాదు. PHCలలో గానీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో గానీ స్పెషలిస్ట్‌లు అవసరమైతే ఆ రకంగా ఆలోచించాలని కోరుతున్నాను. స్పెషలిస్ట్‌లు ఉంటే ఇబ్బందే లేదు. మా రోడ్ మ్యాప్ ఇది, రెండు, మూడు సంవత్సరాలలో స్పెషలిస్ట్‌లను తెచ్చుకోగలము, అని ప్రభుత్వానికి ఉంటే ఫరవాలేదు అలాగే చేయండి, కానీ, ఆలా చేయలేకపోతే ప్రత్యామ్నాయం ఆలోచించమని కోరుతున్నాను. మెడికల్ కాలేజీలు చాలా crucial గా ఉంటాయి. మెడికల్ కాలేజీలలో అవసరాన్ని మించి పేషెంట్లు వైద్యం చేయించుకుంటున్నారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని బాగు చేయాలనుకుంటే మొట్టమొదటి చేయవలసిన పనులేమిటంటే – మెడికల్ కాలేజీ మరియు జిల్లా కేంద్రాలలో ఉన్న ఆసుపత్రులు సమర్ధవంతంగా పని చేసేలా చూడాలి. ఈ విధంగా చేస్తే ప్రజలకు ప్రభుత్వ వైద్యం మీద నమ్మకం కలుగుతుంది. PHCs are crucial. ఇవి వందల సంఖ్యలో ఉన్నాయి. జిల్లా కేంద్రాలలో 20, 30 ఆసుపత్రులు ఉంటాయి. కాబట్టి, వీటిని ఎఫెక్టివ్‌గా పనిచేయించడం అంత కష్టమైన పనేమీ కాదు. కాబట్టి, వాటిని more than optimum utilization తో పనిచేయించడమనే దానిని ప్రభుత్వం తప్పకుండా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మెడికల్ కాలేజీల పట్ల ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో అందరికీ తెలుసు. అనంతపురంలో ముగ్గురు ప్రొఫెసర్లు ఉన్నారు. 10 డిపార్ట్‌మెంట్స్‌లో ప్రొఫెసర్లు లేరు. ఇప్పుడు కాదు, కాలేజీ పెట్టినప్పటి నుండి అంతే. ఇలా అయితే, పిల్లలెలా చదువుతారు? వాళ్లు ఏ విధంగా మంచి డాక్టర్లవుతారు? కర్నూలు జనరల్ ఆసుపత్రి చాలా పురాతనమైనది. అక్కడ ఈఎన్‌టి, ఆప్తమాలజీ, గైనిక్ విభాగాలలో ప్రొఫెసర్లు లేరు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 13 జిల్లాలలో విశాఖపట్టణం లో తప్ప ఏ ఆసుపత్రిలోనూ ఈఎన్‌టి విభాగంలో ప్రొఫెసర్ లేరు. విశాఖపట్టణంలో కూడా రెండు యూనిట్లు ఉంటే ఒక యూనిట్‌లోనే ప్రొఫెసర్ ఉన్నారు. ఇంక ఎక్కడా లేరు. దీనికి remedial measures ఏ రకంగా తీసుకుంటారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. కర్నూలు లో MCI వాళ్లు వచ్చినప్పుడు ఈఎన్‌టి, మెడిసిన్, అనస్తీషియా

విభాగాలలో పి.జి.కి అడిషనల్ సెంటర్ ఇవ్వడం జరిగింది. అయితే, ఇప్పుడు వాటిని కోల్పోయే పరిస్థితి వచ్చింది. భవిష్యత్తులో నవ్యాంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య రంగం బలంగా ఉండాలంటే మెడికల్ కాలేజీలలో స్పెషలిస్టులను తయారు చేయడానికి అవసరమైన ఆలోచన, అందుకు తగిన పునాది ఉందా లేదా అనేది ఆలోచించాలని కోరుతున్నాను. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నుండి ప్రొఫెసర్లు తయారవుతారు. కానీ, ఈ రోజు పరిస్థితి భిన్నంగా ఉన్నది. ఉదాహరణకు అనంతపురం మెడికల్ కాలేజీలో 40 శాతం అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ క్యాడర్ చాలా ముఖ్యమైనది. అసోసియేట్ ప్రొఫెసర్లు ఎలా వస్తారు? ఎమ్.సి.ఐ గుర్తింపు లేకుండా వాళ్లు ఎలా వస్తారు? కడప RIMS లో కూడా అదే పరిస్థితి. అక్కడ కూడా 1, 2 విభాగాలలో తప్ప ప్రొఫెసర్లు లేరు. అనంతపురంలో ఉన్న మెడికల్ కాలేజీని అప్‌గ్రేడ్ చేస్తూ 350 పడకల నుండి 500 పడకలకు పెంచుతూ జి.వో. ఇచ్చినప్పుడు మొత్తం అన్నీ కలిపి 510 పోస్టులు క్రియేట్ చేశారు. వీటిల్లో 387 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆసుపత్రులలో ఖరీదైన పరికరాలను కొంటున్నాము. ఆ పరికరాలకు సంబంధించి ప్రభుత్వ పాలసీ ఏమిటి? comprehensive maintenance policy ఉందా? Annual maintenance policy ఉందా? కోట్ల రూపాయలను పెట్టినప్పుడు ఈ పాలసీలను evolve చేయకపోతే ప్రయోజనమేమిటి? సంవత్సరానికే అవి పాడైపోతున్నాయి. కాబట్టి ఈ పాలసీ గురించి మంత్రిగారు సమాధానం చెప్పాలి. సి.టి. స్కాన్ యంత్రాన్ని నిర్వహించాలంటే సంవత్సరంలో 2,3 లక్షలు ఖర్చవుతుంది. దానిని ప్రభుత్వం ఇవ్వాలి కదా! కానీ, ఇవ్వడం లేదు. Hospital development committee నుండి తీసుకోండి అంటే ఎలా? అనంతపురం ఆసుపత్రిలో 13 వెంటిలేటర్స్ పని చేయడం లేదు. మొత్తం ఉన్న వాటిల్లో 5, 6 మాత్రమే పని చేస్తున్నాయి. ఆత్మహత్య చేసుకోబోయిన చేనేత కార్మికులు ఆసుపత్రులకు వస్తే వాళ్లకు వెంటిలేటర్స్ అవసరమవుతాయి. పేరుకు వెంటిలేటర్స్ ఉన్నా అవి పనిచేయవు. వాళ్ల ప్రాణాలు పోతే ఎవరు బాధ్యులు? అధ్యక్షా, పి.జి. చేసిన వారికి, హౌస్ సర్జన్లకు రెగ్యులర్‌గా stipend ఎన్ని నెలలు ఇచ్చారో చెప్పమనండి. వారికి మూడు, నాలుగు నెలల పాటు stipend ఇవ్వని పరిస్థితులు ఉంటే ఎలా? నేను మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించిన స్టాండింగ్ కమిటీలో ఉన్నాను. ఆ కమిటీలో రూ.6000 కోట్లు దాకా మంజూరు చేశారు. శానిటేషన్ బకాయిలు తీర్చడానికి, విద్యుత్ ఛార్జీలకు, ఆక్సిజన్ వంటి కనీస సౌకర్యాల కొరకు మరో రూ.700 కోట్లు కావాలని అడిగారు. అనంతపురం ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్‌లో 17 పని చేయడం లేదు. ఈ విధంగా అయితే, పేషెంట్లు ఏమవుతారు? మౌలిక వసతులను మెరుగు పరచడానికి ప్రభుత్వం ఏ రకమైన పాలసీని తీసుకుందనేది తప్పకుండా చెప్పాలి.

అధ్యక్షా, రెండు మూడు సూచనలు చేసి నేను ముగిస్తాను. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక మిని జనరల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలి. ఎందుకంటే, ప్రజలలో ప్రభుత్వ వ్యవస్థ మీద నమ్మకం కలగాలంటే ఏదో ఒక ఆసుపత్రి బాగా పనిచేస్తూ కనిపించాలి. ఏదో ఒక ఆసుపత్రి అన్ని సేవలనూ అందివ్వగలగాలి. నియోజకవర్గాలలో సీమాంక్ అని, భీమాంక్ అని, 24/ 7 అని వివిధ రకాల ఆసుపత్రులు ఉన్నాయి. ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అంటూ చాలా పేర్లు ఉన్నాయి. కనీసం ఒక ఆసుపత్రిని అయినా గుర్తించి, అందులో పూర్తి స్థాయిలో స్పెషలిస్టులు ఉండేట్లు, మిగతా సిబ్బంది ఉండేట్లు, డ్రగ్స్ అన్నీ ఉండేట్లు, సర్జరీలు, ఎమర్జెన్సీ సమయంలో అవసరమయ్యే అన్ని పరికరాలు అందుబాటులో ఉండేట్లు చేస్తే ప్రజలలో తప్పకుండా ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం కలుగుతుంది. కాబట్టి, ప్రతి నియోజకవర్గంలో ఒక మిని జనరల్ ఆసుపత్రిని గుర్తించి దానిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు

తీసుకోవాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. రెండవ విషయమేమంటే, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్‌కు సంబంధించి రెగ్యులరైజ్ చేయడానికి కమిటీ వేస్తామని అన్నారు. సంతోషం. కానీ, వాళ్ల జీత భత్యాలు, జీవిత భద్రత గురించి కూడా ఆలోచించాలి. వాళ్లకు కూడా ఒక పాలసీ ఉండాలి. ఆసుపత్రి అప్‌డేట్ చేయడానికి ఒక పాలసీ ఉండాలి.

ఆరోగ్య శ్రీ వచ్చిన తరువాత ప్రభుత్వాసుపత్రులు దెబ్బ తిన్నాయి. వైద్యం ఎవరు ఏ పద్ధతిలో చేసినా జనానికి ఉపయోగపడుతుంది. కానీ, వ్యవస్థను నిర్మించుకోవడానికి ఈ పాలసీ ఉపయోగపడుతోందా, లేదా అనేది చూడాలి. అయితే, ఆరోగ్య శ్రీ పాలసీ మాత్రం వ్యవస్థను నిర్మించుకోవడానికి ఉపయోగపడదు. ఈ పాలసీ గురించి థరో రివిజన్ చేసి ఏ విధంగా ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయాలనే దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వంలో అందని సేవలు ఏవైనా ఉంటే దానిని ఆరోగ్య శ్రీ కింద గానీ, మరొక రకంగా గానీ చేయాలి. కానీ, ఇప్పుడు లాభదాయకమైన ఆపరేషన్లు మాత్రమే ఆరోగ్య శ్రీ ద్వారా చేస్తున్నారు. అలా కాకుండా ప్రాణాపాయమైన ప్రతి కేసు ఆరోగ్య శ్రీ ద్వారా చూడాలని చెప్పండి. గైడ్ లైన్స్ ప్రకారం డబ్బులు లేకుండా ఏ వైద్యమైతే చేస్తారో అవన్నీ కూడా ఆరోగ్య శ్రీ ద్వారా చేయాలి అని ఉంది. కాబట్టి ఎమర్జెన్సీ డీల్ చేసే ప్రతి కేసును కూడా తక్షణం ఆరోగ్య శ్రీలో చేర్చాలి. దాని గురించి ఆలోచించాలి. బయో మెడికల్, బయో ఇంజనీరింగ్‌కు సంబంధించిన శాఖను క్రియేట్ చేసి, ఇప్పుడున్న పరికరాలను ఎక్కడ అవసరమైతే అక్కడకు పంపించి, వాటిని ఏంచేయాలనే దానిపై, ముఖ్యంగా బయో ఇంజనీరింగ్ విషయమై కూడా ఆలోచించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ3.40

అధ్యక్షా, బ్లడ్‌బ్యాంకులు చాలా ముఖ్యం. వాటికి సరిగా గుర్తింపులేక, ఆ బ్లడ్ బ్యాంకుల్లో మెడికల్ ఆఫీసర్ మరియు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అవి ప్రస్తుతం సరిగా పనిచేయడంలేదు. ఈరోజు ఎటువంటి పరిస్థితి ఉందంటే, నూటికి 90 శాతం మంది డాక్టర్లు చట్ట వ్యతిరేకంగా రక్తాన్ని రోగులకు ఎక్కిస్తున్నారు. ఎందుకు ఈ రకమైన పరిస్థితిని తెచ్చారు? బ్లడ్ బ్యాంకులు సమర్థవంతంగా పనిచేసినట్లయితే, అక్కడకు వెళ్లి రక్తాన్ని తెచ్చుకుంటారు కదా! బ్లడ్ బ్యాంకులు సరిగా లేవు. కాబట్టి, ఆపరేషన్లు జరిగే అన్నిచోట్ల బ్లడ్‌బ్యాంకులు చట్టపరంగా 24 గంటలూ అందుబాటులో ఉండడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమరిద్వారా నేను కోరుతున్నాను.

పబ్లిక్ హెల్త్ అనేది ఒక సైంటిఫిక్ కాన్సెప్ట్. ప్రపంచవ్యాప్తంగా ప్రజా ఆరోగ్యం ఎలా ఉండాలనేది కూడా ఉంది. కానీ, చాలామంది డాక్టర్లకు పబ్లిక్ హెల్త్ కాన్సెప్ట్ గురించి తెలియదు. అంతేగాక, చాలామంది నాయకులకు, ఇక్కడున్న మనకు కూడా దాని గురించి తెలియదు. కాబట్టి, ఒక "లెజిస్లేచర్ ఫోరమ్ ఫర్ పబ్లిక్ హెల్త్" అనేది పెట్టాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. దానిపై ఆసక్తి ఉన్నవారందరితో, ఈరాష్ట్రంలో ప్రజా ఆరోగ్యం పరిస్థితి ఏమిటి, దానికోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఎటువంటి సూచనలు కావాలో తెలుసుకోవడానికి, అవసరమైన నాలెడ్జ్ రిసోర్స్‌ను తయారుచేసే పద్ధతిలో ఈ "లెజిస్లేచర్ ఫోరమ్ ఫర్ పబ్లిక్ హెల్త్" అనేది పెట్టాలి. బడ్జెట్‌లో 8 శాతం నిధులను వైద్యరంగానికి కేటాయించాలని "నేషనల్ హెల్త్ పాలసీ" చెప్పింది. కానీ, ఈ సంవత్సరం బడ్జెట్‌లో వైద్యరంగానికి కేటాయించింది 4 శాతం నిధులు

మాత్రమే. అంటే, రూ. 8 వేలకోట్లు కేటాయిస్తే గానీ వైద్యరంగంలో మనకు ఉన్న కొరతను తీర్చుకోలేము. వైద్యరంగానికి అవసరమైన నిధులను సాధించుకోవడం కోసం మా అందరి సహకారం కూడా తీసుకుని కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాలతో నెగోషియేట్ చేయడం లేదా డిమాండ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

నేడు వైద్య,ఆరోగ్యశాఖామంత్రిగారు చాలా చక్కగా పనిచేయడం జరుగుతోంది. మంత్రిగారు మరియు ఇతర అధికారులు కాడా వైద్యశాఖలో చాలా సమర్థవంతంగా పనిచేయాలని కంకణం కట్టుకున్నారు. కాబట్టి, వారికి నా అభినందనలు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి నా కృతజ్ఞతలు తెలియజేస్తూ నేను ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మీరు కర్నూలు ఆసుపత్రిలోనే చెవి, ముక్కు మరియు గొంతు వింగ్ లేదని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ఆసుపత్రుల్లో అన్ని రకాల స్పెషలిస్ట్‌లను నియమించాలని అంటున్నారు. మీరు చెప్పిన దానిలోనే తేడా వస్తుంది. అది కష్టం కదా! కర్నూలు జనరల్ ఆసుపత్రిలో క్యాత్ లాబ్ ఉంది. దాని ఖరీదు రూ. 5 కోట్లు. మంత్రిగారూ, మీరు వైద్య వృత్తి నుంచే వచ్చారు కాబట్టి మీకు ఈ విషయాలన్నీ కూడా తెలుసు. మీరు కర్నూలు వెళ్లినపుడు వారిని కూడా పిలిచి మాట్లాడండి. సభ్యులు చెప్పిన విషయాల్లో సారాంశం బాగానే ఉంది.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు: (మైకు లేకుండా) మంత్రిగారు దాదాపు పది జిల్లాలకు పైగా విజిట్ చేశారు సర్.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారూ, మీరు జిల్లాలకు వెళ్లినపుడు స్థానిక లెజిస్లేటర్లతో కూడా అక్కడున్న పరిస్థితులపై చర్చించండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: అధ్యక్షా, “ఆరోగ్యమే మహాభాగ్యం“ అని అంటారు. ఏ గ్రామంలో అయినా, దేవాలయం, విద్యాలయం, ఆరోగ్యాలయం మూడింటినీ ఆలయాలుగా చూసుకుంటాము. పిల్లను ఇచ్చేటపుడు కూడా ఆ మూడు ఉన్నాయా, లేవా అని చూస్తున్నారు. నేను చెప్పాలనుకున్న విషయం, గైనిక్ డాక్టర్ల గురించి సభ్యులు డా.గేయానంద్‌గారు ఇంతకుముందే చెప్పారు.

అధ్యక్షా, చుట్టుప్రక్కల సుమారు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం వరకూ ఆసుపత్రి లేనటువంటి గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తిగా నేను చెబుతున్నాను. గ్రామాల్లో నివసించే ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడతారో చెప్పలేము. ఇప్పటికీ కూడా చాలా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో లేవు. ఒకవేళ అవి ఉన్నప్పటికీ వాటిలో డాక్టర్లు ఉండరు. ఆ కేంద్రాలలో కనీస అవసరాల గురించి నేను చెప్పదలచుకున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యాన్ని అత్యవసర పరిస్థితిలో అందజేయవలసిన అవసరం కూడా ఉంది.

గర్భిణీ స్త్రీలు ప్రతిచోటా ఉంటారు. బిడ్డలు పుట్టాలని స్త్రీలు అనేక పూజలు, వ్రతాలు చేసి, గర్భం ధరించి, నవమాసాలు మోసిన తరువాత, ఏ సమయంలో నొప్పులు వచ్చినా, ఏదైనా

అనుకోకుండా అబార్షన్ అయ్యే పరిస్థితి వచ్చినా వెంటనే ఆసుపత్రికి వెళ్లే అవకాశం డబ్బున్నవారికి, పట్టణాల్లో ఉన్నవారికీ, రాజకీయనాయకులకు, అందరికీ ఉంది. కానీ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే అతి సామాన్యులు, పేదమహిళలు ప్రసవించాలంటే, ఒక మంచంపై నలుగురు మోసుకుని తీసుకుని వెళ్లే సందర్భాలు ఇప్పటికి కూడా ఉన్నాయి. అందువల్ల, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాలను మంత్రిగారు తరచుగా సందర్శించి, అక్కడ మహిళా డాక్టర్లు ఉంటున్నారా, లేదా అనేది చూడాలి. ఆ డాక్టర్లు ఖచ్చితంగా డి.జి.ఓ. లేదా, ఎమ్.డి., లేదా ఎమ్.ఎస్. చదివిన గైనకాలజిస్టులు అయి ఉండాలి. వారినే అక్కడ డాక్టర్లుగా నియమించవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో చిన్నపిల్లలకు వైద్యం చేసే స్పెషలిస్టు డాక్టర్లు తప్పకుండా ఉండాలి. ఎక్కడ నొప్పివస్తుందో, ఎందుకు ఏడుస్తున్నారో పిల్లలు చెప్పలేరు. పిల్లలు కడుపులో నొప్పి వల్ల ఏడుస్తున్నారా, చెవినొప్పి వల్ల ఏడుస్తున్నారా, తలనొప్పి వల్ల ఏడుస్తున్నారా, శ్వాసకు సంబంధించిన ఇబ్బందుల వల్ల ఏడుస్తున్నారా, జ్వరం వల్ల ఏడుస్తున్నారా అనేది పిల్లల స్పెషలిస్టు డాక్టర్లకే తెలుస్తుంది కాబట్టి ఆ డాక్టర్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య కేందాల్లో ఖచ్చితంగా ఉండాలి.

స్వచ్ఛంద సేవా సంస్థలో లేదా పెద్ద పెద్ద డాక్టర్ల కుటుంబ సభ్యులకు చెందిన ఆసుపత్రుల డాక్టర్లు వెళ్లి, అక్కడక్కడా మెడికల్ క్యాంపులను నిర్వహించడం, వాటిగురించి వార్తాపత్రికలలో రావడం జరుగుతోంది. ప్రభుత్వపరంగా మెడికల్ క్యాంపులనేవి చాలా తక్కువగా ఉంటున్నాయి. నూటికి అవి ఒక శాతం కూడా ఉండడంలేదు. ప్రభుత్వ డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడున్న రోగులకు వైద్యాన్ని అందించాలి. వారు పదేపదే జీతాలు, అలవెన్సులు పెంచాలని సమ్మెలు చేస్తున్నారు. "గ్రామీణ ప్రాంతాల్లో రాత్రులు కొంతమంది డాక్టర్లు, పగలు కొంతమంది డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని" మంత్రిగారు, సంబంధిత అధికారులు ప్రభుత్వ డాక్టర్లకు ఆదేశాలివ్వాలి. మండల ప్రధాన కేంద్రాల్లో, 100 లేక 200 పడకల ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఖచ్చితంగా మహిళా డాక్టర్లుండాలి. గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ డాక్టర్లు వెళ్లి ఆరోగ్య శిబిరాలను నిర్వహించి, వైద్య పరీక్షలు చేసి, వారికి మెరుగైన వైద్యాన్ని అందించాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజలు డబ్బు సరిగా లేక వారు ఎటువంటి వైద్యపరీక్షలు చేయించుకోలేరు.

గతంలో 'ఆరోగ్యశ్రీ' పథకం అమలు వల్లే మంచి పేరు వచ్చి మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అదే ఆరోగ్యశ్రీ పథకం కార్పొరేట్ ఆసుపత్రులకే పరిమితం అయిపోయింది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గ్రామీణులు వైద్యం చేయించుకోవాలంటే, చాలా దూరం వెళ్లాలి, రాజకీయ నాయకుల సంతకాలతో కూడిన సిఫారసులుండాలి అనే విధంగా అయిపోయింది. అలా కాకుండా, అటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఇటు మంచి ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వం ఏ పేరుతో అమలుచేసినా, దానితోపాటూ ప్రతి గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళకు కూడా సకాలంలో వైద్యం అందాలి.

కారణం తెలియదుగానీ, గ్రామీణ ప్రాంతాల్లో చాలామందికి ఫిట్స్ వస్తాయి. వారికి కూడా అత్యవసర వైద్యం చాలా అవసరం. ముఖ్యంగా, పొగాకు, పత్తి, మిరప పంటలకు విపరీతంగా

మందులను, ఎరువులను వాడడం జరుగుతోంది. ఆ మందుల కోసం రూ. 25 వేల నుంచి రూ. 50 వేల వరకూ రైతులకు ఖర్చవుతోంది. మాచిన్నప్పుడు అంత ఖర్చయ్యేది కాదు. ప్రస్తుతం ఇంత ఖర్చవుతుందా అని నేను అడిగితే, ఆ విషయాల గురించి మా ఊళ్లలో ఉన్న మాబాబాయిలు, మానాన్నగారు, మా భర్తగారు కూడా చెబుతూ ఉంటారు. ఎందుకంటే, వారు మా ఊళ్లలో ప్రస్తుతం వ్యవసాయం చేయడం జరుగుతోంది. మంత్రిగారి తల్లిగారు ఇప్పుడు కూడా ఊరిలో బాగా వ్యవసాయం చేయిస్తారు. పంటపొలాల్లో ఉన్న పురుగులు చచ్చిపోవడానికి చాలా శక్తివంతమైన ఎరువులు,మందులను రైతులు పొలాల్లో చల్లడం జరుగుతోంది. పొలాల్లో రైతులు ఆ స్ప్రేను కొట్టే సమయంలో ఆ మందుల పవర్‌కి వారు కళ్లు తిరిగి పడిపోవడం, ప్రాణాలమీదకి కూడా తెచ్చుకునే పరిస్థితి వస్తుంది. గ్రామాలలో పాములు కరిచి చనిపోయేవారిని ఎంతోమందిని నేను నా చిన్నతనంలో చూడడం జరిగింది. గడ్డివాములో చెత్తను లాగుతూ ఉంటే వెంటనే చేతిమీద టక్‌మని త్రాచుపాము కాటేస్తుంది. గ్రామాల్లో త్రాచుపాములు గడ్డివాముల్లో, చీకటి సమయంలో బాత్‌రూముల్లో, పొలాల్లో ఉంటాయి. కుక్కలు కరవడం, పాములు కరవడం, గేదెలు కొమ్ములతో పొడవడం, పాలు తీసే సమయంలో పొగరుబోతు గేదెలు కాళ్లతో తన్నడం మొదలైనవి గ్రామాల్లో సడన్‌గా జరుగుతాయి. ఆ సమయంలో వారు పడే అవస్థలు చెప్పనలవి కాదు. అందుకోసం, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అనేది సామాన్యులకు, అతి సామాన్యులకు, రైతులకు, రైతుకూలీలకు, మహిళలకు, చిన్నపిల్లలకు ఎంతమేరకు అవసరమనేది ఆలోచించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వారు పడే ఇబ్బందులను తొలగించవలసిందిగా నేను మంత్రిగారికి తమరిద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.3.50

శ్రీ మెట్టు గోవిందరెడ్డి (స్థానిక సంస్థలు, అనంతపురం) : అధ్యక్షా, నిన్నటి రోజున నేను సభకు హాజరు కాలేదు. కారణమేమంటే, మా స్నేహితుడొకరు మరణించాడు. అతను దుబాయ్‌కు కుటుంబ సభ్యులతో కలిసి టూర్ వెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత అతనికి యాక్సిడెంట్ అయింది. అయిన కొద్ది క్షణాల్లోనే అక్కడికి పోలీసుకు చేరుకున్నారు. హెలీక్యాప్టర్ ద్వారా అతన్ని హాస్పిటల్‌లో చేర్పించి, బ్రెయిన్ డెడ్ అయినట్లుగా గుర్తించి దాదాపు 15 రోజుల పాటు రూ.20.00 లక్షలు ఖర్చుచేసి వైద్యం అందించారు, అయినా బ్రతకలేదు. అక్కడి ప్రభుత్వమే దాన్ని భరించి, అతని దేహాన్ని కూడా ఇండియాకు ఎటువంటి ఖర్చులేకుండా పంపించారు. మరి యాక్సిడెంట్ అవగానే పోలీసులు స్పందించినతీరు, తరువాత ప్రభుత్వ స్పందన చూస్తే మన దగ్గర ఎప్పుడు అటువంటి పరిస్థితులు వస్తాయో అనిపిస్తుంది. యాక్సిడెంట్ అయితే పట్టించుకునే వారే ఉండని పరిస్థితి మనకు ఉంది. అటువంటి పరిస్థితులు మారాలని కోరుతున్నాను.

శ్రీ కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, విభజన వల్ల మన రాష్ట్రంలో ఎక్కువగా వైద్య మరియు ఆరోగ్య శాఖ నష్టపోయింది. ప్రభుత్వం రంగంలోని గాంధీ, ఉస్మానియా, నిజాం మెడికల్ కళాశాల, నీలోఫర్, యం.ఎన్‌జె మొదలైన హాస్పిటల్స్, అదే విధంగా ప్రైవేటు రంగంలోని అపోలో, స్టార్ మొదలైన హాస్పిటల్స్ అన్నీ హైదరాబాదులోనే ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రంలో ఈ రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం చాలా చాలా ఉంది. ఈ ప్రభుత్వం రాగానే మేము ఢిల్లీ వెళ్లి విన్నవించినపుడు, కొన్ని కొత్త కాళాశాల ద్వారా, ఉన్న కళాశాలలో కొన్ని కొత్త సీట్లు ద్వారా అన్నీ కలిపి దాదాపు 950 సీట్లు మన రాష్ట్రానికి వచ్చాయి. కేంద్రం చాలా పెద్దమనసుతో దేశంలోనే అత్యధికంగా

మన రాష్ట్రానికి ఇచ్చారు. కేంద్ర పట్టణ శాఖ మంత్రి శ్రీ వెంకయ్యనాయుడు గారు ఆయనే వ్యక్తిగతంగా ఫోన్ చేసి ఆరోగ్య శాఖ మంత్రిగారు వచ్చారు, మీరే సహాయం చేయాలని అధికారులకు చెప్పి మూడు గంటల్లోనే పని పూర్తి చేసి పంపించారు. పద్మావతి మహిళా కళాశాలలో కేవలం మహిళలకు మాత్రమే 150 సీట్లు కేటాయించారు, ఈ నెల 15వ తేది నుంచి అడ్మిషన్స్‌ను ప్రారంభిస్తారు. నెల్లూరు కళాశాలలో 150 సీట్లు కేటాయించారు, ఈ కళాశాల ఈ సంవత్సరం వస్తుందనుకోలేదు, అయినా వచ్చింది. కర్నూలులో ఒక ప్రైవేటు కళాశాల వచ్చింది. మొత్తం కలిపి 950 సీట్లు వచ్చాయి. అందులో కన్వీనర్ కోటా క్రింద 830 సీట్లు కేటాయించి, యాజమాన్య కోట క్రింద కేవలం 120 సీట్లు కేటాయించారు. అదే విధంగా ఎయిమ్స్ హాస్పిటల్ గుంటూరు, విజయవాడ మధ్య ఏర్పాటు కాబోతోంది. అలాగే అనంతపురం, విజయవాడలకు రూ.150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మంజూరు చేశారు. అలాగే నెల్లూరు, కర్నూలు, గుంటూరులలో క్యాన్సర్ యూనిట్లు కూడా గురించి అడిగాము. అవి కూడా వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్య శాఖలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది, ఖచ్చితంగా దానికనుగుణంగా చర్యలు తీసుకుంటాం. శానిటేషన్‌ను హాస్పిటల్స్‌లో మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో శానిటీ మరియు సెక్యూరిటీని ఔట్ సోర్సింగ్ చేశాం. అంతే కాకుండా టాయ్‌లెట్స్, లెనిన్, ఫాన్స్ మొదలైన వాటన్నిటినీ ఏర్పాటు చేయాలి. కనుక ఏరియా హాస్పిటల్స్ నుంచి జిల్లా స్థాయి హాస్పిటల్ వరకు ముందుగా హాస్పిటల్‌ను చూడగానే బాగ కనపడే విధంగా ఫేస్ లిఫ్ట్ చేయాలి. చిన్న చిన్న మరమ్మత్తులను చేయించి రంగులు వేయడానికి కావలసిన అంచనాలను త్వరగా తయారు చేయమన్నాం. ప్రస్తుతం బ్రాండెడ్ కన్నా జెనరిక్ మెడిసిన్స్ ప్రాచుర్యం పొందాయి, అలాగే జెనరిక్ మెడిసిన్స్‌ను హాస్పిటల్స్‌లో ఉచితంగానే ఇస్తున్నాం. ప్రస్తుతం మెడిసిన్స్ లభ్యత బాగానే ఉంది. అవసరమైతే షాపులను కూడా అక్కడ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాం. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 10000 మందికి ఒక డాక్టరు ఉండాల్సి ఉంది, కానీ రూ.17000 మందికి ఒక డాక్టరున్నారు. డాక్టర్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. త్వరలోనే అందుకునుగుణంగా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ రంగంలో మొత్తం 9800 పడకలున్నాయి, వాటి సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది. మెడికల్ కళాశాలఫీజులను పెంచితే మా మీద చాలా ఒత్తిడి వచ్చింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం ఇది ఇబ్బందులో ఉంది కాబట్టి ఈ ఏడాది ఫీజులు పెంచలేదు. సుప్రీమ్ కోర్టు కూడా 3 సంవత్సరాలకు రెవ్యూ చేయమని ఉత్తర్వులిచ్చింది. కానీ మనం 5 సంతవత్సరాలవుతున్నా రెవ్యూ చేయలేకుండా పాత ఫీజులనే కొనసాగిస్తున్నాం. రాబోయే సంవత్సరంలో ఈ ఫీజుల విషయమై తప్పకుండా రెవ్యూ చేసి ఒక నిర్ణయం తీసుకుందాం. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే 9 జిల్లాలో పర్యటించాను, 11వ తేదిన అనంతపురం వెళుతున్నాను, 12వ తేది కర్నూలు వెళుతున్నాను. ఇంక ఒక విజయనగరం మిగులుతుంది. మేము జిల్లాలో పర్యటించి రెవ్యూను ఏర్పాటు చేసినప్పుడు జిల్లా స్థాయిల్లో ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారని, గిరిజన ప్రాంతాల్లో ఎటువంటి కార్యక్రమాలను చేపడుతున్నారని డాక్టర్లతో మాట్లాడడం జరుగుతుంది. ఇది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి మీరు డాక్టర్లుగా బాగా రాణించాలని కొన్ని గైడ్‌లైన్స్ కూడా చెప్పాం. ముందుగా వచ్చిన రోగిని ఆప్యాయంగా పలకరించడం వల్ల ఒక బాండింగ్ అనేది ఏర్పడుతుందని చెప్పాం. రెండవదిగా ఎంత డబ్బు శానిటేషన్ కోసం ఖర్చు చేసినా దాన్ని సరిగా పర్యవేక్షించుకోవాల్సింది, అక్కడి డాక్టర్లు, సిబ్బందే. కనుక శానిటేషన్ దగ్గర రాజీపడొద్దని, సమయపాలన చాలా ముఖ్యమని కూడా మేము డాక్టర్లకు విన్నవించాం – మీరు సమాజానికి దేవుళ్ల లాంటి వాళ్లు, కనుక మీరు ప్రజలకు సహకరించాలని, ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాస్పిటల్‌లో అందుబాటులో ఉండాలని, తరువాత వేరే హాస్పిటల్స్

రన్ చేయకుండా ఒ.పిలను రన్ చేసుకోవచ్చని సూచించాం. మీకు నిర్దేశించిన సమయంలో హాస్పిటల్‌లో ఉండకపోతే బయోమెట్రిక్ లాంటి మిషన్లను ఏర్పాటు చేసి, ప్రత్యామ్నాయ చర్యలను ప్రభుత్వం తరఫునుంచి చేపడతామని చెప్పడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం కలిగిన యంఎన్‌జె హాస్పిటల్ తరహా హాస్పిటల్ మనకు లేదు. మనకు ఉన్న రీజినల్ క్యాన్సర్ హాస్పిటల్స్‌లోని కోబాల్ట్ చికిత్సా విధానం ఔట్‌డేటెడ్ అవుతున్నది.

(ఆ సందర్భంలో సభ్యులు డా.ఎం. గేయానంద్ గారు మాట్లాడుతూ, కోబాల్ట్ చికిత్సా విధానాన్ని రీప్లేస్ చేయడానికి ఇప్పటినుంచే ప్రతిపాదనలు పంపితే గానీ అవి మూడు సంవత్సరాలకు కానీ అమలు జరగదని వ్యాఖ్యానించారు. అందుకు మంత్రిగారు సమాధానంగా అందుకు తగు చర్యలు చేపడతామని తెలిపారు. )

క్యాన్సర్ వల్ల చాలా ఇబ్బందులున్నాయి. నెల్లూరులో క్యాన్సర్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపాం. అలాగే గుంటూరు, కర్నూలులో కూడా క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతాం .

సా 4.00

అలాగే ఆరోగ్యశ్రీ గురించి చెప్పారు. ఆరోగ్యశ్రీ పాలసీలో ఇప్పుడు 938 వ్యాధుల వరకు ఉన్నాయి. అందులో ఇంకొక వంద వ్యాధుల వరకు అదనంగా చేర్చాలని నిర్ణయం తీసుకున్నాము. ఇంతకుముందు 22 శాతం ప్రభుత్వ వాటాగా ఉండగా, మిగిలినవన్నీ ప్రైవేటు భాగస్వామ్యంగా ఉండేది. అయితే, ఆరోగ్యశ్రీ పాలసీలోని 133 వ్యాధులు చాలా చిన్నవి. అంటే పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు లేకపోయినా వాటిని నయం చెయ్యగలరనే ఉద్దేశంతో వాటిని ఆరోగ్యశ్రీలో పొందుపరిచిన తరువాత ప్రభుత్వ వాటా దాదాపు 30 శాతం వరకు వచ్చింది. ప్రస్తుతమున్న రు.2.00 లక్షల వైద్య సదుపాయాన్ని రు.2.50 వరకు పెంచి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరును ఎన్.టి.ఆర్ ఆరోగ్య సేవ అనే పథకంగా తీసుకు రావాలనే ప్రతిపాదనలున్నాయి. త్వరలోనే ఆ పథకమొస్తుంది.

అలాగే వైజాగ్‌లో విమ్స్ స్పెషాలిటీ ఆసుపత్రిని రు.60 కోట్లతో ఈ సంవత్సరంలో మొదలుపెడతాము. ట్రామాకి సంబంధించి నిజామ్స్‌లో Level-1 ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ట్రామా సెంటర్స్ అన్నీ కూడా Level-2, Level-3 కోవలోకి వస్తాయి. అందుకని Level-1 ఆసుపత్రిని ఒకదానిని విశాఖపట్నంలో పెట్టాలనుకుంటున్నాము. వైజాగ్‌లోని కె.జి.హెచ్‌లో పెడితే, ఆవరణ దాటి లోపలికొచ్చేసరికే చాలా సమయమైపోతుంది. అందుకని విమ్స్‌లోనే ట్రామా సెంటర్‌ను ఒక దానిని డెవలప్ చేయాలని అనుకుంటున్నాం. ఈ బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించారు.

అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ఎం.ఎం.ఆర్‌లో లాస్ట్ బట్ వన్‌లో ఉన్నాము. ఐ.ఎం.ఆర్‌లో ఒరిస్సా, కర్నాటక కన్నా పైన ఉన్నాము. దానిని తగ్గించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము. 26 స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్స్, 18 న్యూట్రీషన్ రిహాబిలిటేషన్ సెంటర్స్, 95 న్యూ బార్న్ స్టెబిలైజేషన్ యూనిట్స్‌ను ఏర్పాటు చేయాలనుకున్నాము. ఏ వ్యక్తి అయినా చనిపోవడానికి 4 నిముషాల ముందు వెంటిలేటర్స్ అవసరమవుతుంది. కనుక వెంటిలేటర్స్, బాడీ టెంపరేచర్ కోసం బాడీ వార్మర్స్, జాండీస్‌కోసం ఫోటో థెరపీ చికిత్సవంటి వాటిని పల్లెటూళ్ళల్లో పెట్టాలంటే కుదరదు. అందుకని ఒక గైనకాలజిస్టు, ఒక పీడియాట్రిషన్, ఒక ఎనస్థటిస్టును కలిపి

యం.సి.హెచ్ టీమ్స్‌ను ఏర్పాటుచేస్తే ఈ ఎం.ఎం.ఆర్, ఐ.ఎం.ఆర్ రేటు తగ్గించవచ్చు. అందుకని జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ యం.సి.హెచ్ టీమ్‌ను ఏర్పాటు చేయడానికి త్వరలోనే ప్రయత్నం చేస్తాం. స్టేట్ హెల్త్ పాలసీ విషయమై త్వరలోనే అడ్వయిజరీ కమిటీని నియమిస్తున్నాము.

కాంట్రాక్టు వర్కర్స్ గురించి ఫైనాన్స్, విద్య, ఆరోగ్య శాఖల మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ వేశారు. త్వరలోనే సమావేశం నిర్వహిస్తాం. అలాగే మన రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా ప్రకటించారు. ఒక్క పోలియో కేసు కూడా నమోదవ్వలేదు. ఇమ్యునైజేషన్ కార్యక్రమం ద్వారా 97.5 శాతం ఇమ్యునైజేషన్ జరిగింది. రాబోయే రెండునెలలలో ఈ వ్యాక్సిన్ వేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నారు.

ఏరియా ఆసుపత్రులను టీచింగ్ ఆసుపత్రులతో అనుసంధానం చేద్దామనుకుంటున్నాము. దానివల్ల అక్కడ చికిత్సా విధానం బాగుంటుంది. అలాగే పి.యం.పి, ఆర్.యం.పి విషయంలో అధ్యయనం చేసి తప్పకుండా ఒక విధాన నిర్ణయం తీసుకుంటాము.

ప్రొఫెసర్ కేసుల విషయానికి వస్తే సుప్రీమ్‌కోర్టులో కేసులు పెండింగ్‌లో ఉండడం వల్ల ఆ ఖాళీలను భర్తీ చేయలేకపోతున్నాం. త్వరలోనే డి.పి.సి నిర్వహిస్తాము. అసోషియేట్ ప్రొఫెసర్స్‌లేరు కనుక త్వరలోనే ఈ ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. 24x7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గైనిక్, అనెస్థటిస్టు, స్పెషలిస్టులందరూ ఉండేటట్లు చర్యలు తీసుకుంటాము.

ఈరోజు ఆసుపత్రుల పోస్టింగుల విషయం చూస్తే ఎక్కువమంది వైద్యులు సిటీలలో ఉండాలని కోరుకుంటారు. వైజాగ్‌లోచూస్తే ఉండాల్సినదానికన్నా ఎక్కువ ఉంటే, శ్రీకాకుళంలో తక్కువ ఉంటున్నారు. అన్నిచోట్లా అదే సమస్య. వైద్యులందరూ వచ్చి డెప్యుటేషన్ కానీ, మిస్ మ్యాచింగ్ పోస్టుకానీ అడుగుతున్నారు. వాళ్ళు డిగ్రీని న్యూరాలజీలో చేసి ఇక్కడికొచ్చి పెథాలజీలో పనిచేస్తామంటారు. డాక్టర్స్ అంటే సొసైటీలో మంచి గౌరవమున్నవాళ్ళు. వాళ్ళకి కావలసినచోట పోస్టింగు కోసం వారు ప్రజాప్రతినిధుల వద్దకొచ్చి అడిగితే, ఆ ప్రజా ప్రతినిధులు మమ్మల్ని అడుగుతారు. పోస్టులు ఫిలప్ చేయడంలో మాకు నిజంగానే చాలా ఇబ్బందిగా ఉంది. మనమందరమూ దానిమీద సమావేశమై ఏ రకంగా చేద్దామో ఆలోచించి నిర్ణయం తీసుకుందాం. ఈరోజు నా వద్దకు వచ్చేవన్నీ డాక్టర్ల ట్రాన్స్‌ఫర్స్ గురించే. ఈ సభలోనే కూర్చుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఉండడంలేదని మనమే అంటాము. తరువాత వచ్చి ఆ వైద్యుని అమ్మగారికి, నాన్నగారికి ఆరోగ్యం బాగలేదు కాబట్టి ఫలానా చోటికి పోస్టుంగు కావాలని రెకమండ్ చేయడం జరుగుతుంది. కనుక ఏదో ఒక నిర్ణయం తీసుకుని దానిమీద ఒక పాలసీ చేయకపోతే గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యమనేది సమస్యగా తయారవుతుంది. కాబట్టి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుందాము.

నాకు ఈ సభలో ఉండడం కానీ, మాట్లాడడంకానీ చాలా సంతోషంగా ఉంది. నేను మొహమాటంలేకుండా చెప్తున్నాను. ఇక్కడ నాకేమీ టెన్షన్ లేదు. హిడెన్ ఎజెండా లేదు. మాట్లాడేటప్పుడు స్వేచ్ఛగా మాట్లాడవచ్చు. మీరందరూ కూడా స్వేచ్ఛగా మాట్లాడ్తారు. వేరేచోట

ఆ విధంగా కనిపించదు. వేరేచోట ఏమి మాట్లాడితే ఏమొస్తుందో అని టెన్షన్, భయం. ఒక 30 సంవత్సరాల గ్యాప్ తరువాత ఈ సభలోకి వచ్చాము. ఇక్కడ చాలా సంతోషంగా ఉంది. మీ అందరి సహకారానికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ : అధ్యక్షా, మంత్రిగారికి ధన్యవాదాలు. చాలా తక్కువ కాలంలోనే he is up to the task అని ఆయన సమాధానాన్నిబట్టి కనిపిస్తోంది. ఇదే ఎఫెక్టు కంటిన్యూ అయితే రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ మెరుగుపడవచ్చని నాకు నమ్మకం కలుగుతోంది. చర్చలోకి రాని మూడు, నాలుగు అంశాలను నేను ప్రస్తావిస్తాను.

మొదటిది, కార్పొరేట్ ఆసుపత్రులకు అనుమతులిచ్చినప్పుడే 25 శాతం ఇన్ పేషెంట్స్, లేకపోతే 10 శాతం అవుట్ పేషెంట్స్, రెండు హ్యాబిటేషన్స్ను అడాప్ట్ చేసుకుని, ప్రతి 15 రోజులకొకసారి మెడికల్ క్యాంప్స్ పెట్టాలని, సర్వీసు ఛార్జీలను డిస్ప్లే చేయాలనే నిబంధనలున్నాయి. కానీ ఇవేవీ పాటించడంలేదు. గతంలో వచ్చినప్పుడు మేము చెప్పాము, వాళ్ళు వినలేదు. చాలా లైట్గా తీసేశారు. దానికి ఎఫెక్టివ్ మెకానిజం, నిరంతరం మానిటరింగ్ జరిగేటట్లు చేస్తే బాగుంటుంది. నా అభిప్రాయమేమంటే Private Corporate hospitals have equal responsibility, if not more. రాయితీలమీద అన్ని సౌకర్యాలను కల్పించాము కాబట్టి కార్పొరేట్ హాస్పిటల్స్ వారి బాధ్యతలను వారు నిర్వహించేటట్లు చేయడమనే హక్కు కూడా ఈ సమాజానికుంది.

రెండవది, జనరల్ ఆసుపత్రులలో ఒక చిన్న రిపేర్ చేయాలన్నా ఎ.పి మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్కు రాసి తెప్పించుకోవాలి. నాకే అలాంటి ఒక సంఘటన ఎదురైంది. మా అబ్బాయికి ఒక చిన్న ఆపరేషన్ చేయాల్సిన అవసరమొచ్చి వైజాగ్ కె.జి.హెచ్లో అడ్మిట్ చేస్తే అక్కడి స్పెషల్రూములో ఏ.సి పనిచేయడంలేదు. సూపరింటెండెంట్గారికి చెప్తే, ఆయన దీనిగురించి నేను డి.ఇకి రాయాలి. డి.ఇ హైదరాబాద్కి రాస్తే ఆ తరువాత వస్తుందన్నారు. మీరు రాయండని చెప్పాను. మా అబ్బాయి చికిత్స కొరకు కె.జి.హెచ్లో నెలరోజులున్నాము. నెల రోజులైనా ఏ.సి రాలేదు. ఎందుకైనా మంచిదని మేము స్వంత డబ్బులతో ముందే రిపేర్ చేయించాము. మా అబ్బాయిని డిశ్చార్జ్ చేసిన తరువాత ఆ ఏ.సి మిషన్ను వేరేచోటికి పట్టుకుపోయారు. అంటే ఆసుపత్రులలో ఎంత దయనీయమైన పరిస్థితులున్నాయో? ఒక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏ.సి మిషన్ రిపేర్ చేయించే ఆర్థికమైన పవర్స్ లేకుండా కె.జి.హెచ్ను ఆయనేమి నడుపుతారు? ప్రతీది సెంట్రలైజ్ చేయకుండా మీరొకసారి రీ విజిట్ చేయండి. ఆసుపత్రులకు అవసరమైన కొన్ని థియేటర్స్, స్ట్రక్చర్స్, అదనపు గదులు లాంటివి ఏమైనా కావాలంటే అటువంటివి పైస్థాయిలో చూడాలి తప్ప రోజువారీ మెయింటెనెన్స్, రిపేర్లు కూడా సెంట్రలైజ్ చేయడమంటే ఆ సూపరింటెండెంట్స్ ఏమీ చేయలేని పరిస్థితి. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించండి.

శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో 30 మంది కాంట్రాక్టు పద్ధతిలో చేరిన టీచింగ్ అసోసియేట్స్కు ఇతర ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్టు డాక్టర్లుగా ఉద్యోగాలొచ్చినా కూడా అక్కడ చేరకుండా ఇక్కడికొచ్చేశారు. ఎందుకంటే ఆ కాంట్రాక్టుకంటే ఈ కాంట్రాక్టు కొద్దిగా మెరుగని వచ్చారు. రిమ్స్కు సంబంధించి చట్టం చేసినప్పుడే అటానమస్ కాలేజీగా నడుపుతాం,

మామూలు కాలేజీలకంటే ఎక్కువ జీతాలిచ్చి తీసుకెళ్ళడానికి వీలవుతుందని అన్నారు. ఆ స్పిరిట్‌ను అంగీకరించి అప్పుడు ఆ చట్టాన్ని పాస్ చేశాం.

సా. 04.10.

కానీ ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకుందనేది తమరు ఒక్కసారి రిమ్స్ పాలసీని విజిట్ చేయాలి. మినిమమ్ నంబర్ ఆఫ్ టీచింగ్ ఫాకల్టీ కూడా లేకుండా మెడికల్ కాలేజీలు ఎలా రన్ అవుతాయనేది చూడాలి. కడప, ఒంగోలు మరియు విశాఖపట్నం ఈ మూడు చోట్లా ఇదే పరిస్థితి ఉంది. విశాఖపట్టణంలో పాత నర్సింగ్ కాలేజీ ఉంది. But it is still in the campus of Andhra Medical College. డాక్టర్స్ కాలనీ ఉన్న చోట దానికి వేరే స్థలం కేటాయించారు. కానీ ఇంతవరకు ఆ స్థలాన్ని దానికివ్వలేదు, అక్కడ వాళ్లు కట్టడానికి అనుమతి అడిగితే కూడా ఇవ్వలేదు. నాలుగైదు సంవత్సరాల నుండి అనుమతికి సంబంధించిన ఫైలు డి.ఎమ్.ఇ ఆఫీసు, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫీసుల చుట్టూ తిరుగుతోంది. ఎటువంటి ప్రోగ్రెస్ లేదు. Oldest institutions ఉన్న చోట ఒక సొంత బిల్డింగు కూడా లేని పరిస్థితులలో నర్సింగ్ కాలేజీలున్నాయి. ఈ విషయాన్ని తమరు దయచేసి పరిశీలించాలని కోరుతున్నాను. మరొక విషయం ఏమిటంటే శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయి. బాధితులను పలకరించడానికి వెళితే మమ్మల్ని పలకరించడానికి రావద్దని చెప్పారు. ఎందుకంటే పరామర్శించేవాళ్లే ఎక్కువయ్యారు కానీ మాకు సాయం చేసేవారు లేరు. మీరు వచ్చి పత్రికలలో వార్తలు వేయించుకుని పోతున్నారు. మమ్మల్ని రావద్దని చెప్పారు. వెళ్లినందుకు మాకు వాళ్లు ఇచ్చిన మర్యాద ఇది. ఇక్కడ విషయమేమిటంటే వాళ్లు అంతగా విసిగిపోయి ఉన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న PHC లలో డయాలసిస్ యూనిట్లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. దానిమీద National Institutes వాళ్లు కూడా వచ్చి పరిశోధనలు చేసి ఎందుకు అక్కడ ప్రత్యేకంగా ఎక్కువగా ఉన్నాయో కారణం తెలుసుకోలేక వెనక్కి వెళ్లి పోయారు. పరిశోధన పూర్తయ్యేవరకూ, ఒక స్టడీ యూనిట్‌ని ఏర్పాటు చేసి, శాస్వత పరిష్కారం కనుగొనేవరకూ పరిశోధన జరగాలి. ఆ రకంగా జరగనందువల్ల వాళ్లు, చేతులెత్తేసి వెళ్లి పోయారు. మేము చూసిన గ్రామంలో ఇంటికో వ్యక్తి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. వాళ్లు డయాలసిస్ చేయించుకునే శక్తి ఉన్న వాళ్లు కాదు. అక్కడి ప్రజలు చాలా పేదవారు. కాబట్టి ఉద్దానం ప్రాంతంలో ఒక డయాలసిస్ యూనిట్ ప్రతి పి.హెచ్.సి.లో అందుబాటులో ఉండేలా చేయాలి. ఆ ప్రాంతంలోనే ఎందుకు ఈ వ్యాధి ఎక్కువగా వస్తోందనే విషయం పై సమాధానం దొరికే వరకూ నేషనల్ హెల్త్ ప్రాజెక్టులోకి తీసుకొని పరిశోధన చేయాలి. అటువంటి సమస్యే విశాఖపట్టణం ఏజెన్సీ ప్రాంతం గిరిజనులలో సికిల్ సెల్ ఎనీమియా ఇన్సిడెన్స్ చాలా ఎక్కువగా ఉంది. దానిని కూడా ఇప్పటివరకూ పరిశోధించి ఎందుకు వస్తొందో కారణం తేల్చలేదు. ట్రైబల్ హెల్త్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం వద్ద కూడా నిధులు ఎక్కువగా ఉంటాయి. ఆ నిధులను కూడా మనం ఉపయోగించుకోగలిగితే ఈ సికిల్ సెల్ ఎనీమియా కు గల కారణాలు సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలుక్యులర్ బయాలజీ లాంటి జాతీయ రీసెర్చ్ యూనిట్స్ తో కో ఆర్డినేట్ చేసుకుని అక్కడ ఒకటి పెట్టగలిగితే పరిష్కారం దొరుకుతుంది. అలాగే మలేరియాకు సంబంధించిన కేసులు ఎక్కువగా ఉండడానికి గల కారణాలను కనుగొనాలి. ప్రతీసారీ మాకు ఏజెన్సీ లో వస్తున్న ఇబ్బంది ఏమిటంటే అక్కడున్న డాక్టర్స్ చాలా ఓపెన్ గా చెబుతున్నారు. మలేరియా ఉన్న మాట వాస్తవం, కానీ మేము దానిని రికార్డ్ చేయం, చేస్తే ఈ మలేరియా ఎరాడికేషన్ ప్రోగ్రామ్‌కు సంబంధించి నింపాల్సిన కాగితాలు చాలా ఎక్కువగా ఉంటాయి. అవి నింపే సమయంలో మరో పదిమంది వ్యక్తులకు వైద్యం చేస్తాం. కాబట్టి ఇవన్నీ పూర్తిచేయము. కాబట్టి మలేరియా లేదని చెప్పి రాస్తాం. సాధారణ జ్వరం అని రాస్తాం, లేదంటే మయోకార్డియక్ అరెస్ట్ వల్ల చనిపోయాడని రాస్తాం,

మలేరియా రూట్ కాజ్ అనే విషయం మేము ఎక్కడా చూపించం, మీరు ఏంచేసుకుంటారో మీ ఇష్టం అన్నారు. ఆ డాక్టర్స్‌ని మెచ్చుకోవచ్చు. అది వాళ్లకున్న ప్రాక్టికల్ ప్రాబ్లం. కానీ మలేరియా ఇన్సిడెన్స్ అనే దానికి పరిష్కారం రావడం లేదు. ఆక్చువల్ గా దాని గ్రేవిటీ తక్కువ రిఫ్లెక్ట్ అవుతోంది. దానివల్ల మనం నష్టపోతున్నాం. మా విశాఖ ఏజెన్సీలోనే ఈ మలేరియా కారణంగా ప్రతీ సంవత్సరం వందలమంది చనిపోతున్నారు. కాబట్టి దీనికి గల కారణాలు, పరిష్కార మార్గాలు కనుక్కోవాలని కోరుతున్నాను. చివరిసారిగా గౌరవనీయులైన మంత్రిగారు రిక్వెస్ట్ చేసిన విషయంతో నేను కూడా ఏకీభవిస్తాను. డాక్టర్స్ ట్రాన్స్‌ఫర్ విషయంలో రికమెండేషన్స్ తీసుకురావద్దన్నారు. They are capable of taking care of themselves and they should take care of the society. అదే విధంగా కొంతమంది డాక్టర్స్ నుంచి వస్తున్న ఫిర్యాదు ఏమిటంటే వాళ్లల్లో పలుకుబడి ఉన్నవాళ్లు డిప్యుటేషన్స్, రకరకాలుగా వారికి కావాల్సిన ప్రాంతాలలో వేయించుకుంటున్నారు. పలుకుబడి లేనివాళ్లు సంవత్సరాల తరబడి మారుమూల ప్రాంతాలలో ఉండిపోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక ట్రాన్స్‌పరెంటు ఓపెన్ ట్రాన్స్‌ఫర్ పాలసీని అందరికీ యూనిఫామ్‌గా అమలయ్యేలా చూడాలి. అలా చేస్తే అందరికీ న్యాయం చేసినట్లవుతుంది.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్) : అధ్యక్షా, పూర్ ఫెర్‌ఫార్‌మెన్స్ డిపార్ట్‌మెంట్ ఏదైనా ఉంది అంటే అది ప్రభుత్వ మెడికల్ వైద్యశాలలు. నా స్వానుభవంతో చెబుతున్నాను, 30 సంవత్సరాల క్రితం మా తల్లి గారి పేరుమీద ప్రభుత్వ వైద్యశాలను భవనం దానం చేసి పెట్టించాను. మొదట 60 నుండి 70 మంది పేషెంట్లు వచ్చేవారు. తర్వాత కాలంలో డాక్టర్స్ ఎవ్వరూ సరిగ్గా రారు, ఎప్పుడో వస్తారు. కాబట్టి గౌరవ సభ్యులు శ్రీ కామినేని శ్రీనివాస్ గారు దాదాపు 30 సంవత్సరాల తరువాత వచ్చారు, ఎంతో విగరస్ గా పనిచేస్తున్నారు. చాలా సంతోషం. అదే స్పిరిట్‌తో పనిచేస్తే వైద్యవిధానంలో కొంత మార్పువస్తుంది. డాక్టర్స్ విషయంలో బయోమెట్రిక్ సిస్టమ్ పెట్టండి, ఈ రోజులలో చిన్న చిన్న స్కూల్స్, కాలేజెస్‌లలోనే పెడుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో కూడా ఈ విధానం పెట్టండి, అప్పుడు డాక్టర్స్ సరైన టైమ్‌కు వచ్చేందుకు అవకాశం కలుగుతుంది. ప్రజలకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నాము.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశాలలో ఒక డిప్యూటీ ఛైర్మన్‌ని, ఒక ఛీఫ్‌విప్‌ని, ఇద్దరు విప్‌లను ఇచ్చింది. అదేవిధంగా కాగితాలతో కాకుండా ఆన్‌లైన్ ద్వారా వర్క్ చేయాలని అందరికీ ఐపాడ్స్‌ను ఇచ్చి సంతోషపరుస్తూ పంపిస్తున్నారు. చాలా సంతోషం. చివరిగా మెడికల్ అండ్ హెల్త్ మీద చర్చ జరుగుతోంది. నేను కేవలం రెండు సూచనలను మాత్రం చేయదలచాను. నేను మాట్లాడదలచుకున్న విషయాలు చాలా ఉన్నప్పటికీ సమయం లేకపోవడంతో రాత పూర్వకంగా వైద్యశాఖా మంత్రిగారికి అందజేస్తాను. నేను 1969 వ సంవత్సరంలో పుట్టాను, నా చిన్నతనంలో మశూచికం ఉంటే తెలియపరచండి వెయ్యి రూపాయలు బహుమతిగా పొందండి అని వాల్ పోస్టర్స్ చూసేవాడిని. వైద్యశాఖావారు దానిని పూర్తిగా నిర్మూలించగలిగారు. తర్వాత పోలియో వ్యాధితో చాలా మంది బాధపడ్డారు. వైద్యశాఖావారు దానిని కూడా ఒక డ్రైవ్ గా తీసుకుని దానిని నిర్మూలించారు. ఇందాకే వైద్యశాఖా మంత్రిగారు పోలియో వందశాతం నిర్మూలించబడిందని ప్రకటించారు. దానికి హెల్త్ శాఖ వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం ఎయిడ్స్ గురించి పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉంది. దాని మీదకూడా ఎంతో ప్రచారం చేసి, ఎయిడ్స్ వ్యాధిని 80 శాతం వరకూ అదుపు చేయగలిగాము. అదేవిధంగా ఇప్పుడు క్యాన్సర్ వల్ల దాదాపుగా 60 శాతం ప్రజానీకం బలవుతున్నారు. వాతావరణం, ఆహారపు అలవాట్లలో మార్పులు రావడం వల్ల ఈ క్యాన్సర్ ఎక్కువగా ప్రబలుతోంది.

దీని గురించి కూడా విస్తృతంగా ప్రచారం చేసి, నిర్మూ లనకు సంబంధించిన కేర్ తీసుకుని మన ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నాను.

రెండవది ఈ నీటిలోని తేడావల్ల కొన్ని వ్యాధులు వస్తున్నాయి. ఉదాహరణకు ఇందాక చర్చించినట్లు నీటిలోని తేడాలవల్ల శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. అదేవిధంగా ప్రకాశం జిల్లాలో చిన్నారులు బోర్ వాటర్ తాగడం వల్ల ఎముకలకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయి. మన 13 జిల్లాలలో నీటికి సంబంధించిన డ్రైవ్‌లు చేసి, క్యాన్సరు, నీటికి సంబంధించిన వ్యాధుల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా ఈ సభద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు): అధ్యక్షా, తిరుపతి ప్రధాన యాత్రాస్థలం కాబట్టి రుయా ఆసుపత్రి ఎప్పుడూ రోగులతో కిటకిటలాడుతుంటుంది. అక్కడ డయాలసిస్ యూనిట్ల అవసరం చాలా ఉంది. ప్రస్తుతం ఉన్నవి కూడా పనిచేయడం లేదు. వెంటిలేటర్స్ ఉన్నవాటిల్లో చాలా పాడయ్యాయి. కొత్త యూనిట్స్ కావాలని మీకు తెలియజేస్తున్నాము. అదేవిధంగా ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీలో ఇందాక మన శర్మగారు చెప్పినట్లుగా ఈ కాంట్రాక్టు డాక్టర్లు అపాయింట్ అవ్వడం మరో కాంట్రాక్టు దొరికితే వెళ్లిపోవడం జరుగుతూ, డాక్టర్ల కొరత ఉంది. అదేవిధంగా స్విమ్స్‌లో కూడా డయాలసిస్ యూనిట్ల కొరత ఉంది. ఆ ప్రాంతాలలో ఎక్కువగా కిడ్నీ సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. 2013, నవంబరు - 2014 ఫిబ్రవరి మధ్య కాలంలో ఈ మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా డాక్టర్స్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ఒక పాలసీని తీసుకురావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

సా.04.20

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు: అధ్యక్షా, విద్య తరువాత సామాజికాభివృద్ధిలో, మానవాభివృద్ధిలో చాలా ముఖ్యమైనది ఆరోగ్యం. దీనికి సంబంధించి నేను 10, 15 నిమిషాల పాటు మాట్లాడదామనుకున్నాను గానీ, 5 నిమిషాల్లోనే ముగిస్తాను. ఈ సందర్భంగా నేను నాలుగు సూచనలు చేయదలుచుకున్నాను.

ముఖ్యంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలనేవి అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా విస్తరించాల్సిన అవసరముంది. ప్రతి ఆరోగ్య కేంద్రంలోనూ కనీసం ముగ్గురు డాక్టర్లు, తగిన సిబ్బంది ఉండాలి. అందులో ప్రత్యేకంగా ఒక మహిళా డాక్టరు ఉండేలా చర్యలు తీసుకోవాలనేది నా సూచన. ప్రతి జిల్లాలోనూ ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. అది చాలా మంచి నిర్ణయం, అవసరం కూడాను. ప్రతి ఆసుపత్రిలోనూ కనీస మందులుండాలి. అవి ఇప్పుడు ఎక్కడా లభ్యం కావడం లేదు. ఆ ఏర్పాట్లు కూడా చూడాల్సిన అవసరముంది.

రెండవ సూచనేమంటే – వైద్య విద్య. దీనికి సంబంధించి నాణ్యమైన విద్య అందాల్సిన అవసరమున్నది. ఇప్పుడున్నటువంటి వైద్య విద్యను పరిశీలిస్తే, రాష్ట్రంలో అరకొర సౌకర్యాలతో వైద్య విద్యను అందిస్తున్న సంస్థలున్నటువంటి నేపథ్యంలో, ప్రభుత్వం ఖచ్చితంగా వాటికి చెక్‌పెట్టాల్సిన

అవసరముంది. మంచి వైద్య విద్యను మనం అందించాలి. ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కేటగిరీలో 463 ఖాళీలున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. మరి ఈ 463 మంది ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లని నియమించకుండా, ఇప్పుడున్న వైద విద్యా విధానాల ద్వారా నాణ్యమైన డాక్టర్లు తయారయ్యే పరిస్థితి ఉండదని తెలియజేస్తున్నాను.

అలాగే, ఈ రోజు నిత్యావసర వస్తువులైన మందుల ధరలు కూడా చుక్కలనంటుతున్నాయి. కాబట్టి, ఈ ధరల్ని అదుపు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. అలాగే, మన దేశంలో 348 రకాల మందులుంటే సరిపోతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక సర్వేలో చెప్పింది. మరిప్పుడు ఎన్ని వేల రకాల మందులున్నాయో మీరొక్కసారి ఆలోచించండి. ఆ మందుల ధరల మీద కూడా నియంత్రణ చేపట్టడం అవసరమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే, 1996 నాటికి ఈ రిషికేష్ మరియు ఐడిపిఎల్‌లో మందుల తయారీ యూనిట్లు అదిరిపోయే రేట్లతో మందులు తయారు చేస్తూ మూతపడిన పరిస్థితి కూడా ఉంది. దాంతోబాటు, హిందూస్థాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్ వేర్వేరు యూనిట్లని బహుళ జాతి సంస్థలకు అప్పగించింది. ఆ తరువాత వాళ్లు వాటిని లాభాల్ని ఆర్జించే యూనిట్ల క్రింద తయారుచేశారు. కాబట్టి, ప్రభుత్వ రంగంలోనే ఈ మందుల తయారీ పరిశ్రమల్ని మనం ఎందుకు చేపట్టకూడదు? లాభాల్ని ఆర్జించే మన ప్రభుత్వ రంగ సంస్థల్ని, బహుళ జాతి సంస్థలకు ఎందుకు అప్పజెప్పాలి అన్నది మరో ప్రశ్న.

అదేవిధంగా, ఈ రోజు జనరిక్ మందులను ఉపయోగంలోకి తేవడం ద్వారా ప్రజలకు మంచి నాణ్యమైన మందుల్ని అందించొచ్చు. అలాగే, ప్రభుత్వ రంగంలోనే ఈ జనరిక్ మందుల షాపులను తెరవాల్సిన అవసరం కూడా ఉందనేది నా సూచన. ముఖ్యంగా నకిలీ మందులను అరికట్టడమనేది ఒక ప్రధానమైన పనిగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే, ట్రైబల్ ఏరియాల్లో ఆరోగ్యం మీద ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలనేది మరొక సూచన.

ప్రభుత్వం గతంలో పాఠశాల విద్యార్థుల కోసమని అనేక ఆరోగ్య పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది. ఏ ఆరోగ్య పథకం క్రిందైనా, ఏ ప్రభుత్వం వచ్చినా చక్కగా ఒక షీటు పెట్టేస్తారు. రంగు రంగులతో, ఒకొక్క షీటు 5, 10 రూపాయల ఖరీదుంటుంది. అందులో ఎత్తూ, బరువు ఒక్కసారే కొలుస్తారు. ఆ తరువాత 5 ఏళ్ల వరకు అవి కొలిచే పరిస్థితి ఉండదు. డాక్టర్లు వచ్చి చెక్ చేసే పరిస్థితి కూడా ఉండదు. అలాగే, ఎప్పుడో ఒక నర్సు వస్తారు. ఆ మందుల్ని కూడా మూడు, నాలుగు నెలలకు కాలం చెల్లిపోతాయనుకునే ఐరన్ ట్యాబ్లెట్లో, మరొకటో తీసుకొచ్చి ఇచ్చే పరిస్థితి కూడా కనబడుతోంది. కాబట్టి, పాఠశాలల్లో ఈ ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏం చర్యలు తీసుకుంటారనేది కూడా మంత్రి గారు చెప్పాలి. ఆ విషయంలో శ్రద్ధ వహించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చివరిగా నా సూచనేమంటే – ఏ పథకం అభివృద్ధిలోకి రావాలన్నా నిధులు అవసరం. బడ్జెట్లో వైద్య రంగానికి దాదాపుగా 7 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరముంది. అలాంటిది మనం

5 శాతం కూడా కేటాయించలేదు. సుమారు రూ.4,000 కోట్లు నిధులు కేటాయించాము. తీరా ఈ మొత్తం ఖర్చుపెట్టే విషయానికి వచ్చేటప్పటికీ, అది ఖర్చవుతోందా, లేదా అనేటటువంటి అనుమానం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఏదిఏమైనా మన మంత్రి గారు మాత్రం చాలా చురుగ్గా పెద్ద ఎత్తున అన్ని ఆరోగ్య కేంద్రాలను సందర్శిస్తున్నారు. ఏదోఒకటి చెయ్యాలన్న తపనైతే మంత్రి గారికి ఉంది. కాబట్టి, వారికి మా పూర్తి సహాయ సహకారాలను అందిస్తాము.

మరో విషయమేమంటే – ఆరోగ్యానికి సంబంధించి చైనాలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ భీమా పథకం ఉంది. కార్మికుల కోసం కార్మిక భీమా పథకం ఉంది. సహకార వైద్య పథకం అనేది గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే వారి కోసమని ఏర్పాటు చేసిన పరిస్థితి కూడా ఉంది. ఇవాళ ఉన్నటువంటి మన భీమా పథకం మాత్రం అంత ఉపయోగకరంగా లేదని కూడా చెప్పారు. అది కూడా ఒకసారి పరిశీలించమని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సెలవు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, ఎంప్లాయిస్ హెల్త్ కార్డుల విషయం కూడా మంత్రి గారు చెబితే బాగుంటుంది.

డా.కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, అందరికీ నమస్కారం. ఎందుకంటే, ఇప్పటివరకు ఐలాపురం వెంకయ్య గారొక్కరే మాట్లాడలేదు. నాకు అర్థమౌతోందేమంటే ...

మిస్టర్ ఛైర్మన్ః శ్రీనివాస్ గారూ.. సభ్యులందరూ చెప్పారు. చాలా రకాల రోగాలు అరికట్టగలుగుతున్నారు గానీ, కొత్త రోగాలు కూడా వస్తున్నాయన్నారు. ఈ మధ్యనే నేను ఎబోలా వైరస్ గురించి విన్నాను. సౌతాఫ్రికా నుండి ఆ వైరస్ వచ్చిందని, చిత్తూరు జిల్లాలో దాని వల్ల ఒక మరణం కూడా సంభవించిందని అన్నారు. అందువల్ల, ఇది చాలా భయంకరమైనది. కొత్త రోగాలు మన దేశానికి రాకుండా చేయడం, వాటిని ఎలిమినేట్ చేయడం, వాటిని ఎట్లా నివారించాలనే దానికి ప్రభుత్వం ముందుగా ప్రికాషన్స్ తీసుకుంటే మంచిది.

డా.కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, రాష్ట్రంలో హెల్త్ పరిస్థితి ఎలా ఉందో, మన శాసన సభ, శాసన మండలిలో చర్చ ద్వారా అర్థమౌతోంది. నా శాఖకు సంబంధించి ఏ రోజూ రెండు, మూడు ప్రశ్నలకు తక్కువ లేవు. రోజుకు మూడు చొప్పున, ఒక్కోరోజు నాలుగు ప్రశ్నలు కూడా వస్తున్నాయి. దాన్ని బట్టి తీవ్రత నాకు అర్థమౌతోంది. సభ్యులందరూ మాట్లాడటంలోనూ వారి ఆవేదన నాకు అర్థమౌతోంది. తప్పకుండా హెల్త్ని ఇంప్రూవ్ చేయాల్సిన అవసరముంది.

ఇంతకుముందు సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారు మాట్లాడారు. ఈ కెజిహెచ్ గవర్నమెంట్ హాస్పిటల్లో మనం ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నాము. ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే, సొంతం వాళ్లకే ఆ డబ్బులు వెళ్లిపోతున్నాయి. కానీ, గవర్నమెంట్ హాస్పిటల్స్లో చికిత్స పొందితే, 20 శాతం రివాల్వింగ్ ఫండ్ క్రింద డబ్బు మనకు వెనక్కు వస్తుంది. ఆ విధంగా వెనక్కు వచ్చిన మొత్తమే సుమారు రూ.80 కోట్ల వరకు ఉంది. ఆ మొత్తంతో హాస్పిటళ్లను ముందు బాగుపరుద్దామని అనుకున్నాము. మిగిలిన 80 శాతంలో, 35 శాతం అక్కడి డాక్టర్లకు, నర్సులకు, ప్యారామెడికల్ సిబ్బందికి వెళ్లిపోతున్నాయి. అంటే అక్కడ సర్జరీ చేసినా, మందులు ఇచ్చినా వాటికి

ఈ మొత్తం ఖర్చు అవుతుంది. మిగిలిన మొత్తంలో మరో 45 శాతం హాస్పిటల్‌కు వెళ్లిపోతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ హాస్పిటళ్లలో ఈ రివాల్వింగ్ ఫండ్ క్రింద మొత్తం రూ.38 కోట్లు ఉంటే, ఒక్క కేజీహెచ్‌కు మాత్రమే రూ.5 కోట్ల వరకు ఫండ్స్ ఉన్నాయి. అక్కడి సూపరింటెండెంట్ గారు ఎందుకు చెప్పారో తెలియదు గానీ, అవసరమైనప్పుడు ఆ మొత్తం నుండే ఖర్చుపెట్టాలి. హాస్పిటల్ డెవలప్‌మెంట్ ఫండ్‌లో పరిధికి మించి ఎక్కువ మొత్తంలో ఖర్చుపెట్టాలంటే మాత్రం కలెక్టరు మొదలైన వాళ్లతో కూర్చుని మాట్లాడుకోవాలి గానీ, పది వేల లోపైతే అస్సలు ఎవ్వర్నీ అడగక్కర్లేదు. నేరుగా ఆయనే తీసి ఖర్చుపెట్టొచ్చు. ఆ విధంగా ఎందుకు జరిగిందో, తప్పకుండా ఎంక్వైరీ చేస్తాము. అలాగే, కార్పోరేట్ ఆసుపత్రుల విషయం గురించి చెప్పారు. తప్పకుండా వాటిని నియంత్రణ చెయ్యాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మన పొరుగు రాష్ట్రమైన తెలంగాణా ఆరోగ్య శాఖా మంత్రి గారికి ఈ విషయం చెబుతాను. ఎందుకంటే, ఎక్కువ భాగం కార్పోరేట్ ఆసుపత్రులు ఇక్కడే ఉన్నాయి. మన ప్రాంతంలో అవి తక్కువున్నాయి. తప్పకుండా, వాటిని నియంత్రణ చేయాల్సిన బాధ్యత మన పైన ఉంది. రిమ్స్ చట్టం మేరకు, మామూలు ఆసుపత్రుల్లో పనిచేసే వారికన్నా ఎక్కువ జీతాలు పెట్టడం వల్ల చాలా మంది వెళ్లి అక్కడ జాయిన్ అయ్యారు. అయితే, ప్రస్తుత పరిస్థితి అట్లా లేదు. రిమ్స్ ఆసుపత్రులను కూడా మెయిన్ స్ట్రీమ్‌లోకి తీసుకురావాలి. నేను శ్రీకాకుళం, నెల్లూరు ఆసుపత్రులను స్వయంగా చూశాను. అక్కడ కాంట్రాక్టర్లు వర్క్ కంప్లీట్ చేయకపోవడం వల్ల, ఆ ఆసుపత్రుల పరిస్థితి చూస్తే నిజంగానే నాకు బాధగా అనిపించింది. అలాగే, కడప రిమ్స్‌కు కూడా త్వరలోనే వెళ్లాలి. అక్కడ రిమ్స్ బాగానే ఉంది గానీ, ఊరికి దూరంగా కట్టారట. కడప టౌన్ నుండి 13 మైళ్ల దూరమంటున్నారు. తప్పకుండా, ఈ ఆసుపత్రులను ఏ రకంగా మెయిన్ స్ట్రీమ్‌లోకి తీసుకువచ్చి అభివృద్ధి చేయాలనే విషయంలో త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుని, రిమ్స్ ఆసుపత్రులను ఏ రకంగా రెక్టిఫై చెయ్యాలనేది చూస్తాము. నర్సింగ్ కాలేజీ విషయం కూడా చెప్పారు. అది తప్పకుండా ఉంది.

ఇక ఉద్దానం విషయానికి వస్తే, నిజంగానే బాధేస్తోంది. Highest incidents with regard to kidney failures are there in Uddhanam. దాని తరువాతే శ్రీలంక, దక్షిణాఫ్రికాలు. దీనికి జెనెటిక్ ప్రాబ్లమా అంటే కాదన్నారు. దీన్ని ఎక్స్‌పర్ట్స్ కూడా పరిశీలించారు. దీని మీద ఒక కమిటీని వేశాము. త్వరలోనే రిపోర్టు కూడా వస్తుంది. మరి అక్కడున్న వాటర్లోనో, లేదా some anti-body, anti-gen reaction వల్లో తెలియదు గానీ, ఎక్స్‌పర్ట్స్ కమిటీ నివేదికివ్వాలి. శ్రీకాకుళంలో డయాలసిస్ యూనిట్లు ఉన్నాయి. టెక్కలిలో కూడా త్వరలోనే డయాలసిస్ యూనిట్స్ పెడతాము.

సా.4.30

రాష్ట్రంలో దాదాపు 170 డయాలసిస్ యూనిట్లు పిపిఏ మోడల్లో పనిచేస్తున్నాయి. అవి చాలడం లేదు. అన్ని చోట్ల వెయిట్ లిస్ట్ ఉండి చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి 100 డయాలసిస్ మిషన్లకు ఆర్డర్ ఇచ్చాం. త్వరలోనే అవి వస్తాయి. అవి వచ్చిన తరువాత పరిస్థితి కొంత ఇంప్రూవ్ కావడానికి ఆస్కారముంది. మలేరియా కేసులకు సంబంధించి డాక్టర్లు చెబుతున్న ఇబ్బందులను పరిశీలించి వాటి పరిష్కారానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాం. సికిల్‌సెల్ ఎనీమియా గురించి మా టీం ఒకసారి వెళ్లి పరిశీలిస్తుంది.

సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రుల విషయానికి వస్తే.. జిల్లాకు ఒక సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి తప్పకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో PMSSY క్రింద రెండు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రులను ఇచ్చారు. ఇంకా ఐదు కావాలని ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాయడం జరిగింది. దానిని పర్స్యూ చేయడాని త్వరలోనే ఢిల్లీ వెళ్లి మా వంతు ప్రయత్నం చేస్తాం. డాక్టర్ల కొరతను తీర్చడానికి త్వరలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయడానికి ప్రక్రియను మొదలు పెడుతున్నాం.

జనరిక్ మెడిసిన్స్ మీద ఒక పాలసీని త్వరలోనే ప్రకటిస్తాం. ప్రతి మండల కేంద్రంలో ఒక జనరిక్ మెడిసిన్ షాపు ఉండాలి. దానిని ఆసుపత్రిలో పెడదామా లేక బయట పెడదామా అనేది ఇంకా తేలలేదు. ఊరు మధ్యలో ఆసుపత్రికి సంబంధించి బిల్డింగ్ ఉంటుంది. దానిని వాడుకోవచ్చు. జనరిక్ మెడిడిన్స్‌ను ఆసుపత్రిలో ఎలాగైనా ఫ్రీగా ఇస్తాం కాబట్టి బయట వాళ్లకు కూడా జనరిక్ మెడిసిన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా షాపులను ఏర్పాటు చేయాలని ఉంది. అలాగే, టౌన్స్‌లో కూడా టౌన్ పాపులేషన్‌ను బట్టి రెండు లేక మూడు జనరిక్ మెడిడిన్స్ షాపులను ఓపెన్ చేద్దామని ఉంది. తమిళనాడులో అమలు చేస్తున్న విధానం బాగుంది. ఆ మోడల్‌ను ఒకసారి చూచి రమ్మని అధికారులతో చెప్పాం. అధికారులు చూచి వచ్చిన తరువాత త్వరలోనే ఇక్కడ కూడా ఆ మోడల్లో ఏర్పాటు చేస్తాం.

ట్రైబల్ ఏరియాలో హెల్త్ కేర్‌ను ఇంప్రూవ్ చేయాల్సిన అవసరముంది. తప్పకుండా ప్రయత్నం చేస్తాం. ప్రభుత్వం యొక్క thrust అంతా అదే. ఆరు నెలలకు ఒకసారి సంవత్సరంలో రెండు సార్లు తప్పకుండా డాక్టర్లు పాఠశాలలకు వెళ్లి పిల్లలను పరీక్షించే ప్రోగ్రాం ఇంతకు ముందే ఉంది. దానిని పక్కాగా అమలయ్యేటట్లు చూస్తాం. బడ్జెట్‌లో ఆరోగ్య శాఖకు దాదాపు రూ.4300కోట్లు కేటాయించారు. అది కాకుండా, ఎన్ఆర్‌హెచ్ఎం కింద కేంద్రం నుండి కూడా నిధులు వస్తాయి కాబట్టి వాటిని తీసుకురావడానికి తప్పకుండా మా వంతు ప్రయత్నాలు చేస్తాం.

ఉద్యోగులకు హెల్త్ కార్డుల విషయానికి వస్తే.. అది ఫైనల్ స్టేజిలో ఉంది. త్వరలోనే ఉద్యోగులకు హెల్త్ కార్డులను జారీ చేస్తాం. చాలా వరకు ఉద్యోగ సంఘాలు కోరిన విధంగానే చేస్తున్నాం. దాదాపు రూ.220కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తున్నాం. ఆరు నెలలు అయిన తరువాత ఒకసారి సమీక్షించి ఏమైనా మార్పులు చేయాలంటే చర్చించి చేద్దామనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. ఉద్యోగ సంఘాలు కూడా దానికి ఒప్పుకున్నారు. ఆరు నెలలు చూసి ఒకవేళ బడ్జెట్ ఎక్కువైతే అవసరమైతే మా షేర్‌ను కూడా పెంచుతామని ఉద్యోగ సంఘాలు వాలంటరీగా చెప్పాయి. ఇప్పుడు 40 : 60 అని అనుకున్నాం. అవసరమైతే 45:55 నిష్పత్తి చొప్పున కంట్రిబ్యూట్ చేయడానికి మాకేమి ఇబ్బంది లేదని వారు చెప్పడం జరిగింది. ప్రస్తుతం నెలకు రూ.90లు ఒక స్లాబ్, రూ.120లు ఒక స్లాబ్ చొప్పున పెట్టాం.

తరువాత, ఎబోలా గురించి ఛైర్మన్ గారు చెప్పారు. తప్పకుండా ఎబోలా వ్యాధి గురించి ఎయిర్‌పోర్టులలో స్క్రీనింగ్ జరుగుతోంది. దాని మీద రెండు, మూడు రోజులలో ఒక మీటింగ్ పెట్టుకొని ఇంకా ఏమి చర్యలు తీసుకోవాలో వాటిని తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఐలాపురం వెంకయ్య (స్థానిక సంస్థలు, కృష్ణా): అధ్యక్షా, మంత్రివర్యులతో నాకు చాలా సన్నిహిత సంబంధముంది. వారు, నేను ఒకే జిల్లాకు చెందిన వారం. ప్రత్యేకంగా వారి సామర్ధ్యం నాకు తెలుసు. సభలో ప్రతి సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సమాచారాన్ని కరెక్ట్‌గా తీసుకొని, సరైన సమాచారాన్ని సభకు ఇస్తున్నారు. వైద్యం విషయంలో ప్రజలకు సహాయం చేయడానికి ఇలాంటి మంత్రివర్యులను నియమించడమనేది చాలా సమంజసంగా ఉంది. మంత్రివర్యులు సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పారు. భవిష్యత్తులో వైద్యం విషయంలో ప్రజలకు ఎన్నో విధాలా ఉపయోగపడగల పనులను వారు చేయగలరని, చేస్తారని నేను నమ్ముతున్నాను. జైహింద్.

మిస్టర్ ఛైర్మన్ : కాంప్లిమెంటరీ క్లారిఫికేషన్.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, అందుకే, ఇంకా ఏమి చెప్పలేక ఒక నమస్కార బాణం వేశాను.

మిస్టర్ ఛైర్మన్ : దండంతో సరి.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, నన్నపనేని రాజకుమారి గారు ఏరియా ఆసుపత్రులలోనూ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ, ప్రైమరీ హెల్త్ సెంటర్లలోనూ అన్ని రకాల స్పెషలిస్టులుండాలని అంటున్నారు. దానికి సంబంధించి ఏమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీనివాస్ గారూ.. రాజకుమారి గారు అడిగేది.. గర్భిణీ స్త్రీలకు సంబంధించి, పిల్లలకు సంబంధించి కమ్యూనిటీ సెంటర్లలో స్పెషలిస్టులుండాలని. పిల్లలకు ఏదైనా వ్యాధి వచ్చినా, నొప్పి వచ్చినా ఆ పిల్లవాడు ఎక్కడ నొప్పి, ఏమి నొప్పి అనే దాని గురించి చెప్పలేడు. డాక్టరైతే వెంటనే గ్రాస్ప్ చేసి డయాగ్నైజ్ చేస్తాడు. అటువంటి గ్రాస్పింగ్ తల్లిదండ్రులకు ఉండదు. మూగ వాళ్లు తమకున్న వ్యాధి గురించి చెప్పలేని విధంగానే పిల్లలు కూడా చెప్పలేరు.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోనూ స్పెషలిస్టులుంటే మంచిదే కాని అవకాశం లేక వేయలేకపోతున్నాము. మేము అనుకున్నది ఏమిటంటే.. డిపార్ట్‌మెంట్ పరంగా ముందు ఏరియా ఆసుపత్రిలోనూ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ స్పెషలిస్టు టీంలుంటే at least patients మండల కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి వెళడానికి అవకాశం ఉంటుంది. అలాగే, గర్భిణీ స్త్రీలను అక్కడకు తీసుకెళితే ఎంఎంఆర్, ఐఎంఆర్‌లను తగ్గించవచ్చు కాబట్టి తప్పకుండా ఆసుపత్రులను పైనుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల వరకు బలోపేతం చేసుకుంటూ వద్దాం.

అధ్యక్షా, తమిళనాడులో హెల్త్‌ను మండల స్థాయి వరకు మాత్రమే తీసుకెళ్లారు. అక్కడ ప్రైమరీ స్థాయి వరకు హెల్త్‌ను తీసుకెళ్లలేదు. ఓన్లీ మండల్ స్థాయివరకే వెళ్లారు కాబట్టి అక్కడ విజయవంతమైంది. మనం ప్రైమరీ స్థాయి వరకు అంటే గ్రామ స్థాయి వరకు వెళ్లేసరికి పరిపాలనపరమైన సమస్యలు వస్తున్నాయి. టైంకు డాక్టర్లు ఉండకపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. ఇప్పటికే ఉన్న సిస్టంను మనం ఇంప్రూవ్ చేసుకోవాలి. తప్పనిసరిగా వాటిని బలోపేతం చేయాలి. సిహెచ్‌సీలో స్పెషలిస్టులందరూ ఉంటే గర్భిణీ స్త్రీలను 104, 108 వాహనాల ద్వారా అక్కడకు తీసుకెళవచ్చు కాబట్టి 104, 108 వ్యవస్థను బలోపేతం చేసుకుంటే బాగుంటుందని అనుకుంటున్నాము కాబట్టి ఆ రకంగా తప్పకుండా చేస్తాం.

MR. CHAIRMAN : Now, Statistics.

**Statistics for the Twenty First Session held from 18-08-2014 to 06-09-2014**

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days the Council sat | : | 15 |
| 2. | No. of hours the Council worked | : | 55 Hrs. 05 Mts |
| 3. | No. of Starred Questions answered orally | : | 104 |
| 4. | No. of answers to Starred Questions placed On the Table of the House on 6-9-2014 | : | 45 |
| 5. | No. of answers to Un-starred Questions Placed on the Table of the House on 6-9-2014. | : | 2 |
| 6. | No. of Supplementaries | : | 210 |
| 7. | No. of answers to Short Notice Questions Paced on the Table of the House on 6-9-2014. | : | 2 |
| 8. | No. of Notices under Rule 70 admitted and Statement made by the Minister. | | 4 |
| 9. | No. of speeches made by the Members | : | 97 |
| 10. | No. of Statements made by the Ministers | : | 1 |
| 11. | No. of bills Passed. | : | 5 |
| 12. | No. of Short Discussions answered | : | 4 |
| 13. | No. of Resolutions adopted | : | 2 |
| 14. | No. of Committee Report presented | : | 1 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 06-09-2014**

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | : | 13 |
| 2. | Telugu Desam Party | : | 08 |
| 3. | Communist Party of India | : | 01 |
| 4. | Yuvajana Sramika Rythu Congress Party | : | 01 |
| 5. | Progressive Democratic Front | : | 06 |
| 6. | Progressive Recognized Teachers Union | : | 02 |
| 7. | Independents | : | 04 |
| 8. | Nominated | : | 06 |

Now, with the consent of the House, I adjourn the House *sine die*.

(With the consent of the House, the House was adjourned at 4-38 p.m. *sine die*)

(Later, National Anthem was played.)

* * *